
శనివారం 14 ఫిబ్రవరి 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## 'ఇండాపూర్'తో సంబంధం లేదు

మేమెప్పుడూ టీటీడీకి నెయ్యి సరఫరా చేయలేదు

సంస్థపై ఆరోపణలు అసత్యం.. నిరాధారం

తప్పుడు ఆరోపణలను ఖండించిన హెరిటేజ్ ఫుడ్స్

11

## సంక్షేమం, అభివృద్ధి సమతూకం



- 20 నెలల్లో ఎంతో చేశాం... భవిష్యత్తులో మరింత చేస్తాం
- రూ.లక్ష కోట్లతో 'ఉద్యాన హబ్'గా రాయలసీమ అభివృద్ధి
- ఫ్యాక్షన్ మనస్తత్వంతోనే హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో

**ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు**

కూటమి అధికారంలోకి వచ్చాక సంక్షేమం... అభివృద్ధి సమతూకంగా సుపరిపాలన ప్రజలకు అందుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. ఎన్నికల్లో వాగ్దానాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంతో పాటు అభివృద్ధి బాట పట్టించామని వెల్లడించారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో అసెంబ్లీలో శుక్రవారం జరిగిన చర్చలో ముఖ్యమంత్రి మాట్లాడారు. గత 20 నెలలుగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. గత ప్రభుత్వ పాలన వల్ల కలిగిన ఇబ్బందులను ఎలా అధిగమించిందీ వెల్లడించారు. నాటి వైసీపీ ప్రభుత్వం చేసిన దురాగతాలను ఎండగట్టారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని అడ్డుకునేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని చంద్రబాబు అన్నారు.

2

## మహిళల జోలికి వస్తే ఎవ్వరినీ వదిలిపెట్టం



### వైసీపీ నేతలకు మంత్రి లోకేష్ వార్నింగ్

ఆంధ్రప్రదేశ్ శాసనసభ, మండలిలో గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగంపై పెట్టిన తీర్మానంపై చర్చించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యలపై శాసనమండలిలో దుమారం రేగింది. ముఖ్యమంత్రి తల్లిని రాంబాబు అవమానించడంపై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో ఆయన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. సీఎం తల్లిని దారుణంగా అవమానిస్తే అది ఏదో రెండు చిన్నమాటలా? అని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఏ మహిళ జోలికి వచ్చినా ఎవ్వరినీ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. మహిళలంటే వైసీపీ నేతలకు గౌరవం లేదని మండిపడ్డారు.

4

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను

## మెరుగుపరుస్తాం

3

## అభిమాన ఆహ్వానం... ఆత్మీయ ఆతిథ్యం



ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆత్మీయ విందు ఇచ్చే సరికొత్త సంప్రదాయానికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారు. శుక్రవారం రాత్రి చిత్తూరు, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గాల కూటమి ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులకు ఆయన ఎదురేగి స్వాగతం పలికారు. వారితో సరదాగా గడిపారు...5లో



## 10.30కి క్యాబినెట్ సమావేశం, 11.15కి రాష్ట్ర బడ్జెట్

- శనివారం ఉదయం 10.30 గంటలకు ముఖ్యమంత్రి అధ్యక్షతన కేబినెట్ భేటీ అవుతుంది.
- ఉదయం 11.15 గంటలకు శాసనసభ, శాసనమండలి సమావేశాలు ప్రారంభమవుతాయి.
- శాసనసభలో జనరల్ బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ, అనుబంధ రంగాలపై బడ్జెట్‌ను కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశపెడతారు.
- మండలిలో వార్షిక బడ్జెట్‌ను హోం శాఖ మంత్రి అనిత, వ్యవసాయ, అనుబంధ రంగాలపై బడ్జెట్‌ను మంత్రి అనగాని సత్య ప్రసాద్ ప్రవేశపెడతారు.
- వ్యవసాయ బడ్జెట్ అయ్యాక ఉభయ సభలు వాయిదా పడతాయి.

పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే

## ఆలయాల్లో అపచారాలు జరగవు

- గతంలో జరిగిన తప్పులు పునరావృతం కారాదు
- రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాలి
- ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది
- శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గాన్ని రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

'పాలకమండళ్లు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తే దేవాలయాల్లో అపచారాలు జరగవు... రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత పాలకమండళ్లపై ఉంది' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారు. శ్రీకాళహస్తిలో రూ.10 కోట్లతో నిర్మించిన గిరి ప్రదక్షణ మార్గాన్ని శుక్రవారం ఉదయం ఆయన వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్‌లాల్ పాల్గొన్నారు.

4





# సంక్షేమం అభివృద్ధి.. సమతూకం

- 20 నెలల్లో ఎంతో చేశాం... భవిష్యత్తులో మరింత చేస్తాం
- రూ.లక్ష కోట్లతో 'ఉద్యాన హబ్'గా రాయలసీమ అభివృద్ధి
- గాడిలో విద్యుత్ వ్యవస్థ- తొలిసారిగా విద్యుత్ ఛార్జీల ట్రూడౌన్
- జనాభా నిర్వహణకు ఈ సెషన్‌లోనే పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ
- 'నల్లమల సాగర్'పై తెలంగాణకు అభ్యంతరాలు ఎందుకు?
- ఫ్యాక్షన్ మనస్తత్వంతోనే హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు
- గత పాలనలో జరిగిన మద్యం స్కాంను సుప్రీంకోర్టు తప్పుపట్టింది
- శాసన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ



అమరావతి (చైతన్యరథం): 'గత పాలనలో జరిగిన విధ్వంసంనుంచి రాష్ట్రం ఇప్పుడిప్పుడే కోలుకుంటోంది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి పనిచేశాయి.గత ప్రభుత్వ హయాంలో పాలకులు అసెంబ్లీలో అవమానించిన తీరుకు కన్నీళ్లు పెట్టుకున్నా ను. 2019-24 మధ్య నాలాగే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్న పరిస్థితి. విశాఖ వెళ్తే పవన్‌కళ్యాణ్‌ను అడ్డు కున్నారు. గతంలో అరాచకాలు చేసిన వాళ్లు ఇప్పుడు నీతులు చెప్తున్నారు.ప్రజలు ప్రతీ అంశాన్నీ గమనిస్తూ.. సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటారు. దాని ఫలితమే కూటమి అద్భుతవిజయం' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంలో భాగంగా అసెంబ్లీలో శుక్రవారం జరిగినచర్చలో ముఖ్యమంత్రి మాట్లాడారు. 'రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై అధికారంలోకి వస్తూనే ఏడు శ్వేతపత్రాలను విడుదల చేశాం. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని ఆదుకున్న కేంద్రానికి ధన్యవాదాలు. నెలకు రూ.2,750కోట్లమేర ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌గా అందిస్తున్నాం. ఏడాదికి రూ.33వేల కోట్ల మేర నిధులు వెచ్చిస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందించాం. స్త్రీశక్తి పథకం ద్వారా ఇప్పటి దాకా 43.5 కోట్ల ప్రయాణాలు జరిగాయి. దీపం 2.0 ద్వారా ఏడాదికి 3 సిలెండర్లు ఉచితంగా మహిళలకు అందిస్తున్నాం. అన్నదాత సుఖీభవ ద్వారా రూ.20 వేల రూపాయలు మూడు విడతల్లో రైతులకు అందిస్తున్నాం. అన్న క్యాంటీన్లను అన్ని నియోజకవర్గాల్లోనూ ఏర్పాటు చేస్తున్నాం. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేలా సంక్షేమ కార్యక్రమాలు అంది స్తున్నాం. పీ4 ద్వారా భవిష్యత్‌లో మంచి ఫలితాలు వస్తాయి. సంపద ఉంటేనే ప్రజలకు సంక్షేమ కార్య క్రమాలను అమలు చేయగలం. సంపద పంచగలం. అందుకే జీరో పావర్టీ ద్వారా పేదరిక నిర్మూలన కార్యక్రమాన్ని రాష్ట్రంలో చేపట్టాం. అట్టడుగుస్థాయిలో ఉన్న వారికి చేయూత అందించేందుకే పీ4 కార్య క్రమం. పేదరిక నిర్మూలనకు సంబంధించి దేశంలోనే ఇది అత్యుత్తమ మోడల్" అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## పీపీపీతోనే ప్రగతి... పురోగతి

"పీపీపీ వల్ల సంపద సృష్టి జరుగుతోంది. రోడ్లు, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఈ విధానంలోనే నిర్మిత మవుతున్నాయి. పీపీపీ విధానంలో ప్రాజెక్టు నిర్మించి నిర్వహిస్తారు. నిర్దిష్ట కాలపరిమితి తర్వాత ప్రభుత్వానికి అప్పగిస్తారు. అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నాం. క్వాంటం నైపుణ్యాల కోసం కోర్సు నిర్వహిస్తుంటే 60 వేల మందికి పైగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ప్రస్తుతం ఇంధన రంగంలో ట్రాన్సిషన్ సమయం నడుస్తోంది. హరిత ఇంధనానికి డిమాండ్ ఉంది. గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తికి సంబంధించి ఏపీ, మహారాష్ట్ర ఓ మోడల్ అవుతాయి. ఏపీలో ప్రొజ్యూమర్ విధానంలో ఇంధన ఉత్పత్తి చేయాలని భావిస్తున్నాం. సోలార్ ప్యానళ్లను ఇళ్లపై ఏర్పాటు చేసుకుని గ్రిడ్‌కు అను సంధానిస్తాం. సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజారోగ్య సేవలను విస్తృతం చేస్తాం. ఈనెల 16న బిల్ గేట్స్ రాష్ట్రానికి వస్తున్నారు. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డు లను తయారు చేసి వ్యక్తిగత ఔషధాలను కూడా అందించే అవకాశం ఉంది.

సంజీవని ప్రాజెక్టుపై ప్రజలకు అవగాహన కల్పిం చాల్సిన బాధ్యతను ఎమ్మెల్యేలు తీసుకోవాలి. జనాభా నిర్వహణపై ఈ అసెంబ్లీ సెషన్లోనే పాలసీ తెస్తాం. డెమో గ్రాఫిక్ డివిడెండ్‌ను సమర్థంగా వినియోగించు కోవడం ద్వారా సంపద సృష్టించేందుకు అవకాశం ఉంటుంది. మెగా డీఎస్సీ హామీ ఇచ్చి ఏడాదిలోగానే టీచర్లకు పోస్టింగులు ఇచ్చాం. కానిస్టేబుళ్ల నియామకాలు కూడా పూర్తిచేసి స్టైఫండ్‌ను రూ.4,500 నుంచి రూ.12,500కు పెంచాం. భూమి ఇవ్వకుండా, ప్రోత్సాహకాలు ఇవ్వకుండా పరిశ్రమలు, ఉద్యోగాలు ఎలా వస్తాయి? ప్రముఖ పరిశ్రమలకు భూములు ఇస్తుంటే కొందరు వివాదంచేసే ప్రయత్నం చేస్తున్నారు. పరిశ్రమలను ప్రోత్సహించేలా ఎస్క్రో ఖాతా ఏర్పాటు చేస్తున్నాం. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో వేగంగా అనుమతులు ఇస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25.6 శాతం ఏపీకే వచ్చాయంటే ఏపీ బ్రాండ్ విలువ ఏమిటో అందరూ అర్థం చేసుకోవాలి. గత పాలకుల వేధింపుల కారణంగా అమర్ రాజా బ్యాటరీస్ పొరుగు రాష్ట్రానికి వెళ్లిపోయింది. విశాఖలో గూగుల్, టీసీఎస్,కాగ్నిజెంట్ పరిశ్రమలు వస్తున్నాయి. అనకాపల్లిలో ఆర్సెల్లార్ మిట్టల్ కూడా స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయబోతున్నాయి. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ కూడా రూ.70వేల కోట్లతో రిఫైనరీని ఏర్పాటు చేస్తోంది. భాగస్వామ్య సదస్సులో రూ.13.5 లక్షల కోట్ల పెట్టుబడులు 610 ఎంఓయులు చేసుకున్నాం. మొత్తంగా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 23 లక్షల ఉద్యోగాలు వస్తాయి. 20 లక్షల ఉద్యోగాలను ఐదేళ్లలో ఇస్తామన్న హామీని నిలబెట్టు కుంటాం."అని సీఎం స్పష్టం చేశారు.

## 24గంటల్లో ధాన్యం కొనుగోలుకు చెల్లింపులు జరుపుతున్నాం

"గత పాలకులు సమర్థంగా నీటి నిర్వహణ చేపట్టలేదు. ఎన్టీఆర్ హంద్రీనీవా, గాలేరు-నగరి, తెలుగు గంగ లాంటి ప్రాజెక్టులతో రాయలసీమలో ప్రాజెక్టులు చేపట్టారు. వచ్చే మూడేళ్లలో ఉత్తరాంధ్ర లోని అన్ని ప్రాజెక్టులనూ పూర్తి చేస్తాం. పోలవరం-వంశ ధారను లింక్ చేస్తాం. ఎడమ కాలువ ద్వారా ఈ ఏడాది అనకాపల్లి వరకూ నీటిని తీసుకెళ్తాం. హంద్రీనీవా కాలువలను పూర్తి చేసి కుప్పం వరకూ నీళ్లు తీసుకువెళ్లాం. చెరువులు నింపాం. రాయచోటికి కూడా నీరు తీసుకెళ్తాం. గాలేరు నగరి ద్వారా వచ్చే ఏడాది కడపకూ నీళ్లు పారిస్తాం. పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని ఎమ్మెల్యేలు కూడా ప్రత్యక్షంగా చూడాలని కోరుతున్నాను. గత పాలకులు రాజకీయ కక్షతో పోలవరాన్ని గోదాట్లో ముంచేశారు. డయాఫ్రాం వాల్ ధ్వంసం చేశారు. ఇప్పుడు రూ.1000 కోట్లతో మళ్లీ డయాఫ్రాం వాల్ నిర్మిస్తున్నాం. పోలవరం ప్రాజెక్టును 2027 జూన్ నెలలోగా జాతికి అంకితం చేస్తాం. ఏటా 3500 టీఎంసీల గోదావరి వరద జలాలు సముద్రం లోకి వృధాగా పోతున్నాయి. అందులో 200 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు తరలిస్తాం. ఈ ప్రాజెక్టుకు తెలంగాణా అభ్యంతరం చెప్పటం సరికాదు. తెలుగు జాతిగా రెండు రాష్ట్రాలూ నీటిని సద్వినియోగం చేసుకోవాలి. అవసరమైతే ఈ అంశాన్ని సంప్రదింపుల ద్వారా ఓ నిర్ణయానికి రావచ్చు. ఒకటి రెండు అంశాలు పరిష్కారం అయితే కూర్చుని మాట్లాడు కుందామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా ప్రతిపాదించారు. నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరికాదు. రూ.1 లక్ష కోట్లతో రాయలసీమను ఉద్యాన హబ్‌గా తయారు చేస్తాం. రూ.30 వేల కోట్లమేర ప్రభుత్వ నిధులు... రూ.70 వేల కోట్లు ప్రైవేటు పెట్టుబడులతో సీమలో హార్టీకల్చర్ అభివృద్ధి చేస్తాం. ప్రస్తుతం ఏడాదికి 400 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా పండ్ల ఉత్పత్తి జరుగుతోంది. భవిష్యత్తులో 1000 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులకు కేంద్రస్థానంగా రాయలసీమ ఎదుగుతుంది. అక్వాకల్చర్ గత పాలనలో ఒడిదుడుకులు ఎదుర్కొంది. రూ.1.50 యూనిట్ చొప్పున విద్యుత్‌ను ఆక్వాకు ఇస్తున్నాం. ప్రపంచంలోనే అత్యుత్తమ ఆక్వా కల్చర్ హబ్‌గా మన ప్రాంతం తయారవుతుంది. ధాన్యం కొనుగోలు చేసి 24 గంటల్లో డబ్బులు చెల్లించింది కూడా కూటమి ప్రభుత్వమే. కోకోనట్, కోకో, కాఫీలాంటి పంటలపై కేంద్రం దృష్టి సారించింది. దీనిపై మరింత శ్రద్ధపెట్టి వ్యాల్యూ ఎడిషన్ చేసేలా చర్యలు తీసుకుంటాం. ఏపీలో రైతుల ఆత్మహత్యలను నివారించేలా చర్యలు చేపడుతున్నాం. ప్రతీ ఘటననూ ఆడిట్ చేయిస్తాం. విద్యార్థులు కూడా ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు ఎదుర్కోవాలి. ఆత్మహత్యలు దేనికీ పరిష్కారం కాదు"అని సీఎం ఉద్ఘాటించారు.

## హెలిపాడ్ కోసం భూమి ఇవ్వలేదని వివాదంలోకి నెట్టేశారు

"లాజిస్టిక్స్ రంగంలో పెనుమార్పులు సాధించేలా నిర్ణయం తీసుకుంటున్నాం. రైల్వేరంగంలో రూ.3 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులు చేపట్టేలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఇచ్ఛాపురంనుంచి దిగువ వరకూ నాలుగు లేన్ల ట్రాక్ వచ్చే అవకాశం ఉంది. తద్వారా కార్గో, ప్రయాణికుల మార్గాలు విస్తృతం అవుతాయి. జాతీయ రహదారులు కూడా పెద్దఎత్తున నిర్మించేలా కేంద్రం ప్రాజెక్టులు ప్రతిపాదించింది. డబుల్ ఇంజన్ సర్కారులో ట్రిబుల్ ఫలితాలు వచ్చేలా ప్రయత్నాలు చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లోని రహదారులను రూ.4 వేల కోట్లతో అనుసంధానిస్తున్నారు. విద్యుత్‌రంగాన్ని గత పాలకులు విధ్వంసం చేశారు. గత పాలకులు రూ.32,166 కోట్ల భారాన్ని వినియోగదారులపై మోపారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకంవల్ల విద్యుత్ వాడకుండానే సోలార్, విండ్ ప్రాజెక్టుల్లో రూ.9 వేల కోట్లు కట్టాల్సివచ్చింది. ఫ్యూయల్ సర్చార్జి భారం రూ.12,617 కోట్ల మేర వేశారు. మొత్తంగా రూ.1,22,422 కోట్లను గత ప్రభుత్వం విద్యుత్ బకాయిలు పెట్టిపోయింది. 78నుంచి 90శాతం మేర కరెంటు ఛార్జీల భారం ప్రజలపై వేశారు. మేం విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పాం. దానికి కట్టుబడి ఉన్నాం. రూ.4,860కోట్ల ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తోంది. వచ్చే మూడేళ్లలోనూ విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇస్తున్నాం. గత పాలనలో ల్యాండ్ రికార్డులన్నీ అస్తవ్యస్తం చేసేశారు. అధికారంలోకి వచ్చినప్పటినుంచి భూ వివాదాలకు సంబంధించిన ఫిర్యాదులే మాకు అందాయి. అడిగిన భూములు ఇవ్వకపోతే వాటిని 22ఏలో పెట్టేశారు. చట్టాలు చేసిన ముఖ్యమంత్రే నాడు చట్టవ్యతిరేక కార్యక్రమాలు పాల్పడ్డారు. బాధితులు ఇంక ఎవరికి చెప్పుకుంటారు...? తాడేపల్లి ప్యాలస్ సమీపంలో హెలిప్యాడ్ కట్టడం కోసం ఓ భూమి అడిగారు. ఆ భూమి ఇవ్వకపోతే బలవంతంగా 22ఏలో పెట్టేశారు. గత పాలకులు రూ.33లక్షలతో హెలిపాడ్, అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం జీవో ఇచ్చేశారు. మదనపల్లిలోని ఆర్డీఓ ఆఫీసులో రెవెన్యూ రికార్డులు తగులబెట్టారు. వాళ్లు చేసిన పాపం కడగడానికే ఏడాది సమయం పట్టింది. 2026లో ఈ రెవెన్యూ రికార్డులన్నీ ప్రక్షాళన చేసి రాజ ముద్రతో పాస్ పుస్తకాలు జారీ చేస్తాం. ప్రతీ ఒక్కరి భూమికి భద్రత ఇచ్చేలా కార్యాచరణ చేపడుతున్నాం. గత పాలకులు ఇసుకను కూడా దోపిడీ చేశారు. దానిని పరిష్కరిస్తూ ఉచిత ఇసుక పాలసీని పటిష్టంగా అమలు చేస్తున్నాం. మద్యం వ్యవహారంలోనూ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టారు. రూ.3200 కోట్ల మేర మద్యం కుంభకోణానికి పాల్పడ్డారు. ఏపీలో గత పాలనలో జరిగిన మద్యం స్కాంపై కోర్టులు కూడా సీరియస్ అయిన పరిస్థితి. మెరుగైన మద్యం పాలసీ తెచ్చాం. హోలో గ్రామ్, బ్యాచ్ నెంబర్ సహా భద్రతా ఫీచర్లతో ఎక్కడా నకిలీకి ఆస్కారం లేకుండా చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## వాళ్ల పాపాల బురదను వేరే వారికి అంటిస్తారు

"శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ లేదు. రాజకీయ ముసుగులో కొందరు నేరాలకు పాల్పడుతున్నారు. తిరుపతి లడ్డూ వ్యవహారం చాలా సున్నితమైన అంశం. కొందరు కావాలని దేవుడి పవిత్రతను, భక్తుల మనోభావాలు దెబ్బతీయాలని ప్రయత్నించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు ఒక్కసారైనా శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించు కోవటం ఆనవాయితీ. జరిగిన తప్పులను చెప్పక పోతే అక్రమార్కులు తప్పే జరగలేదని బుకాయిస్తారు. టీటీడీ సహా అన్ని దేవాలయాల్లో పవిత్రతను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. కల్తీ నెయ్యి సరఫరా చేసిందే కాక.. ఆ వివాదంలోకి హెరిటేజ్ సంస్థను తీసుకు వచ్చారు. వివేకా హత్య కేసు ఘటనలో ఎన్ని నాటకాలు ఆడారు. సాక్షి పత్రికలో నారాసుర రక్త చరిత్ర అని రాశారు. వాళ్లు చేసిన నేరాన్ని తప్పించుకోవడానికి ఇతరులపై నెట్టేసే ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కల్తీ నెయ్యి వ్యవహారాన్ని హెరిటేజ్ సంస్థకు ముడిపెట్టి ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారు. హెరిటేజ్ అనేది ఫ్యామిలీ బిజినెస్. లైవ్ లీ హుడ్ కింద వ్యాపారం చేస్తున్నారు. బ్రాండ్ దెబ్బతీసేలా ఆ పత్రికలో అవాస్తవ కథనాలు ప్రచురిస్తున్నారు. గతంలో రాయలసీమ ఫ్యాక్షన్లో భాగంగా కక్ష తీర్చుకునేందుకు చీనీ చెట్లను నరికి వేసేవారు. ప్రత్యర్థులను ఆర్థికంగా దెబ్బ తీయాలనేది ఫ్యాక్షనిస్టులకు అలవాటు. దాంతో ప్రత్యర్థులు తీవ్రంగా నష్ట పోయే పరిస్థితి. ఇప్పుడు ఇలాంటి వ్యవహారాన్నే వాళ్లు నడిపిస్తున్నారు. 2047 స్వర్ణాంధ్ర విజన్ ద్వారా ఏపీని అగ్రస్థానంలో నిలిపేలా ప్రణాళికలు చేశాం. పది సూత్రాల ద్వారా ఈ విజన్ ను సాధించేందుకు లక్ష్యాలు నిర్దేశించుకున్నాం. 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీని తీర్చిదిద్దుతాం. 2047కు భారత్ నెంబర్ వన్ ఎకానమీగా ఉంటుంది. అందులో ఏపీ అగ్రస్థానానికి చేరుతుంది. అత్యధిక తలసరి ఆదాయం, జీవన ప్రమాణాలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాం. హెల్తీ, వెల్తీ హ్యాపీ ఏపీ అనే విధానం మాది. 2019-24 మధ్య ఏం జరిగిందో అంతా చూశాం. ప్రతీ ఐదేళ్లకూ తలసరి ఆదాయం రెట్టింపు అయ్యేలా ప్రణాళికలు చేపడుతున్నాం. మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఈ అంశాలపై దృష్టి సారించాలి. పాలసీలు కూడా నిరంతరం సమీక్షించుకుంటూ ముందుకు సాగుదాం. ఈ రెండేళ్లలో సాధించిన విజయాలు మననం చేసు కుంటూ మరింత ఉన్నత లక్ష్యన్ని నిర్దేశించుకుందాం. 11 సంఖ్యతో వైసీపీకి అవినాభావ సంబంధం ఉందని అనుకుంటున్నాను. అందుకే గవర్నర్ ప్రసంగిస్తుండగా సభలో అడ్డంకులు సృష్టించి వచ్చిన 11 నిమిషాలకు బయటకు వెళ్లిపోయారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

చైతన్యరథం

## ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను

# మెరుగుపరుస్తాం

- 40 శాతం పాఠశాలలు 2స్టార్ కంటే తక్కువగా ఉన్నాయి
- నాడు-నేడుపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ బిల్లులు ఎందుకు చెల్లించలేదు
- ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతాం
- శాసనమండలిలో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. 2020 నుంచి 2026 వరకు ఆర్థిక సంవత్సరాల వారీగా మనబడి నాడు-నేడు, మన బడి-మన భవిష్యత్ పథకాల కింద ఖర్చు చేసిన నిధుల వివరాలు, ఆయా పథకాల కింద పూర్తిగా అభివృద్ధి చేసిన, ఇంకా అభివృద్ధి చేయాల్సిన పాఠశాలల వివరాలపై సభ్యులు పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, టి.కల్పలత, ఎంవీ రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నలకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కోసం రూ.7,500 కోట్లు ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. 'ప్రతి పాఠశాలకు స్టార్ రేటింగ్ ఇవ్వాలని నేను చెప్పాను. 18 అంశాలపై స్టార్ రేటింగ్ ఇచ్చాం. స్టార్ రేటింగ్ ఇచ్చిన తర్వాత మేం గమనించింది.. సుమారు 40శాతం పాఠశాలలు 2స్టార్ కంటే తక్కువగా ఉన్నాయి. వీటిని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్నాం. క్రిటికల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ చాలా ముఖ్యం. నేను చిత్తూరు పర్యటకు వెళ్లినప్పుడు కొన్ని పాఠశాలల్లో లీక్ ప్రూఫ్ బిల్డింగ్స్ లేవు, పెయింటింగ్, బేసిక్ బెంచెస్, ఫర్నిచర్స్ లేవు. ముందు లీక్ ప్రూవ్ బిల్డింగ్స్, బెంచ్‌లు, పెయింటింగ్, ఫర్నిచర్, వాటర్, టాయిలెట్స్ అందించాలనేది మేం లక్ష్యంగా పెట్టుకున్నాం. పాఠశాలల్లో పెండింగ్ వర్క్స్ ఎక్కడ ఉన్నాయో మొత్తం సమీక్ష చేస్తున్నాం. జీవో నెం.117కు ప్రత్యామ్నాయంగా మోడల్ ప్రైమరీ స్కూల్స్ కింద తరగతికో ఉపాధ్యాయుడు విధానాన్ని తీసుకువచ్చాం. గతంలో కేవలం 3శాతం పాఠశాలల్లో తరగతికో ఉపాధ్యాయుడు ఉంటే.. ఇప్పుడు 33శాతానికి తీసుకువచ్చాం. దీనివల్ల కొన్ని పాఠశాలల్లో ఎక్కువ తరగతి గదుల అవసరం ఉంది. వీటన్నింటినీ పరిశీలించి మేం ముందుకు వెళ్తాం. గతంలో నాడు-నేడు కింద అభివృద్ధి చేసిన 233 పాఠశాలలు మూసివేశారు. నిధులు అనవసరంగా వృధా చేయకూడదు. ఎక్కడ అవసరమో అక్కడ అభివృద్ధి చేయాలనే లక్ష్యం పెట్టుకున్నాం. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ పైనా దృష్టి సారించాం. 2019 నంచి 2024 వరకు లెర్నింగ్ అవుట్ కమ్స్‌లో వెనుకబడ్డాం.

### కూటమి ప్రభుత్వంలో నాడు-నేడు కింద రూ.500 కోట్లు బకాయిలు చెల్లించాం

వైసీపీ హయాంలో నాడు-నేడుపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ బిల్లులు ఎందుకు చెల్లించలేదు? బిల్లులు చెల్లించి ఉంటే ఇబ్బంది ఉండేది కాదు. కూటమి ప్రభుత్వంలో రూ.500కోట్లు పెండింగ్ బిల్లులు చెల్లించాము. ఈ వివరాలన్నీ గత అసెంబ్లీ సెషన్స్‌లో విద్యా రంగంపై లఘు చర్చలో వెల్లడించాం. వైసీపీ వాకౌట్ చేయకుండా హౌస్‌లో ఉంటే అన్ని ప్రశ్నలకూ సమాధానాలు చెప్పేవాడిని. వాకౌట్ చేశారు కాబట్టి మీకు సబ్జెక్ట్ తెలియట్లేదు. వైసీపీ హయాంలో అద్భుతంగా పనిచేస్తే లెర్నింగ్ అవుట్ కమ్స్ ఎందుకు పడిపోయాయి? ఎఫ్ఎల్ఎన్ చూస్తే.. 84.3 శాతం మూడో తరగతి, 62.5 శాతం ఐదో తరగతి, 47శాతం 8వ తరగతి విద్యార్థులు రెండో తరగతి పాఠ్య పుస్తకాలను చదవలేకపోయారు. అందుకే ఏఐ టూల్ ద్వారా గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్ చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలతో పోటీపడే విధంగా తీర్చిదిద్దుతాం' అని చెప్పారు.

# వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారింది

- ఆ పార్టీ హయాంలో రూ.4064.59 కోట్లు
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు
- చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం
- శాసనమండలిలో మంత్రి లోకేష్



అమరావతి (చైతన్యరథం): 'వైసీపీ హయాంలో రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఉన్నాయి. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్‌గా మారిందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నిలదీశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం జరిగింది. ముందుగా మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. విపక్ష నేత బొత్స సత్యనారాయణ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు అన్న కాంటీన్లు మూసివేయబోమని సభలో చెప్పి మాట తప్పారని, ఇప్పుడు వైసీపీ పాలనలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు లేవంటూ నీతులు చెబుతున్నారని ఎత్తిచూపారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. మండలి వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు లేవని చెబుతున్నారు. 2020- 2021 ఏడాది క్యూ-4 పెండింగ్ 683.1 కోట్లు, 2023-24 క్యూ-2, క్యూ-3, క్యూ-4 బకాయిలు 1753.98 కోట్లు, 2023-24 ఏడాది గమనిస్తే.. ఎంటీఎఫ్ ఎరియర్లు కానీ చూస్తే సుమారు రూ.895 కోట్లు బకాయిలు పెట్టారు. వైసీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించినట్లు సభ్యులు చెబుతున్నారు. ప్రభుత్వం మారే సమయంలో రూ.645 కోట్ల బకాయిలు చెల్లించలేదు. నేను రికార్డెడ్‌గా చెబుతున్నాను. విద్యాశాఖ మంత్రిగా మాట్లాడేందుకు నాకు హక్కు ఉంది. వైసీపీ రూ.4064.59 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి వెళ్లారు. దీనిని నేను టేబుల్ చేస్తాను. మీరు రెడీగా ఉన్నారా అని వైసీపీ సభ్యులను నిలదీశారు. దీనిపై బొత్స స్పందిస్తూ.. వైసీపీ హయాంలో రూ.4వేల కోట్ల బకాయిలు లేవని, రెండు వాయిదాలు మాత్రమే ఉన్నాయని చెప్పారు. ఇంటర్ విద్యను పట్టించుకోవడం లేదన్నారు. ఇందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామ'ని చెప్పారు.

### వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం

నిజాలు చేదుగా ఉంటాయి. వైసీపీ సభ్యులు అబద్దాలు చెప్పి బయటకు వెళ్తున్నారు. ఇంటర్ విద్యపై దృష్టి పెట్టడం లేదంటున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో 70వేల మంది విద్యార్థులు పెరిగారు. అదీ ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి. వైసీపీ ఐదేళ్ల కాలంలో కనీసం పుస్తకాలు బ్యాగ్స్ ఇవ్వలేదు. మధ్యాహ్న భోజనం రద్దు చేసి వెళ్లిపోయారు. ఇప్పుడు మమ్మల్ని ప్రశ్నించే నైతిక హక్కు లేదు. మేం ఇంటర్‌లో మధ్యాహ్న భోజన పథకాన్ని పునరుద్ధరించాం. పుస్తకాలు ఇస్తున్నాం. 10, ఇంటర్ విద్యార్థులకు 100 రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నాం. వాకౌట్ చేయడం వైసీపీకి ఫ్యాషన్. ఈ తలుపు నుంచి వెళ్తారు. హాయిగా టీ తాగి ఆ తలుపు నుంచి వస్తారు. చిత్తశుద్ధి ఉంటే మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలి. మాకు చిత్తశుద్ధి ఉంది కాబట్టే సమాధానం ఇస్తున్నాం. సమస్యలు లేవని మేం చెప్పడం లేదు. మేం వినేందుకు సిద్ధంగా ఉన్నాం. పరిష్కరించేందుకు సిద్ధంగా ఉన్నాం. గతంలో మాదిరిగా నోరు మూసివేయడానికి కాదు మేం ఇక్కడ ఉంది. మేం చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం. పరదాలు కట్టుకుని మేం తిరగడం లేదు. అసెంబ్లీకి సీఎం గారు వస్తుంటే ప్రజలు నవ్వుతూ చేతులు ఊపుతున్నారు. గత సీఎం 3వేల మంది పోలీసులను పెట్టేవారు రోడ్లపైన. యుద్ధ వాతావరణం ఉండేది. ఇప్పుడు ప్రశాంతంగా, హాయిగా తిరగలుగుతున్నాం. ఇదీ మా చిత్తశుద్ధి. విపక్ష నేతను పిలిపించాలి. ఆరోపణలు చేసి పారిపోవడం సరికాదు. వైసీపీ హయాంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరం అయ్యారు. ప్రశ్నించే హక్కు నాకు ఉంది. వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని' మంత్రి లోకేష్ చెప్పారు.

## జేఎన్‌టీయూ - జీవీకి బోధన, బోధనేతర సిబ్బంది కేటాయింపు కోసం

# నెలలో చట్టాన్ని సవరిస్తాం

- హైకోర్టులో పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరిస్తాం
- శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్యరథం): జేఎన్‌టీయూ-జీవీకి బోధన, బోధనేతర సిబ్బంది కేటాయింపు కోసం ఐచ్ఛికాలు ఇచ్చేందుకు జేఎన్ టీయూ-కాకినాడ, జేఎన్‌టీయూ జీవీ ఉద్యోగులకు వీలు కల్పించడానికి 2008లో 30వ చట్టంలోని 45వ విభాగాన్ని సవరిస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. జేఎన్‌టీయూ- గురజాడ, విజయనగరం (జేఎన్‌టీయూ-జీవీ) ఏ చట్టం కింద, ఏ సంవత్సరంలో స్థాపించారు, జేఎన్‌టీయూ కాకినాడ, జేఎన్‌టీయూ గురజాడ, విజయనగరం మధ్య బోధన, బోధనేతర సిబ్బంది విభజన లేదా, కేటాయింపులకు సంబంధించి ఆ చట్టంలో ఏదైనా నిబంధన ఉందా అని సభ్యుడు పాలవలస విక్రాంత్ అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ స్పందించారు.

2008లో జేఎన్‌టీయూ 30వ చట్టాన్ని సవరించిన కారణంగా 2021లోని 22వ చట్టం ద్వారా జేఎన్ టీయూ-జీవీని 12-01-22 తేదీన ఏర్పాటు చేశామన్నారు. జేఎన్‌టీయూ యాక్ట్ 2008, సెక్షన్ నెం.45 చూస్తే.. ఎనేబిలింగ్ క్లాజ్ లేకుండా పోయింది. దానివల్ల లీగల్ ఇష్యూస్ ఎక్కువగా వచ్చాయి. దీనిపై 27 కోర్టు కేసులు ఉన్నాయి. వెళ్లాల్సిన వారు వెళ్లక, ఆప్షన్ ఇచ్చిన వారిని వీసీ రిలీవ్ చేయక సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. నెలలో మేం సవరణ పూర్తిచేస్తాం.

ఫైనాన్షియల్ స్టెబిలిటీపై యాక్ట్‌లో సెక్షన్ నెం.46 విషయానికి వస్తే ఆడిట్ వారు అభ్యంతరం లేవనెత్తారు. ఆడిట్ పూర్తిచేయాల్సిన అవసరం ఉంది. పూర్తిచేసిన అనంతరం యూనివర్సిటీకి మేం పేమెంట్ చేస్తాం. గ్యాప్ లేకుండా చూస్తాం. రూ.119 కోట్లు ఇప్పటికే బదిలీ చేశాం. అది ఆడిట్ అయిన తర్వాత బ్యాలెన్స్ మేం పూర్తి చేస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

## పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే

# ఆలయాల్లో అపచారాలు జరగవు

- గత పాలకమండలి బాధ్యతగా వ్యవహరిస్తే తిరుమలలో అపచారాలు జరిగేవి కాదు
- గతంలో జరిగిన తప్పులు పునరావృతం కారాదు
- రాజకీయాలకు అతీతంగా దేవాలయాలను పరిరక్షించుకోవాలి
- ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుంది
- శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్




అమరావతి (చైతన్యరథం): 'గత వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుమలలో ఎన్నో అపచారాలు జరిగాయి. నాటి పాలకమండలి బాధ్యతగా వ్యవహరిస్తే తప్పులు జరిగేవి కాదు. కూటమి ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఆలయాల పాలకమండళ్లు గత ప్రభుత్వంలో జరిగిన తప్పులు, అపచారాలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సూచించారు. శ్రీకాళహస్తిలో నూతనంగా నిర్మించిన గిరి ప్రదక్షిణ మార్గాన్ని శుక్రవారం ఆయన వెలగపూడిలోని సచివాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ "మన ఆలయాలు నాగరికతకు చిహ్నాలు. మన కళలు, మన వారసత్వం, మన సంస్కృతి, ధర్మ పరిరక్షణ ఆలయాలతో ముడిపడి ఉన్నాయి. అరుణాచలంలో గిరిప్రదక్షణ చేస్తారు అని తెలుసు. నాకు గిరి ప్రదక్షిణ చేయాలని చాలా కోరిక ఉంది. దేవదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆహ్వానం మేరకు, భక్తుల కోరిక మేరకు త్వరలో శ్రీకాళహస్తి క్షేత్రాన్ని సందర్శించి కచ్చితంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటాను. శివరాత్రికి రెండు రోజుల ముందు ఈ శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ మార్గాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉంది. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణ అంశాన్ని చాలా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత దేవాదాయ మంత్రిగా రామనారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించాక ఆలయాల పరిరక్షణను ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకువెళ్తున్నాం. నిరాదరణకు గురైన ఎన్నో ఆలయా లను అభివృద్ధి చేస్తున్నారు. భక్తులు కోరుకుంటే ఏజెన్సీలో కూడా ఆలయాలు నిర్మించాలన్న ఆయన గొప్ప సంకల్పానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను' అన్నారు.

### శివరాత్రి తర్వాత గిరిప్రదక్షణ మార్గంలో మొక్కలు నాటతాం

శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రూ. 10 కోట్లు వెచ్చించి సిమెంటు రోడ్డు నిర్మించాం. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గాన్ని మరింత ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. అటవీ శాఖ ఆధ్వర్యంలో గిరి ప్రదక్షిణ మార్గానికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం శ్రీకారం చుట్టబోతున్నాం. శ్రీకాళహస్తి గిరి ప్రదక్షిణ ద్వారా ప్రతి భక్తుడికీ కైలాసగిరి ప్రదక్షిణ చేసిన పుణ్యఫలం దక్కాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అన్నారు.

### రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రోడ్లు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రతి అడుగులో మన సనాతన ధర్మ ఔన్నత్యాన్ని పరిరక్షించేందుకు కృషి చేస్తూ.. ఆలయాలను, ఆలయాలకు వెళ్లే రోడ్లను అభివృద్ధి చేస్తున్నాం.

ఆ ప్రక్రియలో భాగంగా దేవదాయ శాఖ సహకారంతో ఏలూరు జిల్లా ఐ.ఎస్.జగన్నాథపురం లోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి ఆలయం ఉన్న కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్డును 3కోట్ల 70లక్షల వ్యయంతో చేపట్టాం. ప్రముఖ శైవ క్షేత్రం కోటప్పకొండ పరిసరాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టాం. ఇటీవల కోటప్పకొండ నుంచి కొత్తపాలెం గ్రామం వైపు వెళ్లే రోడ్డును సుమారు రూ. 4 కోట్లతో నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాం. కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గోదావరి కరకట్ట వెంబడి రోడ్డు నిర్మాణానికి సాస్కీ నిధులు రూ. 6కోట్లు మంజూరు చేశాం. ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్, సాస్కీ నిధులతో రూ. 40 కోట్లకు పైగా వెచ్చించి సుమారు 22 ప్రధాన దేవాలయాలకు రోడ్డు వసతి కల్పిస్తున్నాం. మరెన్నో చిన్న ఆలయాలకు రవాణా సౌకర్యాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నాం. నూతన శ్రీకాళహస్తి ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో అరుణాచలం మాదిరి ప్రతి పౌర్ణమికీ ప్రత్యేకంగా శ్రీకాళహస్తి కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని సూచిస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉంటుంది' అని పవన్‌కళ్యాణ్ పేర్కొన్నారు.

కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి వర్చువల్‌గా తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి చైర్మన్ కొట్టే సాయిప్రసాద్, రాష్ట్ర హస్తకళల నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, తిరుపతి ఫారెస్ట్ కన్జర్వేటర్ సెల్వం, డీఎఫ్‌వో సాయిబాబా, శ్రీకాళహస్తి ఆలయ ఈవో బాపిరెడ్డి, ఆలయ పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

# మహిళల జోలికి వస్తే ఎవరినీ వదిలిపెట్టం

- మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి తల్లిని అవమానించారు
- ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడితే రెండు చిన్న మాటలు ఎలా అవుతాయి?
- సొంత తల్లిని, చెల్లిని గౌరవించే అలవాటు మీకు లేకపోవచ్చు, మాకు ఉన్నాయి
- శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఫైర్



అమరావతి(చైతన్యరథం): ముఖ్యమంత్రి తల్లిని మాజీ మంత్రి అంబటి రాంబాబు అవమానించారు. ఆయన్ను వదిలిపెడతామా అని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయంటూ మండలిలో వైసీపీ పక్షనేత బొత్స సత్యనారాయణ, వైసీపీ ఎమ్మెల్సీ బొమ్ము ఇజ్రాయెల్ చేసిన ఆరోపణలను మంత్రి లోకేష్ తిప్పికొట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'మాజీ మంత్రి అంబటి రాంబాబు ముఖ్యమంత్రి తల్లిని అవమానించారో లేదో సమాధానంచెప్పాలి. అంబటి రాంబాబు వినియోగించిన పదాలను ఒక్కసారి గమనించాలి. ముఖ్యమంత్రి తల్లిని అవమానిస్తే వదిలిపెడతామా? మహిళలను మనం గౌరవించాలి. ఆ బాధ్యత మనందరిపై ఉంది. హౌస్ లోపల, బయట మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. మా సొంత కార్యకర్త వైఎస్ భారతిరెడ్డి గురించి మాట్లాడితే.. తక్షణమే చర్యలు తీసుకున్నాం. జైలుకు పంపించాం. మాజీ సీఎం జగన్‌రెడ్డి రెండు చిన్న మాటలు మాట్లాడారని చెబుతున్నారు. తల్లిని అవమానిస్తే చిన్న మాటలు ఎలా అవుతాయి? అలాంటివ్యక్తిని సభ్యులు సమర్థిస్తే ఎలా? అధికార, ప్రతిపక్ష సభ్యులు ఎవరైనా మహిళలను కించపరిచే పదాలు వాడకూడదు. అలాంటివి పోత్సహించవద్దని కోరుతున్నా. మేం కక్ష సాధింపులకు పాల్పడటం లేదు' అన్నారు.

### ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడితే రెండు చిన్న మాటలు ఎలా అవుతాయి?

ఒక మహిళ గురించి మాట్లాడితే మేం ఎమోషనల్ అవుతాం. ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడితే రెండు చిన్న మాటలు ఎలా అవుతాయి? సొంత తల్లిని, చెల్లిని గౌరవించే అలవాటు మీకు లేకపోవచ్చు. మాకు ఉన్నాయి. మాకు బాధ్యత ఉంది. మహిళల జోలికి వెళితే వదిలిపెట్టేది లేదు. జగన్‌రెడ్డి తల్లి అయినా, ఎవరి తల్లైనా, చెల్లైనా, అక్కైనా.. ఎవరి గురించైనా మాట్లాడితే ప్రజాప్రభుత్వం వదిలిపెట్టే ప్రసక్తే లేదు. అని సీఎం, డిప్యూటీ సీఎం చెప్పారు. నెల్లూరులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే.. మా మహిళ ఎమ్మెల్యే గురించి ఏం మాట్లాడారో చూశాం. దానికి సమాధానం లేదు. అంబటి రాంబాబు విషయంలో జగన్ రెడ్డి వెళ్లి ప్రెస్ మీట్‌లో సింపుల్‌గా రెండు చిన్న మాటలు అన్నారని చెబుతాడు. అవి రెండు చిన్న మాటలా? ఒక తల్లిని అవమానిస్తే చిన్నమాటలా? నాయకత్వం వహిస్తున్న వ్యక్తి ఆ విధంగా మాట్లాడవచ్చా? టీడీపీ వారు ఎవరైనా మాట్లాడితే ఆధారాలు ఇవ్వండి, చర్యలు తీసుకుంటాం. టీడీపీ కార్యకర్త భారతిరెడ్డి గురించి చిన్న పోస్ట్ పెడితే చర్య తీసుకున్నాం. అదీ మా చిత్తశుద్ధి. ఐదేళ్లు మీరు ఏం చేశారు? మా పార్టీ కార్యాలయంపై దాడి చేస్తే ఏం చేశారు? సభలో మా తల్లిని అవమానిస్తే మీరు ఏం చేశారు? అంబటి రాంబాబు ఇచ్చిన స్టేట్ మెంట్ తప్పా, ఒప్పా.. మీరే తేల్చాలని మంత్రి లోకేష్ నిలదీశారు.

# అభిమాన ఆహ్వానం..ఆత్మీయ ఆతిథ్యం..

## చిత్తూరు, అనకాపల్లి పార్లమెంటు సెగ్మెంట్ల కూటమి ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులకు మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందు






ఉండవల్లి (చైతన్యరథం): పార్లమెంటు సెగ్మెంట్ల వారీగా కూటమి ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులతో ఆత్మీయ విందు అనే సరికొత్త సంప్రదాయాన్ని ఆరంభించారు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేష్. శుక్రవారం రాత్రి ఆయన ఉండవల్లిలోని ఉండవల్లి తన నివాసం ఆవరణలో చిత్తూరు, అనకాపల్లి పార్లమెంటు నియోజక



వర్గాల కూటమి ప్రజాప్రతినిధులు, కుటుంబసభ్యులకు విందు ఇచ్చారు. కుటుంబసభ్యులతో వచ్చిన వారికి లోకేష్ ఎదురేగి మరా స్వాగతం పలికారు. కుటుంబసభ్యులను పరిచయం చేసుకున్నారు. అంతా ఒకేచోట కూర్చుని సరదా సంభాషణలతో గడిపారు. స్పీకర్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అనే తేడా లేకుండా కుటుంబసభ్యుల్లా అంతా కలిసి ఒక పిక్నిక్‌లా ఆనందంగా గడిపారు.

వివిధ సమస్యలు,ప్రగతి పనులకు సంబంధించి తనకు ఇచ్చిన వినతులు ఏ దశలో ఉన్నాయో ఒక నివేదిక తయారుచేసి ఆయా ప్రజాప్రతినిధులకు మంత్రి నారా లోకేష్ స్వయంగా అందించారు. మహిళలకు మంగళగిరి పట్టుచీరలను కానుకగా అందించారు. ఆత్మీయవిందు పూర్తయ్యాక లోకేష్ అతిథులందరినీ గేటు వరకూ వెళ్లి సాగనంపారు. చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎమ్మెల్యేలు గాలి భానుప్రకాష్ (నగరి), వీఎం థామస్ (జిడి నెల్లూరు), గురజాల జగన్‌మోహన్ (చిత్తూరు), కె



మురళీమోహన్ (పూతలపట్టు), పులివర్తి వెంకట మణిప్రసాద్ (చంద్రగిరి), ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ (కుప్పం)... అనకాపల్లి బీజేపీ ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యేలు చింతకాయల అయ్యన్నపాత్రుడు (స్పీకర్- నర్సీపట్నం), హోం మంత్రి వంగలపూడి అనిత (పాయకరావుపేట) బండారు సత్యనారాయణమూర్తి (మాడుగుల), కేఎస్ఎన్ఎస్ రాజు (చోడవరం), కొణతాల రామకృష్ణ (అనకాపల్లి -జనసేన), పంచకర్ల రమేష్‌బాబు (పెందుర్తి- జనసేన), సుందరపు విజయ్‌కుమార్ (ఎలమంచిలి -జనసేన) కుటుంబసభ్యులతో కలిసి హాజరయ్యారు.




















చైతన్యరథం

# ఒమన్‌లో 72 రోజుల నిరీక్షణకు ముగింపు

## దేశం కానీ దేశం వెళ్లిన పది రోజులకే మృత్యువాత! | ఎన్నారై టిడిపి సభ్యుల చేయూత!

ఒమన్: విదేశాలకు ఉద్యోగం కోసం వెళ్లే అనేక మంది జీవితాల్లో ఎదురయ్యే సవాళ్లను మరోసారి గుర్తుచేసేలా మురళ రాజమణి సంఘటనగా నిలిచింది. ఒమన్‌లో అనారోగ్యంతో మరణించిన రాజమణి మృతదేహం దాదాపు 72రోజులపాటు మస్కట్ దేశంలోని హాస్పిటల్ మార్చురీలోనే ఉండగా, చివరకు NRI TDP ఒమాన్, సంబంధిత అధికారుల సమన్వయంతో శుక్రవారం భారతదేశానికి చేరుకోనుంది.

అసలు కథలోకి వెళ్తే చిత్తవరంకు చెందిన మురళ రాజమణి డొమెస్టిక్ వర్కర్‌గా పనిచేసేందుకు ఏజెంట్ ద్వారా విజిట్ వీసాపై ఒమన్‌కు వెళ్ళడం జరిగింది. ఎయిర్ పోర్ట్ నుండి ఏజెంట్ ఓమాని ఇంటికి తీసుకొనివెళ్లారు.వారం రోజుల్లోనే రాజమణి అస్వస్థతకు గురవ్వడంతో ఆ ఏజెంట్ ఆమెను ఎటువంటి జాలి చూపకుండా ఎయిర్ పోర్టులో వదిలి వెళ్ళిపోయాడు. ఎయిర్ పోర్టులో ఆమె పరిస్థితి గమనించిన కొందరు ప్రయాణికులు ఆమెను ఆసుపత్రిలో చేర్పించారు.

డిసెంబర్ 4, 2025న మస్కట్‌లోని ఒక ఆసుపత్రిలో అనారోగ్యంతో ఆమె మరణించారు. అదే రోజు మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఆమె వద్ద వీసా మరియు పాస్పోర్ట్ లేకపోవడంతో ఆమెను గుర్తించడం ఆలస్యమైంది. కానీ విజిట్ వీసాపై వెళ్లడం వల్ల అక్కడ ఎలాంటి అధికారిక స్పాన్సర్ లేకపోవడంతో మృతదేహాన్ని స్వదేశానికి పంపే ప్రక్రియ కూడా ఆలస్యమైంది. దీంతో కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది.

ఇండియాలో ఉండి, పెదపేటకు చెందిన బింకం విమల అనే ఏజెంట్ ద్వారా రాజమణి ఒమాన్ వెళ్ళినట్లు కుటుంబ సభ్యులు తెలియచేయగా, ఒమాన్ లో నజీర్ ఎంటర్ప్రైసెస్‌కు చెందిన నజీర్ బాషాను ఒమాన్ ఏజెంట్‌గా గుర్తించడం జరిగింది.

భారతదేశంలో ఉన్న ఆమె కుమార్తె ఉషారాణి వెంటనే మంగళగిరిలోని తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయంలోని NRI-TDP సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజశేఖర్‌ను సంప్రదించారు. వారు వెంటనే స్పందించి APNRTSతోపాటు ఒమన్ NRI TDP సభ్యులు సహకారంతో భారత రాయబార కార్యాలయాన్ని సహాయం కోరడం జరిగింది. ఇదే సమయంలో, రాజమణిని విజిట్ వీసాపై ఒమన్‌కు పంపిన ట్రావెల్‌ఏజెంట్‌పై ఆమె కుటుంబం పోలీసు






ఫిర్యాదు కూడా చేసింది. మొదట మృతదేహాన్ని తీసుకురావడానికి ఏజెంట్ హామీ ఇచ్చినప్పటికీ, రెండు నెలలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడంతో కుటుంబం మరింత ఇబ్బందులు ఎదుర్కొంది. పైగా కేసును ఉపసంహరించుకోవాలని ఒత్తిడి తెచ్చినట్లు కుటుంబం ఆరోపించింది.

రాజమణి విసిట్ వీసాపై వెళ్లినందువల్ల ఆమె మృతదేహాన్ని తరలించేందుకు భారత రాయబార కార్యాలయం ఎలాంటి ఆర్థిక సహాయం చేయలేమని తేల్చి చెప్పింది. ఆ సమయంలో NRI TDP ఒమాన్ సభ్యులు నాగరాజు, ఎం.రాజేష్, ఆర్.శ్రీనివాస్, శ్రీధర్ ఎంబసీని సంప్రదించి ఆ ఏజెంట్‌పై కేసు పెట్టి రాజమణి లా మరొకరు బలవ్వకూడదు అనే ఉద్దేశంతో ఆ ఏజెంట్‌ను బ్లాక్ లిస్ట్ చేయాలని కోరగా, భారత రాయబార కార్యాలయం అందుకు సానుకూలంగా స్పందించింది. అలాగే రాజమణి మృతదేహాన్ని తరలించేందుకు NRI TDP సభ్యులు అయిన ఎం.రాజేష్ ముందుకు వచ్చి అధిక మొత్తం ఆర్థిక సహాయంగా ఇవ్వడం జరిగింది. అలాగే టీం సభ్యులు నాగరాజు, ఆర్. శ్రీనివాస్, శ్రీధర్‌లతోపాటు ఎన్నారై టిడిపి ఒమన్ సభ్యులు అందరూ కలిసి 900 ఒమాన్ రియాల్ (దాదాపు ?2,15,000) సమకూర్చడం జరిగింది.

ఈ పరిస్థితుల్లో NRI-TDP సెల్, NRI-TDP (ఒమన్), APNRTS, భారత రాయబార కార్యాల యం సమన్వయంతో అవసరమైన అన్ని అధికారిక ప్రక్రియలు పూర్తి చేసి మృతదేహాన్ని స్వదేశానికి తర లించే ఏర్పాట్లుచేశారు. ఈ సహకారంతో రాజమణి మృతదేహం నేడు అనగా ఫిబ్రవరి 14న హైదరాబాద్‌కు చేరుకోనుంది.

ఈ ఘటన మరో ముఖ్యమైన సందేశాన్ని అందిస్తుంది. విదేశాలకు ఉద్యోగాల కోసం వెళ్లేటప్పుడు సరైన విధానాలు, చట్టబద్ధమైన వీసాలు మరియు అధికారిక అనుమతులు ఎంత ముఖ్యమో ఇది స్పష్టంగా చూపిస్తుంది. రాజమణి మృతదేహాన్ని తరలించేందుకు ఎంతో కృషిచేసిన NRI TDP ఒమాన్ టీంకు NRI మినిస్టర్ కొండపల్లి శ్రీనివాస్, APNRTS ప్రెసిడెంట్ రవి వేమూరి అభినందనలు తెలిపారు, అలాగే ఏజెంట్‌ల చేతిలో మోసపోవద్దని, విజిట్ వీసాపై వెళ్లడంవల్ల ఉద్యోగ భద్రత మాత్రమే కాకుండా అత్యవసర పరి స్థితుల్లో సహాయం పొందడం కూడా కష్టమవుతుందని హెచ్చరించారు.

ఇలాంటి ఏజెంట్‌లు ఊరికి ఒకరు ఉన్నారని, వారి మాటలు నమ్మి విసిట్ విశాలపై గల్ఫ్ దేశాలకు వెళ్ళి రాజమణి లా అవ్వవద్దని NRI TDP సెల్ కోఆర్డినేటర్ చప్పిడి రాజ శేఖర్ తెలిపారు. ఎంబసీ ద్వారా నమోదు చేసుకోవడం, సరైన ఉద్యోగ ఒప్పందాలతో వెళ్లడం వల్ల విదేశాల్లో సమస్యలు ఎదురైనప్పుడు ప్రభుత్వం, రాయబార కార్యాలయం నుంచి వేగంగా సహాయంలభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ఇటీవలే అనంతపురంకు చెందిన ఒక మహిళ ఇలాంటి పరిస్థితులు ఎదుర్కొందని గుర్తుచేసుకున్నారు.

మురళ రాజమణి మృతదేహాన్ని తిరిగి తీసుకురావడంలో సహకరించిన భారత రాయబార కార్యాలయం, APNRTS, NRI-TDP సెల్ మరియు NRI-TDP(ఒమన్) సంస్థలకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అదే సమయంలో పేదలను విజిట్ వీసాలపై గల్ఫ్ దేశాలకు పంపుతున్న ట్రావెల్ ఏజెంట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ వారిని కోరారు. ఈ సంఘటన విదేశాలకు వెళ్లే ప్రతి ఒక్కరికీ ఒక హెచ్చరికగా నిలుస్తోంది – చట్టబద్ధమైన మార్గంలో, అధికారిక ప్రక్రియల ద్వారా వెళ్లడం మాత్రమే భద్రమైన మార్గం.



ప్రకాశం జిల్లా సింగరాయకొండ మండలం పాకలలో బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు





# సాగరమాలద్వారా హార్బర్ల ఆధునీకరణ

- ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల అభివృద్ధిపై కూటమి దృష్టి
- ముత్యాలమ్మపాలెం మినీ జెట్టీపై సీఐసీఈఎఫ్ అధ్యయనం
- శాసనసభ ప్రశ్నోత్తరాల్లో మంత్రి కింజరాపు సమాధానం

అమరావతి (చైతన్య రథం): పీఎంఎంఎస్వై (ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన), సాగరమాల వంటి కేంద్ర పథకాల సహకారంతో రాష్ట్రంలోని ఫిషింగ్ హార్బర్లను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఆధునీకరిస్తున్నట్లు వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరవాడ మండలంలోని ముత్యాలమ్మపాలెం గ్రామంలో మినీ జెట్టి /ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణ అంశంపై అడిగిన ప్రశ్నకు మంత్రి అచ్చెన్నాయుడు



సమాధానమిచ్చారు. రాష్ట్రంలో కోస్తా ప్రాంత అభివృద్ధి, ఫిషింగ్ హార్బర్లు, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల స్థితిగతులు, ముత్యాలమ్మపాలెం ప్రాజెక్ట్ పురోగతిపై అచ్చెన్నాయుడు స్పష్టతనిస్తూ.. రాష్ట్రానికి 12 కోస్తా జిల్లాల్లో కలిపి 1053.07 కి.మీ తీరప్రాంతం ఉండగా, 350 ల్యాండింగ్ సెంటర్లు, ఫిషింగ్ హార్బర్లు గుర్తించామని తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 10 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం చేపట్టామని, 2020 జులై 15నుంచి ఫిషింగ్ హార్బర్లు మత్స్యశాఖ నుంచి పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖకు బదిలీ అయ్యాయని వివరించారు. తొలి దశలో జువ్వలదిన్నె, ఉప్పాడ, మచిలీపట్నం, నిజాంపట్నం హార్బర్లు నిర్మాణంలో ఉండగా, రెండోదశలో బుడగట్లపాలెం, పూడిమడక, కొత్తపట్నం, వోడరేవు హార్బర్లు ప్రతిపాదనలో ఉన్నాయన్నారు. పీఎంఎంఎస్వై, సాగరమాల, విశాఖపట్నం పోర్ట్ అథారిటీ సహకారంతో విశాఖ హార్బర్ ఆధునీకరణ పనులు రూ.178.51 కోట్లతో కొనసాగుతున్నాయన్నారు. కాకినాడ హార్బర్ ఆధునీకరణకు రూ.58.95 కోట్లతో డీపీఆర్ సిద్ధం చేయడానికి సీఐసీఈఎఫ్ అంగీకరించిందని వివరించారు. అలాగే ఫిష్ ల్యాండింగ్ సెంటర్ల విషయంలో అంతర్వేది పల్లిపాలెం, గుండయపాలెంలో జెట్టీ సౌకర్యాలతో కార్యకలాపాలు సాగుతున్నాయని, భావనపాడు ఎఫ్ఎల్సీకి నది ముఖద్వారం స్థిరీకరణ కోసం అవసరమైన సాంకేతిక చర్యలను ఏపీఎంబీకి తెలియజేశామని చెప్పారు. పీఎంఎంఎస్వై కింద రూ.126.91 కోట్లతో దొండవాక, ఉప్పలంక, భీమిలి, రాజయ్యపేట, చింతపల్లి, రాయదరువులో ఎఫ్ఎల్సీల అభివృద్ధి టెండరింగ్ దశలో ఉందన్నారు. మచిలీపట్నం, బియ్యపుతిప్ప ఎఫ్ఎల్సీ పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ముఖ్యంగా పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం ప్రాంతానికి సంబంధించి ప్రజల అభ్యర్థన మేరకు సీఐసీఈఎఫ్ ద్వారా ప్రీ-ఫీజిబిలిటీ అధ్యయనాలు నిర్వహించారని, తుది నివేదికలు అందాల్సి ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు. నివేదికలు వచ్చిన వెంటనే సాంకేతిక సాధ్యత ఆధారంగా మినీ జెట్టీ /ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణంపై తదుపరి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కోస్తా ప్రాంత మత్స్యకారుల జీవనోపాధి మెరుగుదలకు కట్టుబడి ఉందని, అవసరమైన అన్ని మౌలిక వసతులు దశలవారీగా అభివృద్ధి చేస్తామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో చేపట్టిన ఈ ఆధునీకరణ కార్యక్రమాలు పూర్తయ్యాక కోస్తా ప్రాంతాల్లో మత్స్యరంగానికి కొత్త ఉపొస్తుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## వ్యాఘ్ర వాహనంపై అనుగ్రహించిన సోమస్కందమూర్తి



తిరుపతి (చైతన్య రథం): తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజు శుక్రవారం ఉదయం శ్రీ సోమస్కంధమూర్తి వ్యాఘ్ర వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా సాగింది. వాహనసేవలో ఆలయ సూపర్నెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కపిలేశ్వరాలయంలో ఘనంగా మహాశివరాత్రి ఏర్పాట్లు

**- 16న శివపార్వతుల కళ్యాణోత్సవం**

తిరుపతి (చైతన్య రథం): తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి 15 ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 8నుండి 10 గంటల వరకు రథోత్సవం (భోగితేరు), ఉదయం 11నుండి 12 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6నుండి రాత్రి 10 గంటల వరకు విశేషమైన నంది వాహనసేవ జరుగనున్నాయి. ఉదయం 6నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు, సాయంత్రం 4.30 నుండి రాత్రి 12 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. ఫిబ్రవరి 16 సోమవారం తెల్లవారుజామున 12నుండి ఉదయం 4 గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహిస్తారు.

**16న శివపార్వతుల కల్యాణం**

శ్రీ కామాక్షి సమేత కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన సోమవారం శివపార్వతుల కల్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా జరుగనుంది. సాయంత్రం 6నుండి రాత్రి 7.30 వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తారు. గృహస్తులు (ఇద్దరు) అప్పటికప్పుడు రూ.500 టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

# ఎక్సైజ్‌ను దోచుకున్నారు!

- గత ప్రభుత్వంలో అడ్డగోలు దందాలు జరిగాయి..
- ఐదేళ్లు ఎక్సైజ్ శాఖను దోపిడీ కేంద్రంగా మార్చారు
- దందాకోసం కల్తీ మద్యాన్ని ప్రజల నెత్తిన రుద్దారు
- కల్తీ మద్యంతో వేల కోట్లు దోచుకున్న ఘనత వాళ్లదే
- కూటమి వచ్చిన తరువాతే పరిస్థితులను చక్కదిద్దాం
- మద్యం అక్రమ రవాణాపై ప్రశ్నకు మంత్రి కొల్లు సమాధానం



అమరావతి (చైతన్య రథం): దేశంలో ఏ ప్రభుత్వమూ చేయని, ఏ పాలకుడూ ఆలోచించలేని దుర్మార్గ ఆలోచనతో ప్రజల నెత్తిన కల్తీ మద్యం రుద్ది జేబులు నింపుకున్న నాయకుడు జగన్‌రెడ్డి అని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర దుయ్యబట్టారు. 2019-24 మధ్యకాలంలో ఇతర రాష్ట్రాల నుండి మద్యం అక్రమంగా రవాణా, వాహనాల స్వాధీనం గురించి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. కల్తీ మద్యం వ్యవహారం వెనుక కింగ్‌పిన్ వెనుకున్న కింగ్ ఎవరో బయట పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు. అదే సమయంలో మద్యం తయారీ కంపెనీల నుంచి కమిషన్ల రూపంలో మద్యం కేసుపై రూ.250, బీరు కేసుపై రూ.150 తీసుకున్నట్టు దర్యాప్తులో తేలింది. నాసిరకమైన మద్యం కారణంగా పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా జరిగిందని, ఆ సమయంలో వేలాది వాహనాలు సీజ్ చేశారన్నారు. ప్రభుత్వం చేసిన తప్పిదానికి అమాయక ప్రజలకు చెందిన వాహనాలు సీజ్ చేయబడ్డాయి. ప్రధానంగా ఆటోలాంటి వాహనాలను విడుదల చేసి వారి జీవనోపాధి కాపాడాలని సూచించారు.

మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ.. "గత ప్రభుత్వ హయాంలో తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలతో మద్యం వ్యాపారం మొత్తాన్ని హస్తగతం చేసుకున్నారు. సంపూర్ణ మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చి.. దశలవారీ మద్య నిషేధం అన్నారు. ధరలు పెంచితే వినియోగం తగ్గుతుందనే వింత వాదన తీసుకొచ్చి అడ్డగోలుగా ధరలు పెంచారు. తర్వాత మద్యం వ్యాపారంతో సంబంధం లేని వ్యక్తుల్ని వ్యాపారంలోకి తీసుకొచ్చారు. అప్పటి వరకు ఉన్న బ్రాండ్లను తరిమేసి సొంత బ్రాండ్లను తీసుకొచ్చి, వాటినే అమ్మేలా ప్రభుత్వ ఆధ్వర్యంలో షాపులు ఏర్పాటు చేశారు" అని దుయ్యబట్టారు.

"నాణ్యమైన మద్యం అందుబాటులో లేకపోవడం, ధరలు భారీగా పెరగడంతో పొరుగు రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా పెరిగింది. మరోవైపు నాటు సారా తయారీ కూడా పెరిగింది. ఫలితంగా జంగారెడ్డిగూడెంలో 22మంది యువకులు బలైపోయారు. లక్షలాది మంది కిడ్నీ, లివర్ వ్యాధులతో ఇప్పటికీ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నారు. వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు రూ.3500 కోట్లకు పైగా మద్యం కుంభకోణం జరిగిందని, ఆ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్ సందర్భంగా సుప్రీంకోర్టు కూడా వ్యాఖ్యానించింది. మద్యం కుంభకోణం మొత్తాన్ని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే శ్వేతపత్రం రూపంలో విడుదల చేశాం" అని గుర్తు చేశారు. ప్రభుత్వ షాపుల పేరుతో ఖజానాకు చేసిన నష్టాన్ని స్పష్టంగా పేర్కొన్నామన్నారు.

"కూటమి అధికారంలోకి వచ్చాక నూతన మద్యం పాలసీ ప్రకటించాం. నాణ్యమైన మద్యం అందుబాటులో ఉంచడంతో పాటుగా, పాత బ్రాండ్లను పునరుద్ధరించాం. పైగా ప్రతి మద్యం బాటిల్‌ను 13 రకాలుగా పరీక్షిస్తున్నాం. డిస్టిలరీల నుంచి షాపుల్లోకి వచ్చే ప్రతి బాటిల్ ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో ట్రాక్ చేస్తున్నాం. ధరలను కూడా పొరుగు రాష్ట్రాలతో సమానంగా చేశాం. ఫలితంగా నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ అక్రమ రవాణా తగ్గడంతో పాటు.. పొరుగు రాష్ట్రాల సరిహద్దు జిల్లాల్లో మద్యం అమ్మకాలు పెరిగాయి. నవోదయం 2.0 కార్యక్రమంతో నాటు సారాను పూర్తిగా నిర్మూలించాం" అని వివరించారు. కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న మద్యంపై ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ములకలచెరువు, ఇబ్రహీంపట్నం లో కల్తీ మద్యం తయారు చేసి ప్రభుత్వం పై నిందలేసేందుకు వైసీపీ ప్రయత్నించిం దని, ఈ కేసుల్లో ఏకంగా గతంలో మంత్రులుగా పని చేసిన వారే ప్రత్యక్ష పాత్ర పోషించడం సిగ్గుచేటని మంత్రి కొల్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2019 జూన్ 1నుండి 2024 జూన్ 30 మధ్యకా లంలో 29 కల్తీ మద్యం కేసులు నమోదు చేయగా, 191మందిని అరెస్టు చేసి 9055 లీటర్ల కల్తీ మద్యం, 2465 లీటర్ల స్పిరిట్, 34 వాహనాలు సీజ్ చేశామన్నా రు. 31,057 నాన్ డ్యూటీ పెయిడ్ మద్యం కేసులు నమోదుచేసి 5,81,963 లీటర్ల మద్యం, 10,239 వాహనాలు సీజ్ చేశామన్నారు. 2019 జూన్ 1నుండి 2026 జనవరి వరకు 26,846 వాహనాలు స్వాధీనం చేసుకోగా అందులో 4358 వాహనాలను విడుదల చేశామన్నా రు. 18,047 వాహనాలు వేలం వేశామని, ఇంకా 4441 వాహనాలను త్వరలో విడుదల చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిచ్చారు.

# నేరడి, గుండ్రేవుల పూర్తి చేస్తాం

## అంతర్రాష్ట్ర అవరోధాలను అధిగమిస్తాం: మండలిలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్య రథం): నేరడి, గుండ్రేవుల ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన అన్ని చర్యలూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర జల వనరుల మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. శుక్రవారం శాసనమండలిలో ఈ రెండు ప్రాజెక్టుల పురోగతిపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ రెండు ప్రాజెక్టుల పూర్తికి అడ్డంకిగావున్న కారణాలను అవరోధాలను, వాటిని అధిగమించడానికి కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లాలో వంశధార నుంచి 34 టిఎంసి నీటిని వినియోగించుకునేలా నేరడి బ్యారెజీకి రూపకల్పన చేసినట్టు చెప్పారు.

నేరడి బ్యారేజీకి సంబంధించి ఒడిశా రాష్ట్రంతో ఉన్న వివాదాన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఒడిశా రాష్ట్రంతో వివాదాన్ని పరిష్కరించేలా ఇటీవలే పలుమార్లు సీఎం చంద్రబాబు కేంద్రజలశక్తి మంత్రిని కలిసినట్టు సభ దృష్టికి తీసుకువచ్చారు. నెరడి బ్యారేజీ నిర్మాణాన్ని ప్రారంభించడానికి వీలుగా, ట్రిబ్యునల్ తీర్పును త్వరగా అధికారిక గెజిట్‌లో ప్రచురించేలా చర్యలు తీసుకోవాలని జలశక్తి మంత్రిని సీఎం కోరినట్టు చెప్పారు.

అలాగే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతాలకు, కేసీ కెనాల్‌కు, సాగు నీరందించేలా తుంగభద్ర నదిపై 20 టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో గుండ్రేవుల రిజర్వాయర్ ప్రతిపాదించినట్టు పేర్కొన్నారు. ఇందుకు గత టీడీపీ ప్రభుత్వం రూ.2890 కోట్లతో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులిచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ రిజర్వాయర్ నిర్మాణానికి కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల సమ్మతి తీసుకునేలా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. యువగళం పాదయాత్రలో ఈ ప్రాంత ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా చూసిన నారా లోకేష్ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధపెట్టి పని చేస్తున్నారన్నారు.

రాయలసీమ బిడ్డ అని చెప్పుకుంటూ నాటి సీఎం జగన్ ఒక్క రూపాయి కూడా కేటాయించకుండా గుండ్రేవులను గాలికొదిలేసారని మంత్రి దుయ్యబట్టారు. రాయలసీమకు సాగు, తాగు నీరందించే ప్రాజెక్టులను రద్దుచేసి, జగన్ సీమ ద్రోహిగా చరిత్రలో చిరస్థాయిగా మిగిలిపోయారన్నారు. 2024లో గుండ్రేవుల ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.4530 కోట్లకు చేరిందని నిమ్మల వివరించారు. అయినా ప్రాధాన్యక్రమంలో ఈ రెండిటినీ పూర్తి చేయటానికి కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని రామానాయుడు మండలిలో స్పష్టం చేశారు.

# ఏప్రిల్ నుంచి ఉచిత విద్యుత్

- **ప్రతి నేతన్నకూ పథకం అమలుకు రంగం సిద్ధం**
- **నేతన్నల అభివృద్ధికి కూటమి కట్టుబడి ఉంది**
- **నేతల కష్టాలకు గత ప్రభుత్వమే కారణం**
- **శాసన మండలిలో మంత్రి సవిత సమాధానం**



అమరావతి (చైతన్య రథం): పోగును వస్త్రంగా మార్చి మనుషుల ఆత్మగౌరవాన్ని కాపాడే మహనీయులు నేతన్నలని చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. నేతన్నల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేస్తూ.. ఏప్రిల్ 1నుంచి నేతన్నలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు రంగం సిద్ధం చేసినట్టు వెల్లడించారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా శుక్రవారం శాసనమండలిలో వైసీపీ సభ్యుడు మురుగుడు హనుమంతురావు అడిగిన ప్రశ్నకు మంత్రి సవిత సమాధానమిస్తూ.. నేతన్నల కష్టాలకు గత ప్రభుత్వమే కారణమని దుయ్యబట్టారు. చేనేతలకు అన్న ఎన్టీఆర్ తొలుత అండగా నిలిచారని, 2014-19లో సీఎం చంద్రబాబు పాలన చేనేతలకు స్వర్ణయుగం లాంటిదన్నారు. గత ప్రభుత్వం ఆప్కోను నిర్వీర్యం చేసిందని, ఆప్కో పేరిట కేంద్రంనుంచి తెచ్చిన రూ.120 కోట్లు దారిమళ్లించిన ఘనత గత ప్రభుత్వానిదేనంటూ.. ఆ నిధులు ఎందుకు వాడారో కూడా తెలియడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. “దారి మళ్లిన రూ.120 కోట్లను రాబట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయంలో చట్టం తన పని తాను చేసుకుపోతోంది” అన్నారు. ఉచిత విద్యుత్‌పై మాట్లాడుతూ.. “చేనేత వృత్తిలో ఉన్నవారందరికీ ఉచిత విద్యుత్ అందచేస్తున్నాం. మగ్గం నేసే నేతన్నలకు 200యూనిట్లు ఇవ్వనున్నాం. ఆయా నేతన్నల కుటుంబాలకు నెలకు రూ.720లు, ఏడాదికి రూ.8,640లు ఆదా అవుతుంది. మరమగ్గం నేసే నేతన్నలకు 500 యూనిట్లు ఉచితం. ఆయా కుటుంబాలకు నెలకు రూ.1,800లు, ఏడాదికి రూ.21,600 వేలు ఆదా కానుంది. 2014-19 మాదిరిగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత కూడా త్రిఫ్ట్ ఫండ్ నిధులు అందజేస్తున్నాం. అవసరమైన మేరకు చేనేత సహకార సంఘాల నుంచి చేనేత వస్త్రాలు కొనుగోలు చేస్తున్నాం. గతంలో చేనేత సహకార సంఘాలకు పెట్టిన బకాయిలు కూడా చెల్లిస్తున్నాం. ఏళ్ల తరబడి ఆప్కోలో మురుగుపోతున్న పాత స్టాక్‌ను తొలగించి కొత్తగా కొనుగోలు చేసిన వస్త్రాలను అమ్మకాలకు పెడుతున్నాం. దీనివల్ల ఆప్కోలో అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. చేనేత వస్త్రాల అమ్మకాలు మరింత పెరిగేలా టాటా, తనేరియా, బిర్లా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. వస్త్రాల తయారీలో నేతన్నల స్కిల్ పెరిగేలా బాపట్ల, గుంటూరు, తూర్పు గోదావరి, తిరుపతి, సత్యసాయి జిల్లాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు నూతన టెక్స్‌టైల్స్ పాలసీని రూపొందించారు. ఈ పాలసీ ద్వారా రాష్ట్రంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు తీసుకురావడంతో పాటు, 2 లక్షలమందికి ఉపాధి కల్పించాలన్నది ప్రధాన ఉద్దేశం. 50 ఏళ్లు నిండిన నేతన్నలకు పెన్షన్లు ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుదే. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత నేతన్నలకు ఇచ్చే పెన్షన్ల మొత్తాన్ని రూ.3వేల నుంచి రూ.4 వేలకు పెంచాం. నేటి వరకూ రూ.495 కోట్లు పెన్షన్ల రూపంలో నేతన్నలకు అందజేశాం. చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేసి చేనేత వస్త్రాల అమ్మకాలను పెంచాం. ఈ కామర్స్‌లోనూ చేనేత అమ్మకాలు చేస్తున్నాం. ఆన్‌లైన్ సేల్స్ ద్వారా అమ్మకాలు మరింత పెరిగాయని మంత్రి సవిత వివరించారు. గత ప్రభుత్వంలో నేతన్న భరోసా పథకం మాత్రమే అమలు చేసి చేతులు దులుపుకుందని, అందులో 40వేలమంది అర్హతలేని వైసీపీ కార్యకర్తలకు భరోసా పథకాన్ని వర్తింప చేసిందని మంత్రి సవిత దుయ్యబట్టారు.

# మెరుగ్గా ఎస్సీ హాస్టళ్లు

### *సౌకర్యాల కల్పనకు అన్ని చర్యలూ తీసుకుంటున్నాం - సభ్యుల ప్రశ్నలకు మంత్రి గుమ్మిడి సమాధానం*




అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వ హయాంలో ఎస్టీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించామని గిరిజన సంక్షేమ శాఖా మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టం చేశారు. శాసన మండలి ప్రశ్నోత్తరాల్లో ఎస్టీ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాల మెరుగుదలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పష్టమైన సమాధానమిచ్చారు. రాష్ట్రంలో 1,78,687 మంది విద్యార్థులతో 757 గిరిజన సంక్షేమ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని, ప్రభుత్వం స్కూల్ కిట్ (సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర), డైట్ చార్జీలు, కాస్మెటిక్ వస్తువులు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ, స్టీల్ ప్లేట్, గ్లాసులు, బంకర్ బెడ్లు, తాగునీటి సౌకర్యాలు, ట్రంక్ బాక్సులు మొదలైనవి విద్యార్థులకు సౌకర్యవంతంగా అందిస్తున్నామన్నారు. ప్రాథమిక సౌకర్యాలను మరింత మెరుగుపర్చేందుకు, కొత్త టాయిలెట్లు, బాత్రూములు, ఆర్వో ప్లాంట్ల నిర్మాణానికి ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేసినట్టు వెల్లడించారు. సిబ్బంది జీతాలు, హాస్టళ్ల నిర్వహణకు 2025-26 విద్యా సంవత్సరానికిగాను విద్యాసంస్థల గ్రాంట్‌కింద రూ.1285.03 కోట్లు కేటాయించినట్టు మంత్రి సమాధానమిచ్చారు. హాస్టళ్ల నిర్వహణకు సంబంధించి ఏ కొనుగోలు అయినా.. పారదర్శకంగా టెండర్ల వ్యవస్థ ద్వారానే నిర్వహిస్తున్నట్టు స్పష్టం చేశారు. నూతన తరగతి గదులు, హాస్టల్ భవనాలు, సిబ్బంది క్వార్టర్లు, అదనపు డార్మెటరీ బాక్సులు మొత్తం 149 సంస్థలకుగాను రూ.423.10 కోట్లు కేటాయించినట్టు వివరించారు. గత ప్రభుత్వ ఐదేళ్లకాలంలో విద్యార్థులకు దుప్పట్లు, ట్రంకుపెట్టెలు, ప్లేట్లు గ్లాసులు వంటివి కూడా అందలేదని మంత్రి సంధ్యారాణి ఎద్దేవా చేశారు. విద్యార్థుల ఫీజు బకాయిలు కూడా కూటమి ప్రభుత్వమే చెల్లించిందని, గత ప్రభుత్వం పెట్టిన మూడు త్రైమాసికాల బకాయిలు రూ.71.67 కోట్లు కూటమి ప్రభుత్వమే చెల్లించిందని స్పష్టం చేశారు. హాస్టల్ నిర్వాహకులు పొరబాట్లు చేసినా, నిర్దేశిత మెనూ పాటించకున్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. 2025-26 విద్యా సంవత్సరానికి విద్యాసంస్థల గ్రాంట్లకు రూ.1768.13 కోట్లు కేటాయించినట్టు మంత్రి సంధ్యారాణి సమాధానమిచ్చారు.

నాయకత్వ పటిష్టత, క్షేత్రస్థాయి వ్యూహంతో

# టీడీపీ బలోపేతం

**- రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు**



*మంగళగిరి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు రూపొందించిన శాస్త్రీయ వ్యవస్థను సమర్థంగా అమలు చేయాలని రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ.. టీడీపీని జాతీయ స్థాయిలో రాజకీయ యంత్రాంగంగా నిలబెట్టడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, యువ నాయకుడు లోకేష్ అకుంఠిత దీక్ష ప్రధాన పాత్ర పోషించాయని పేర్కొన్నారు. అత్యుత్తమ పార్టీ నిర్మాణం టీడీపీకి ప్రత్యేకమైన, శాస్త్రీయమైన, క్రమబద్ధమైన సంఘటనా నిర్మాణం ఉందని వివరించారు. ఇతర పార్టీలతో పోలిస్తే క్షేత్రస్థాయిలో టీడీపీ వ్యవస్థ మరింత పటిష్టంగా ఉందన్నారు.*

*గ్రామ స్థాయి నుంచి పై స్థాయి వరకు సమన్వయంతో పనిచేసే విధంగా ప్రత్యేక నిర్మాణాన్ని రూపొందించారని తెలిపారు. ప్రతి 60 ఓట్లకు ఒక కేఎస్‌ఎస్ నియామకం ద్వారా పార్టీ ఇంటింటికీ చేరువవుతోందన్నారు. ప్రతి వెయ్యి ఓట్లకు ఒక బూత్ ఇన్‌చార్జి, ప్రతి ఐదు వేల ఓట్లకు ఒక యూనిట్ ఇన్‌చార్జి నియామకం ద్వారా పర్యవేక్షణను మరింత పకడ్బందీగా నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మండల నాయకత్వమే కీలక బలమని, ఈ పటిష్టమైన వ్యవస్థను విజయవంతం చేయడంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శుల బాధ్యత అత్యంత కీలకమని స్పష్టం చేశారు. నాయకత్వం ఇచ్చిన ఈ అద్భుతమైన స్ట్రక్చర్‌ను సమర్థంగా అమలు చేస్తూ క్షేత్రస్థాయిలో పార్టీకి తిరుగులేని విజయాలను సాధించేందుకు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు విజన్, లోకేష్ ప్రణాళికాబద్ధమైన కార్యాచరణ వల్లే టీడీపీ నేడు శక్తివంతమైన కేడర్ బేస్డ్ పార్టీగా నిలిచిందన్నారు. ఈ నిర్మాణాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత మండల నాయకత్వానిదే అని సత్తిబాబు చెప్పారు.*



# సన్మార్గంలో యువత

**డ్రగ్స్‌పై యుద్ధంతో సాధించిన విజయమది - 'ఆపరేషన్ చైతన్యం'తో గంజాయి సాగుకు చెక్ - హోంమంత్రి అనిత స్పష్టీకరణ**

అమరావతి (చైతన్య రథం): కూటమి ప్రభుత్వం డగ్స్‌పై తలపెట్టిన యుద్ధం రాష్ట్రాన్ని, యువతను మంచి మార్గాన నడిపిస్తోందని హోంమంత్రి అనిత అన్నారు. గత 19 నెలల కాలంలో గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలన కోసం పోలీసులు, ఈగల్ విభాగం అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. గత ఏడాదిలో ఈగల్ విభాగం సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలపై రూపొందించిన వార్షిక నివేదికను ఈగల్ ఐజీ రవికృష్ణ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఈగల్ సాధించిన విజయాలను ముఖ్యమంత్రి అభినందించడం ఎంతో సంతృప్తినిచ్చిందని మంత్రి అనిత పేర్కొన్నారు. ప్రత్యేకంగా "ఆపరేషన్ చైతన్యం" పేరిట గంజాయి సాగు నిర్మూలనకు శాటిలైట్, డ్రోన్ల ద్వారా నిఘాపెట్టి, వేల ఎకరాల్లో గంజాయి సాగును ధ్వంసం చేసినట్టు వివరించారు. అలాగే గిరిజన రైతులకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించే చర్యల ద్వారా సానుకూల ఫలితాలు సాధించామన్నారు. "ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ జోన్" కార్యక్రమం ద్వారా విద్యాసంస్థల పరిసరాల్లో డ్రగ్స్ విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, 47 వేలకుపైగా కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. అదేవిధంగా విద్యాసంస్థల్లో 40 వేలకుపైగా ఈగల్ క్లబ్‌ల ఏర్పాటు, 35 వేలకుపైగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా బాధితులకు సహాయం అందించడం వంటి పలు చర్యలు చేపట్టినట్టు పేర్కొన్నారు. భవిష్యత్తులో "డ్రగ్స్‌రహిత ఆంధ్రప్రదేశ్" లక్ష్యంగా మరింత కృషి చేయాలని సంబంధిత అధికారులను హోంమంత్రి అనిత ఆదేశించారు.




## వాళ్లు బకాయి పెడితే..
# ముఖ్యమంత్రి క్లియర్ చేశారు

- **వైసీపీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానంపై మంత్రి డోలా ధ్వజం**
- **అన్న క్యాంటీన్లు మూసేసి పేదల పొట్టగొట్టారు..**
- **విశ్వసనీయత కోల్పోయినవాళ్లు నీతులు చెప్పడం సిగ్గుచేటు**



అమరావతి (చైతన్య రథం) గత వైసీపీ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెడితే.. వాటిని చెల్లించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం మండలిలో సభ్యులు అడిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... "2019 జూన్‌నాటికి ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు కూటమి ప్రభుత్వం చెల్లించింది. 2017-18 సంవత్సరానికి రూ.162.37 కోట్లు, 2018-19నాటికి రూ.1844.55 కోట్లు బకాయిలు మెత్తంకలిపి రూ.2692 కోట్లు కూటమి ప్రభుత్వం దశలవారీగా చెల్లిచింది. రూ.1859 కోట్లు జూన్ 2024నుంచి విద్యార్థుల కాలేజీ అకౌంట్స్‌లో జమచేయడం జరిగింది. 2024-25 ఏడాదికి ఫిబ్రవరి 10న రూ.12 కోట్లు విడుదల చేసి సీఎంఎంఎఫ్ఎస్‌లో అప్‌లోడ్ చేయడం జరిగింది. 2025-26 ఏడాదికి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు పెండింగ్ బకాయిలు రూ.300 కోట్లు విడుదల చేశాం. మిగతా అన్ని వర్గాలకు మిగిలిన మొత్తాన్ని త్వరలో విడుదల చేస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. మద్యలో ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్న మాటకు మంత్రి బదులిస్తూ.. అన్న క్యాంటీన్లు మూసేసి పేదల పొట్ట కొట్టిన వైసీపీ నేతలు నీతులు చెప్పటం సిగ్గుచేటు అంటూ మండిపడ్డారు.

## ప్రతిష్టాత్మకంగా
# లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్

**- క్రీడా మైదానాలు, డ్రెస్సింగ్ రూములు, భద్రతా ఏర్పాట్లను పూర్తి చేయాలి**
**- ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన శాప్ చైర్మన్**



అమరావతి (చైతన్య రథం): శాసనసభ, శాసనమండలి సభ్యులకు సంబంధించిన లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్-2026 నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు స్పష్టం చేశారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ కార్పొరేషన్ స్టేడియంలోని క్రీడావేదికలు, మైదానాలు, మౌలిక వసతులను చైర్మన్ రవినాయుడు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, శాప్ ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా శాప్ చైర్మన్ మాట్లాడుతూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొనే ప్రతిష్ఠాత్మక క్రీడా కార్యక్రమానికి ఎలాంటి లోపాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని స్పష్టమైన సూచనలు చేశారు. అలాగే క్రీడల నిర్వహణకు సంబంధించి మైదానాల స్థితి, డ్రెస్సింగ్ రూములు, గ్యాలరీలు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు తదితర మౌలిక వసతులను సమగ్రంగా పరిశీలించి అవసరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్-2026 ద్వారా ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యత, స్నేహభావం బలోపేతమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల అభివృద్ధి, మౌలిక వసతుల విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందనడానికి క్రీడా వేడుక నిదర్శనమన్నారు. ప్రజాప్రతినిధులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, నిర్ణీత కాలపరిమితిలో పనులు పూర్తిచేసి లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్‌ను విజయవంతం చేసేందుకు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్రీడా కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో క్రీడా సంస్కృతి మరింత విస్తరించడంతో పాటు ప్రజలకు సానుకూల సందేశం చేరుతుందని అనిమిని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంబటి మాటే ఒక బూతు!

- **యావత్ మహిళా సమాజం అసహ్యించుకుంటుంది**
- **ఎమ్మెల్యేగా సత్తెనపల్లికి ఒరగబెట్టిందేమీ లేదు**
- **బాధిత కుటుంబం నుంచి వాటా అడుక్కున్న నీచుడు**
- **కులాన్ని అడ్డుపెట్టుకుని నీచ రాజకీయాలా?**
- **జగన్ అండ్ కోకి సిగ్గనిపించటంలేదా?**
- **మండలి మీడియా పాయింట్‌లో చీఫ్ విప్ అనురాధ ఫైర్**




అమరావతి (చైతన్య రథం): వైసీపీ నేత అంబటి రాంబాబు పేరు వింటేనే యావత్ మహిళా సమాజం అసహ్యించుకుంటుందని టీడీపీ ఎమ్మెల్సీ, మండలి చీఫ్ విఫ్ పంచుమర్తి అనురాధ ధ్వజమెత్తారు. శు క్రవారం శాసనమండలి మీడియా పాయింట్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... "పొద్దునలేస్తే అరాచకాలు, అక్రమాలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే క్రిమినల్ అంబటి. బూతులు తప్ప ఆయన నోటినుంచి ఒక్క మంచి మాట రాదు. భూమి పుట్టకముందు 1989లో ఒకసారి రేపల్లె ఎమ్మెల్యే అయ్యాడు. టీడీపీ కార్యకర్తల్ని చంపిన కేసులో జైలుకెళ్లాడు. తర్వాత అంబటి రాంబాబును ఎవరూ దగ్గరకు కూడా రానివ్వలేదు. అప్పటినుంచి ఊసరవెల్లిలా పాకుకుంటూ వచ్చి వైసీపీలో చేరి 2019లో కర్మకాలి సత్తెనపల్లి ఎమ్మెల్యే అయ్యాడు. దాతల సహకారంతో సత్తెనపల్లిలో గడియారం స్తంభం బాగు చేయటం తప్ప.. గత ఐదేళ్లలో నియోజకవర్గానికి అంబటి ఒరగబెట్టిందేమీలేదు. నియోజకవర్గంలో ఎక్కడా తట్టెడు మట్టి వేసిన పాపాన పోలేదు. నేరేడు తోటల కథనాలు తప్ప సత్తెనపల్లికి అంబటి రాంబాబు చేసేందేమీ లేదని అక్కడి ప్రజలే చెబుతున్నారు. ఇరిగేషన్ మంత్రిగా అధికారం వెలగబెట్టిన అంబటి.. సత్తెనపల్లిలో కనీసం ఒక్క చెక్‌డ్యాం కట్టిన పాపాన పోలేదు. సత్తెనపల్లిలో అనారోగ్యానికి గురైన వడ్డెర కులానికి చెందిన యువకుడికి మంజూరైన రూ.5 లక్షల సీఎంఆర్‌ఎఫ్‌లో రూ.2.5 లక్షల వాటా అడిగిన నీచుడు అతను. లాటరీ పేరుతో తనకు ఓట్లేసిన ప్రజల నుంచి బలవంతంగా కోట్ల రూపాయలు వసూలు చేసిన ఘనుడు అంబటి. అంబటి దోపిడీని ప్రశ్నించినందుకు ఆర్యవైశ్యులపై దాడులు చేయించి బూతులు తిట్టించాడు. లాటరీ పేరుతో మోసం చేసినందుకు మంత్రిగా ఉన్నపుడే అంబటిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. నీచ రాజకీయాలు చేస్తూ కులాన్ని అడ్డుపెట్టుకోవడానికి జగన్ అండ్ కోకి సిగ్గనపించటంలేదా? నీచ రాజకీయాలు చేస్తున్న వైసీపీకి కులంగురించి మాట్లాడే అర్హత ఉందా? జగన్ నాడు పవన్ కళ్యాణ్, చిరంజీవిని తిట్టించినపుడు అంబటికి కులం గుర్తుకు రాలేదా? కాపులు తిరుగుబోతులు, తాగుబోతులు అని నాడు రాంబాబు తాను మాట్లాడిన మాటలు మర్చిపోయారా? తీవ్రవాదులకు కులం ఎలా వర్తించదో.. వైసీపీ అరాచకవాదులకు కులం వర్తించదు. వైసీపీ కులమే అరాచకం. సత్తెనపల్లిలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, కాపులు అన్ని వర్గాలను అంబటి రాంబాబు వేధించి, హింసించారు. జైలుదగ్గర అంబటి తీరు అల్లు అర్జున్ సైతం సిగ్గుపడేలా ఉంది. మహిళలపై మురికి వ్యాఖ్యలు చేసిన అంబటి రాంబాబును ఆయన కుటుంబ సభ్యులు వెనకేసుకురావటం సిగ్గుచేటు. అసెంబ్లీలో నారా భువనేశ్వరిని అవమానించినపుడే అంబటికి బుద్ధి చెప్పి ఉంటే నేడు ఈ పరిస్థితి వచ్చేదా? వైసీపీ నేతలకు దమ్ము, ధైర్యంవుంటే అభివృద్ధి, సంక్షేమంపై, కల్తీ నెయ్యి, యువతకు ఎవరేం చేశారో అన్న అంశంపై చర్చకు రావాలని పంచుమర్తి అనురాధ సవాల్ విసిరారు.

# టంగుటూరులో మూసీ పక్కన వంతెన

- ఎన్‌హెచ్ 16కి అనుసంధానిస్తూ సర్వీస్ రోడ్డు
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి మంత్రి స్వామి వినతి
- తగిన ఏర్పాట్లు చేయాలంటూ కేంద్రమంత్రి ఆదేశాలు
- నితిన్ గడ్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి స్వామి



ప్రకాశం/ తూర్పు నాయుడుపాలెం (చైతన్య రథం): ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం టంగుటూరు బాపూజీ కాలనీవద్ద మూసి నదీ పరివాహక ప్రాంతంలో (పెడస్ట్రెయిన్ అండర్ పాస్) వంతెన నిర్మాణం మరియు జాతీయ రహదారి 16కి అనుసంధానించేలా సర్వీసు రోడ్డు నిర్మాణానికి ఏర్పాట్లు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల మంత్రి నితిన్ గడ్కరి సంబంధిత అధికారులను ఆదేశించారు. టంగుటూరు బాపూజీ కాలనీ వద్ద మూసి నదీ పరివాహక ప్రాంతంలో (పెడస్ట్రెయిన్ అండర్ పాస్) వంతెన నిర్మాణం, జాతీయ రహదారి 16కి అనుసంధానించేలా సర్వీసు రోడ్డు నిర్మించాలని కోరుతూ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి 2025 అక్టోబరు 13న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికీ లేఖ రాశారు. దీనికి స్పందించిన నితిన్ గడ్కరీ వంతెన నిర్మాణం, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి స్థలం ఏర్పాట్లు పరిశీలించాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. ఈ విషయాన్ని నితిన్ గడ్కరీ లేఖ ద్వారా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి తెలిపారు. తమ వినతిపై వెంటనే స్పందించి వంతెన, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తున్న నితిన్ గడ్కరికీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆపరేటర్లే అంబాసిడర్లు

- పర్యాటక రంగాన్ని ప్రపంచానికి విస్తరించేది వాళ్లే
- పర్యాటక రంగానికి కూటమి పెద్ద పీట
- 18 నెలల్లో రూ.20,088 కోట్ల పెట్టుబడులు
- 1.22 లక్షల ఉద్యోగాల సృష్టి
- 'స్వర్ణాంధ్ర విజన్-2047' దిశగా పర్యాటక పరుగులు
- 'నేషనల్ ట్రావెల్ మార్ట్'.. ఏపీ కొత్త అధ్యయనానికి నాంది
- పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ ఉద్ఘాటన




విశాఖపట్నం (చైతన్య రథం): 'నేషనల్ ట్రావెల్ మార్ట్' కేవలం ఒక సమావేశం కాదు.. ఇది ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో ఒక సరికొత్త అధ్యయనానికి నాంది అని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా ఫిబ్రవరి 13, 14 తేదీల్లో విశాఖలో నిర్వహిస్తున్న మెగా టూరిజం మార్ట్‌లో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ యొక్క తీరప్రాంతం, గిరిజన ప్రాంతాలు, వారసత్వ ప్రదేశాలు, ఎకో-అడ్వెంచర్ టూరిజాన్ని ప్రదర్శించడం, దేశీయ పర్యాటకాన్ని పెంచడమే లక్ష్యంతో టూర్ ఆపరేటర్లు, హోటల్ గ్రూప్‌లు, ట్రావెల్ నిపుణులతో నిర్వహించిన సమావేశంలో పర్యాటక రంగం అభివృద్ధిలో టూర్ ఆపరేటర్ల ప్రాముఖ్యతను వివరిస్తూ 'టూర్ ఆపరేటర్లే మా బ్రాండ్ అంబాసిడర్లు' అన్న మంత్రి దుర్గేష్ వ్యాఖ్యలతో హర్షధ్వానాలు వెల్లువెత్తాయి.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కేవలం ఆధ్యాత్మిక వారసత్వానికే కాకుండా, పరివర్తన, ఆవిష్కరణలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తోందన్నారు. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య పుట్టిన నేలపట్ల రాష్ట్రం గర్వపడుతోందన్నారు. ఛత్తీస్‌గఢ్ సంస్కృతిని, రామాయణ కాలంనాటి దండకారణ్య విశేషాలను ప్రస్తావిస్తూ, పొరుగు రాష్ట్రాలతో సమన్వయానికి ప్రాధాన్యతనిచ్చారు. కేంద్రం సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. నూతన పర్యాటక పాలసీ 2024-29, పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా, సబ్సిడీలు, ఎస్సీ ఎస్టీ రీయింబర్స్‌మెంట్, స్టాంపు డ్యూటీ మినహాయింపులతో ఇన్వెస్టర్లకు పెద్దపీట వేస్తున్నామన్నారు. కేవలం 18 నెలల్లో రూ.20,088 కోట్ల విలువైన 117 ప్రాజెక్టులకు ఒప్పందాలు జరిగాయని, దీనిద్వారా 1,22,637 ఉద్యోగాల సృష్టికి మార్గం సుగమమైందని వెల్లడించారు. తద్వారా హోటల్స్, రిసార్ట్స్, థీమాటిక్ పార్క్‌లు తదితరాలు పెద్దఎత్తున ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకు వచ్చారన్నారు. కేవలం 'ఈజ్ ఆఫ్ డూయింగ్' మాత్రమే కాకుండా, 'స్పీడ్ ఆఫ్ డూయింగ్' ద్వారా సింగిల్ విండో విధానంలో అనుమతులు జారీ చేస్తున్నామని స్పష్టం చేశారు. సరళీకృత విధానాలు, సింగిల్ విండో క్లియరెన్స్, ఇన్వెస్టర్ ఫెసిలిటేషన్ సెల్స్, రియల్-టైమ్ ట్రాకింగ్, పారదర్శకమైన భూ కేటాయింపులు నిర్ణీత కాలపరిమితిలో అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు.

### టూర్ ఆపరేటర్లు.. మా స్టోరీ టెల్లర్స్: మంత్రి దుర్గేష్

ఆంధ్రప్రదేశ్ అందాలను దేశ విదేశాల పర్యాటకులకు పరిచయం చేసే కథకులు, ప్రచారకర్తలు, నిర్వాహకులు టూర్ ఆపరేటర్లేనని మంత్రి దుర్గేష్ కొనియాడారు. "ప్రభుత్వం పునాది వేస్తే, టూర్ ఆపరేటర్లు దానికి ప్రాణం పోస్తారు. మీరు కేవలం వ్యాపారవేత్తలు కాదు. మా రాష్ట్ర అందాలను ప్రపంచానికి వినిపించే స్టోరీ టెల్లర్స్" అని మంత్రి దుర్గేష్ కొనియాడారు. టూర్ ఆపరేటర్లే ప్రభుత్వానికి, మార్కెట్ డిమాండ్‌కు మధ్య వారధి అని, వారే మా అసలైన రాయబారులని పేర్కొన్నారు. ప్రభుత్వం కొత్త సర్క్యూట్‌లను, క్రూయిజ్‌లను లేదా హోమ్‌స్టే నమూనాలను ప్రవేశపెట్టినప్పుడు వాటిని మెరుగుపరిచి, ప్రమోట్ చేసినప్పుడే అవి విజయవంతమవుతాయన్నారు. ప్రభుత్వ విజన్‌ను పర్యాటక ప్యాకేజీలుగా, మధుర జ్ఞాపకాలుగా మార్చే శక్తి టూర్ ఆపరేట్లకు ఉందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు టూర్ ఆపరేటర్లు చేతులు కలిపినప్పుడే పర్యాటకం వర్ధిల్లుతుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పర్యాటక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించాలని కోరారు. తద్వారా ఇన్‌బౌండ్ టూరిజాన్ని పెంచాలని సూచించారు. సృజనాత్మకత, సంస్కృతి, సామాజిక ప్రభావాల అద్భుత కలయికతో టూర్ ఆపరేటర్లు, ఇన్వెస్టర్లు మరియు భాగస్వాములు అందరం కలిసి ఆంధ్రప్రదేశ్‌ను భారత్‌లోనే అత్యంత శక్తివంతమైన పర్యాటక కేంద్రంగా (భారతదేశపు ఎక్స్‌పీరియన్స్ క్యాపిటల్) తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు.

### భవిష్యత్తు ప్రణాళికలు:

విశాఖ నుండి అరకు వరకు త్వరలో కారవాన్ టూరిజం ప్రారంభిస్తామని, గ్రామీణ సంస్కృతిని పరిచయం చేసేలా హోమ్‌స్టేలు, బెడ్ అండ్ బ్రేక్ ఫాస్ట్ పాలసీ, టెంట్ సిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలో రాబోయే మైస్, ఫిల్మ్ టూరిజం పాలసీలు అసెట్-లైట్ మోడల్ పెట్టుబడులకు ఊతమిస్తాయని భావిస్తున్నామన్నారు. 2027 గోదావరి పుష్కరాల నాటికి కుంభమేళా తరహాలో టెంట్ సిటీలను సిద్ధం చేస్తామన్నారు. రాష్ట్రం కేవలం టెంపుల్ టూరిజానికే పరిమితం కాకుండా ఎకో, అడ్వెంచర్, క్రూయిజ్, రివర్, అగ్రి, హెరిటేజ్, మెడికల్ మరియు వెల్ నెస్ టూరిజంకు పెద్దపీట వేస్తోందని వివరించారు. మన రాష్ట్రం పర్యాటక రంగంలో ఒక 'స్టార్టప్' లాంటిది. ఇక్కడ వేగం, కొత్త ఆలోచనలు, అద్భుతమైన వృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.

### డిజిటల్ విప్లవం -పర్యాటక భాగస్వామ్యుల కోసం ఏపీటీప ప్రారంభం

పర్యాటక భాగస్వాముల కోసం ఆంధ్రప్రదేశ్ ట్రావెల్ పార్ట్‌నర్ రిజిస్ట్రేషన్ అనే డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. ఇది పారదర్శకతను పెంచడమే కాకుండా, పర్యాటక శాఖతో నేరుగా సమన్వయం, డేటా అనలిటిక్స్, అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ తరపున ప్రాతినిధ్యంవహించే అవకాశం ఉంటుందని ఆకాంక్షించారు. అలాగే 100కు పైగా 'అనుభవ కేంద్రాల' ద్వారా 20,000 మంది కళాకారులకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. 20 కొత్త ఎక్స్ పీరియన్స్ సెంటర్లను వృద్ధి చేస్తున్నామన్నారు.తద్వారా పర్యాటకులకు లీనమయ్యేలా, అత్యంత ప్రామాణికమైన, ప్రత్యక్ష సాంస్కృతిక అనుభూతులు అందిస్తామని పేర్కొన్నారు.

### స్వర్ణాంధ్ర విజన్-2047 దిశగా కృషి

తమ టూరిజం పాలసీ స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాన్ని చేరేలా రూపొందించామని మంత్రి దుర్గేష్ వివరించారు. పర్యాటక రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన చేయడం, ఎకానమీ పురోగతికి తోడ్పాటు అందించడమే తమ ధ్యేయమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు అన్నట్లు భవిష్యత్‌లో ఒకే ఒక ఇజం ఉంటుంది. అదే టూరిజం అని మంత్రి దుర్గేష్ ఉద్ఘాటించారు. దీంతో సభలో చప్పట్లు మారుమ్రోగాయి. పర్యాటక శాఖ ఉన్నతాధికారులు, అధికారులు ఇన్వెస్టర్లకు సరైన మార్గదర్శకత్వం అందిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పర్యాటక రంగానికి సంబంధించిన అన్ని అంశాలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచామన్నారు.

స్నేహపూర్వక పర్యాటక పాలసీ ద్వారా ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం ఇప్పుడే పుంజుకుంటోందన్నారు. ఈ ప్రయాణంలో టూర్ ఆపరేటర్లు భాగస్వాములు కావాలని కోరుతున్నానన్నారు. మన భాగస్వామ్యం ద్వారానే ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల అందాలను కూడా పర్యాటక మ్యాప్‌లోకి తీసుకురాగలమని భావిస్తున్నట్టు మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అరకు కాఫీని ప్రమోట్ చేస్తున్నామన్నారు. అరకు రుచిని చూడాలని కోరారు. పర్యాటకుడు ఒకరోజు పర్యాటక ప్రాంతానికి వస్తే కనీసం 3-5 రోజులు ఉండేలా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. భిన్నత్వంలో ఏకత్వం తమ అభిమతమన్నారు. ఏపీ కేవలం తాము మాత్రమే బాగుపడాలని కోరుకోవడం లేదని అందరూ బాగుపడాలని తమ ఉద్దేశమన్నారు.

ఆంధ్రప్రదేశ్ 'అసోసియేషన్ ఆఫ్ డొమెస్టిక్ టూర్ ఆపరేటర్స్ ఆఫ్ ఇండియా' నేషనల్ ట్రావెల్ మార్ట్ 2026 దేశీయ పర్యాటక రంగంలో ఒక నూతన మైలురాయి అని వక్తలు పేర్కొన్నారు. ఇది ఒక శక్తివంతమైన ఉత్ప్రేరకమని నిరూపించిందని తెలిపారు. ఈ మార్ట్‌లో దాదాపు 700 రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయని నిర్వాహకులు తెలిపారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి 500మందికి పైగా బయ్యర్లు, ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి 80మందికి పైగా సెల్లర్లు పాల్గొన్నారన్నారు. వేల సంఖ్యలో జరిగిన బి2బి సమావేశాల ద్వారా పర్యాటకరంగంలో అర్థవంతమైన వ్యాపార మార్పిడిలు, దీర్ఘకాలిక భాగస్వామ్యాలకు పునాది పడిందన్నారు. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, ఢిల్లీ, పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, బీహార్, జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్, అండమాన్, నికోబార్‌వంటి దాదాపు అన్ని రాష్ట్రాల నుండి ప్రతినిధులు హాజరై, దీనిని ఒక మినీ ఇండియా పండుగలా మార్చడం విశేషం. ఈ మార్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అధిక విలువ కలిగిన దేశీయ పర్యాటక గమ్యస్థానంగా రూపాంతరం చెందుతున్న తీరును ప్రపంచానికి చాటారు. ఆధ్యాత్మిక యాత్రలు, తీరప్రాంత పర్యాటకం, వారసత్వ సర్క్యూట్లు, గిరిజన పర్యాటకం, బౌద్ధ సర్క్యూట్, ఎకో-టూరిజం మరియు మైస్‌వంటి వర్ధమాన రంగాల సామర్థ్యాన్ని విజయవంతంగా ప్రదర్శించారు. ఈ మార్ట్ ద్వారా రాష్ట్ర పర్యాటక భాగస్వాములు మరియు జాతీయ టూర్ ఆపరేటర్ల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసింది. ఏపీ పర్యాటక రంగ విశేషాలను పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ ఆమ్రపాలి కాట వివరించారు. 3పీ మోడల్ పాలసీ, పార్ట్‌నర్ షిప్, ప్రాసెస్ అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని తెలిపారు. ఏపీ పర్యాటక కొత్త పాలసీ 2024-29 ద్వారా కొత్త ఒరవడికి నాంది పలికామన్నారు.

కార్యక్రమంలో చత్తీస్‌గఢ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నీలూశర్మ, ఏపీటీడీసీ ఛైర్మన్ నూకసాని బాలాజీ, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఏపీటీడీసీ ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట, చత్తీస్‌గఢ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ వివేక్ ఆచార్య, ఏపీటీడీసీ ఈడీ పద్మావతి, ఏపీటీఏ డిప్యూటీ సీఈవో శ్రీనివాస్, ఏడీటీవోఐ ప్రెసిడెంట్ వేద్‌ఖన్నా, విజయ్ మోహన్, స్వామినాయుడు, మహాపాత్ర, టూర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై బహుముఖ వ్యూహం

- సాంకేతికత సాయంతో నియంత్రణపై దృష్టి
- డిజిటల్ అరెస్టులపై ప్రత్యేక పోలీస్ నిఘా
- ప్రజల్లోనూ పూర్తిస్థాయి అవగాహన తెస్తున్నాం
- మండలిలో ప్రశ్నకు సమాధానమిచ్చిన హోంమంత్రి అనిత

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో సైబర్ నేరాల నియంత్రణకు సమగ్ర బహుముఖ వ్యూహం అమలు చేస్తున్నట్టు హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఒకపక్క సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూనే.. 1930 హెల్ప్ లైన్ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటున్నట్టు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలో ఏపీలో గత కొన్నేళ్లుగా సైబర్ నేరాలు పెరిగాయన్న ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ప్రశ్నకు హోంమంత్రి అనిత సమాధానమిచ్చారు. "ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై పోలీసులకు శిక్షణ ఇస్తున్నాం. మౌలిక సదుపాయాలు పటిష్టపర్చాం. సైబర్ మోసాల నివారణ కేంద్రాలను ఏర్పాటు చేశాం. గత రెండేళ్లుగా ప్రభుత్వం డిజిటల్ అరెస్టులు, సైబర్ నేరాల నియంత్రణకు విస్తృతమైన అవగాహన కార్యక్రమం నిర్వహించింది. జిల్లా పోలీసుల సమన్వయంతో సిఐడి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. డిజిటల్ అరెస్టులపై ప్రత్యేకంగా దృష్టి సారించాం. 2025నుండి అక్టోబర్ నెలలో సైబర్ భద్రత అవగాహన నెలగా పాటించడం జరుగుతుంది. 1596 అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశాం. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌లో సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అతి త్వరలోనే ఏర్పాటు చేస్తాం. సైబర్ నేరగాళ్లు ఎక్కడుంటారో తెలియదు, ఏం చేస్తారో తెలియదు. బాగా చదువుకున్న విద్యావంతులే సైబర్ నేరగాళ్ల వలలో పడుతున్నారు. డిజిటల్ అరెస్టులు పేరుతో సైబర్ నేరగాళ్లు భయపెడతారు. సీనియర్ సిటిజన్స్ ఎక్కువ బాధితులు అవుతున్నారు. డిజిటల్ అరెస్టులు చేయడానికి సైబర్ నేరగాళ్లు ప్రయత్నిస్తే వెంటనే 1930 నెంబర్‌కు ఫోన్ చేయండి. పోలీసులు అప్రమత్తమై మీవద్దకే వస్తారు. ఒక్కసారి క్లిక్ చేసేటప్పుడు ఆలోచన చేయండి. ఉద్యోగాలు పేరుతో ఎర వేస్తున్నారు. సైబర్ నేరాలపట్ల ప్రజల్లోనూ అవగాహన ఉండాలి. సోషల్ మీడియా వ్యసనం కూడా పిల్లల్లో ఎక్కువవుతుంది. పాఠశాలలు, కళాశాలల్లో సైబర్ నేరాలపై అవగాహన ఏర్పాటు చేశాం. విద్యార్థులకు సైబర్ నేరాలపై కౌన్సిలింగ్ ఏర్పాటు చేస్తున్నాము. సోషల్ మీడియాపై ప్రత్యేకంగా ఒక జీవో కూడా తీసుకురావడం జరిగింది. మంత్రులు బృందంతో ఒక సబ్ కమిటీ ఏర్పాటు చేశాం. ఆ సబ్ కమిటీ ఇప్పటికి రెండు సమావేశాలు నిర్వహించింది.



సోషల్ మీడియా ప్రభావం కంట్రోల్ చేయడానికి తీసుకోవాల్సిన నిర్ణయాలపై చర్చించాం" అని హోంమంత్రి అనిత మండలిలో సభ్యురాలి ప్రశ్నకు సమాధానమిచ్చారు.

# ఇండాపూర్‌తో సంబంధం లేదు

- మేమెప్పుడూ టీటీడీకి నెయ్యి సరఫరా చేయలేదు
- సంస్థపై ఆరోపణలు అసత్యం.. నిరాధారం
- ప్రతిష్టకు భంగం కలిగించే అసత్య కథనాలే
- తప్పుడు ఆరోపణలను ఖండించిన హెరిటేజ్ ఫుడ్స్

అమరావతి (చైతన్యరథం): మహారాష్ట్రకు చెందిన స్వతంత్ర ప్రయివేట్ డెయిరీ సంస్థ ఇండాపూర్‌తో ప్రతిష్ఠాత్మక హెరిటేజ్ ఫుడ్స్ సంస్థకు ఎలాంటి యాజమాన్యపరమైన సంబంధం లేదని హెరిటేజ్ ఫుడ్స్ స్పష్టం చేసింది. సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీస్తూ కొన్ని విషపత్రికలలో వచ్చిన తప్పుడు కథనాలను నిర్ద్వంద్వంగా ఖండించిన హెరిటేజ్ ఫుడ్స్.. ఈమేరకు శుక్రవారం ఒక ప్రకటనను విడుదల చేసింది. "హెరిటేజ్ ఫుడ్స్ ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరాలో ఎలాంటి పాత్రా పోషించలేదు" అని స్పష్టం చేసింది. "హెరిటేజ్ ఫుడ్స్ ఈ సందర్భంగా ఒక విషయం స్పష్టంగా తెలియజేస్తోంది. ఇండాపూర్ డెయిరీ అనేది హెరిటేజ్ ఫుడ్స్‌కు చెందిన యూనిట్ కాదు. ఇండాపూర్ డెయిరీ మహారాష్ట్రలో ఉన్న ఒక స్వతంత్ర ప్రయివేట్ డెయిరీ సంస్థ మాత్రమే. హెరిటేజ్ ఫుడ్స్‌తో దానికి యాజమాన్యపరమైన సంబంధం లేదు. హెరిటేజ్ ఫుడ్స్, దేశంలోని అనేక డెయిరీ సంస్థల మాదిరిగానే, అవసరమైన కొన్ని డెయిరీ పదార్థాలను, ఉత్పత్తులను మాత్రమే ఇండాపూర్ డెయిరీవంటి సంస్థల నుంచి కొనుగోలు చేస్తుంది. అలాగే చీజ్, యుహెచ్‌టి పాలు, ఎస్ఎంపి, పన్నీర్‌వంటి కొన్ని ఉత్పత్తుల కోసం కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ మాత్రమే జరుగుతుంది. ముఖ్యమైన విషయం ఏమిటంటే.. హెరిటేజ్ ఫుడ్స్ ఇండాపూర్ డెయిరీతోగానీ, ఇతర ఏ సంస్థతోగానీ




నెయ్యి తయారీ లేదా సరఫరా కోసం ఎప్పుడూ ఒప్పందం చేసుకోలేదు. హెరిటేజ్ ఫుడ్స్ ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగాగానీ తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యి సరఫరాలో ఎలాంటి పాత్రా పోషించలేదు. హెరిటేజ్ ఫుడ్స్ ఇండాపూర్ డెయిరీనుంచి కొనుగోలు చేసే సంస్థ మాత్రమే. ఇండాపూర్‌కు ఉత్పత్తులు అమ్మే సంస్థ కాదు. అందువల్ల, ఇండాపూర్ డెయిరీ ద్వారా టీటీడీకి నెయ్యి సరఫరా జరిగిందని, దానితో హెరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధం ఉందని వస్తోన్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలూ లేవు. అలాంటి ఆరోపణలు పూర్తిగా అసత్యం, నిరాధారం, తప్పుదోవ పట్టించేవే. హెరిటేజ్ ఫుడ్స్ ఎల్లప్పుడూ తన ఉత్పత్తులు, కార్యకలాపాల్లో నాణ్యత, పారదర్శకత, నైతిక విలువలకు కట్టుబడి ఉంటుంది. తప్పుడు ప్రచారాల ద్వారా సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి చేసే ప్రయత్నాలను హెరిటేజ్ ఫుడ్స్ తీవ్రంగా ఖండిస్తోంది" అని ఆ ప్రకటనలో పేర్కొంది.

# వైసీపీ.. మర్చంట్ ఆఫ్ డెత్

- శవరాజకీయాలతో జగన్ పార్టీకి కొత్త చరిత్ర
- రాష్ట్రాభివృద్ధి కూడదన్నదే వైసీపీ విధానం
- తల్లిదండ్రులను దూషిస్తే.. కఠిన శిక్షలు పడేలా చట్టసవరణ
- అసెంబ్లీలో వైసీపీపై ధ్వజమెత్తిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి

అమరావతి (చైతన్య రథం): వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డికి ఆత్మగౌరవమన్నదే ఉంటే.. లిక్కర్ స్కామ్‌లో సుప్రీం కోర్టు సీజే బెంచ్ వ్యాఖ్యల తర్వాత తక్షణమే రాజకీయాలనుంచి వైదొలగాలని అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్వరంతో వ్యాఖ్యానించారు. వైసీపీని.. మర్చంట్ ఆఫ్ డెత్‌గా అభివర్ణిస్తూ.. శవరాజకీయాలతో జగన్ పార్టీ కొత్త చరిత్ర సృష్టిస్తోందని ధ్వజమెత్తారు. గవర్నర్ ప్రసంగం సాగే సమయంలో వైసీపీ సభ్యుల తీరు దురదృష్టకరమంటూ.. గవర్నర్ ప్రసంగం రాష్ట్రంలో కూటమి పాలన, సీఎం చంద్రబాబు పనితీరుకు అద్దం పట్టిందన్నారు. ఓవైపు గవర్నర్ ప్రసంగం కొనసాగుతుండగా, మరోవైపు ఓ పార్టీ సభ్యులు బయటకెళ్లి మీడియాతో మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం జరిగేటప్పుడు సభలో గొడవ చేసి, కేకలు పెట్టి, కాగితాలు చింపి పైనవేసి అసభ్యంగా ప్రవర్తించారు. అధికారంలో ఉన్నప్పుడేమో గవర్నర్ పేరుతో అప్పులు చేసిన పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు. "సాధారణంగా గవర్నర్ పేరుతో గెజిట్ నోటిఫికేషన్లు ఇవ్వడం చూస్తుంటాం. సావరీన్ పవర్ వినియోగించి గవర్నర్ పేరుమీద అప్పు తెచ్చారు. అదే గవర్నర్‌ను ఈ రోజు గౌరవించడం తెలియని పరిస్థితిని చూస్తున్నాం. అధికారంలో ఉన్నప్పుడు పాలన ఎలా చేయకూడదో అలా చేశారు. ఇప్పుడు అధికారం



కోల్పోయినప్పుడు ఏవిధంగా వ్యవహరించకూడదో అలా వ్యవహరిస్తున్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో వ్యవస్థల్ని సర్వనాశనం చేసిన పరిస్థితిని చూశామని సోమిరెడ్డి ఆగ్రహించారు. "కూటమి ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయి. అది వైసీపీ నేతలకు ఇష్టం లేదు. రాజధానిలో పెట్టుబడులు పెట్టే కాంట్రాక్టర్లను సైతం బెదిరిస్తున్నారు. కంపెనీలకు భూములిస్తే న్యాయస్థానాల్లో కేసులు వేస్తున్నారు. కొత్త కంపెనీలు రాకూడదంట. ఏదైనా కంపెనీలకు ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వకూడదంట. 2007లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం 100కి పైగా కంపెనీలకు భారీగా ప్రోత్సాహకాలిచ్చింది. హైదరాబాద్‌లో విప్రో కంపెనీకి 101 ఎకరాలు ఇచ్చారు. ఆనాటి ధర రూ.428 కోట్లు అయితే రూ.40 కోట్లకే అప్పగించారు. అఫ్గానిస్తాన్ ఫౌండేషన్‌కు రూ.450 కోట్ల విలువైన 100 ఎకరాలను ఉచితంగా ఇచ్చేశారు. విశాఖలో బ్రాండెక్స్ కంపెనీకి రూ.3600 కోట్ల విలువైన 1000 ఎకరాల భూమిని ఎకరాకు రూపాయి లీజుకింద కేటాయించారు. ఘట్‌కేసర్‌లో ఇన్ఫోసిస్ కంపెనీకి రూ.1225 కోట్ల విలువైన 447 ఎకరాల భూమిని రూ.54 కోట్లకు ఇచ్చారు. పెట్టుబడులు, పరిశ్రమలను ప్రోత్సహించేందుకు గతంలో తీసుకున్న నిర్ణయాలు ఎన్నో చూశాం. అలా కాకుండా రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదు, సంక్షేమ కార్యక్రమాలు జరగకూడదు, అభివృద్ధి ఆగిపోవాలని కోరుకునే రాజకీయ పార్టీని గతంలో ఎప్పుడూ చూడలేదు. జగన్‌కు విధ్వంసం ఇష్టం. శవరాజకీయాలు మరీ ఇష్టం" అని సోమిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "తల్లిదండ్రులను దూషించినోళ్లను కనీసం మందలించకుండా.. భుజం తట్టి ప్రోత్సహించే నాయకుడు జగన్‌రెడ్డి తప్ప మరొకరు లేరు. ఎవరైనా సరే తల్లిదండ్రులను కించపరిచేలా మాట్లాడితే రాజకీయాలాలకు అతీతంగా శిక్షించేందుకు ప్రత్యేక చట్టం తేవాల్సిన అవసరం ఉంది. దేవుళ్లలాంటి తల్లిదండ్రులను దూషించే వారికి నాన్ బెయిలబుల్ సెక్షన్లు వర్తించేలా చట్టంలో మార్పులు తేవాలి. రోడ్లపై తిరిగేవారు నోటికొచ్చినట్టు మాట్లాడుతుండటం చూస్తుంటాం.. చట్టసభల్లో సభ్యులుగా వ్యవహరించి, మంత్రులుగా వెలగబెట్టిన వాళ్లు కూడా దుర్భాగ్యంగా మాట్లాడటం దురదృష్టకరం. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా అనేక చట్టాలు తెస్తున్న సందర్భంలో.. ఇలాంటి వారికోసం ప్రత్యేక చట్టాలు అవసరమని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు.

"కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జీఎస్‌డీపీ పెరిగిన విషయం స్పష్టంగా తెలుస్తోంది. రూ.15.91 లక్షల కోట్లనుంచి రూ.17.62 లక్షల కోట్లకు పెరిగింది. 10.75 శాతం వద్ధి రేటు నమోదైంది. పర్ క్యాపిటల్ ఇన్ కమ్ రూ.2.66 లక్షలనుంచి రూ.2.95 లక్షలకు పెరిగింది. వ్యవసాయ అనుబంధ రంగాల వద్ధి రేటు 7.83 శాతం, ఇండస్ట్రియల్ సెక్టార్ 9.53 శాతం, సర్వీసెస్ సెక్టార్ 12.94 శాతానికి పెరగడం చూస్తున్నాం. పరిశ్రమలు, పెట్టుబడులు తేవడంలో సీఎం చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ ఎంతో కష్టపడుతున్నారు" అని సోమిరెడ్డి అన్నారు. "మొన్న దావోస్ పర్యటనలో లోకేష్ 45 కీలక సమావేశాల్లో పాల్గొని ప్రపంచ ప్రఖ్యాత సంస్థలు ఆర్ఎంజెడ్, బ్లాక్ స్టోన్, జెరావంటి కంపెనీలతో ఇంటరాక్టయ్యారు. ఎవరూ ఊహించనివిధంగా దేశంలోని తొలిసారిగా మన రాష్ట్రంలోని విశాఖకు గూగుల్ డేటా సెంటర్ తెచ్చారు. 15 బిలియన్ డాలర్లు, రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడి తెచ్చారు. అమరావతిలో నేషనల్ క్వాంటమ్ మిషన్... ఇవన్నీ మనకు గర్వకారణం. అధికారంలో ఉన్నప్పుడు పరిశ్రమలను తరిమేసి దుర్మార్గాలకు పాల్పడిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. వైసీపీ పాలనలో అమ్మఒడితో కుటుంబంలో ఒక బిడ్డ చదువుకే సాయం అందించారు. కూటమి ప్రభుత్వ పాలనలో తల్లికి వందనం పథకంతో ఒక ఇంట్లో ఎంతమంది బిడ్డలుంటే అంతమందికీ లబ్ధి చేకూరుస్తున్నాం. తల్లికి వందనం పథకంతో ఊహించని మార్పులు వస్తున్నాయి. సర్వేపల్లి నియోజకవర్గంలో 50 వేలమందికి పైగా గిరిజన జనాభా ఉన్నారు. ఆ గిరిజనుల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉంటుంది. బిడ్డలు బడికిపోరు. గత ప్రభుత్వంలో ఒక బిడ్డకు అమ్మఒడితో ఇస్తే ఒక్కరిని మాత్రమే స్కూలుకు పంపించేవాళ్లు. ఇప్పుడు తల్లికి వందనం పథకంతో ముగ్గురు, నలుగురు బిడ్డలను కూడా స్కూలుకు పంపుతుండటం సంతోషదాయకం" అని ఎమ్మెల్యే సోమిరెడ్డి స్పష్టం చేశారు. చివరిగా.. జన్మనిచ్చిన తల్లిదండ్రులను దూషించే వారిని కఠినంగా శిక్షించేలా చట్టసవరణ చేయాలని అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరుతున్నానని సోమిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

చైతన్యరథం

## కూటమి పాలనలో

# వైభవంగా శివరాత్రి

- హిందూ ధర్మానికి అనుగుణంగా నిర్వహణ
- దేవాదాయ మంత్రి ఆనం స్పష్టీకరణ
- డిప్యూటీ సీఎం చేతుల మీదుగా గిరి ప్రదక్షిణ మార్గ్‌కు శంకుస్థాపన



అమరావతి (చైతన్య రథం): హిందూధర్మం, సనాతన సంప్రదాయాన్ని పరిరక్షించే కూటమి పాలనలో శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తి క్షేత్రం గిరి ప్రదక్షణ మార్గాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. కార్యక్రమంలో దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. 42 ఆలయాలను గుర్తించి మహా శివరాత్రి పర్వదినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మహా శివరాత్రిని హిందూ ధర్మానికి, సనాతన ఆచారాలకు అనుగుణంగా జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గం ప్రారంభించడం ఆనందం కలిగించిందని పేర్కొన్నారు. హిందూ ధార్మిక సంస్థలు, సనాతన ధర్మ పరిరక్షణలో అందరికంటే ఒక అడుగు ముందుండే వ్యక్తి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని ప్రశంసించారు. పవన్ ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభసూచకంగా ఉందన్నారు. కైలాసగిరి ప్రదక్షణ చేసే భక్తుల కోసం మార్గాన్ని ఏర్పాటు చేశామని, రెండు విభాగాలుగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కూటమి ప్రభుత్వంలో దూప దీప నైవేద్యం స్కీం కింద 5,821 ఆలయాలకు నెలకి రూ.10 వేల చొప్పున అందిస్తున్నామన్నారు. 2027 పుష్కరాల సందర్భంగా పురాతన ఆలయాల పరిరక్షణకు చర్యలు తీసుకున్నామని, 495 ఆలయాల పునర్నిర్మాణ కార్యక్రమానికి రూ.608 కోట్లు వెచ్చించి పనులు చేపట్టామన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో, వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవాణి ఆలయాల పేరిట టీటీడీ ఆర్థిక సహకారంతో 5 వేల ఆలయాలకి రూ.750 కోట్లు కేటాయించి చిన్న చిన్న ఆలయాలు నిర్మిస్తున్నామన్నారు. ఇప్పటికి 697 ఆలయాలకు, 113.25 కోట్ల నిధులు మంజూరు చేస్తూ అనుమతులిచ్చామని వివరించారు. 1516 ఆలయాలకు పాలకవర్గాలు నియమించాల్సి ఉంటే, 1,002 ఆలయాలకు నియమించామని, మిగిలినవీ త్వరలో చేపడతామన్నారు. గోదావరి పుష్కరాల పేరిట 31 ప్రధాన ఆలయాలను రూ.37 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామని, ఆంధ్రప్రదేశ్‌ను ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి ఆనం వివరించారు.

## హనుమంత వాహనంపై అనుగ్రహించిన కోదండ రాముడు



తిరుపతి (చైతన్య రథం): శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం శ్రీనివాసుడు శ్రీ కోదండ రాముడి అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 8నుండి 9 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తించగా.. మంగళవాయిద్యాల నడుమ స్వామి ఉత్సవం కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామిని దర్శించుకున్నారు.

మధ్యాహ్నం 2నుండి 3 గంటల వరకు శ్రీవారి కల్యాణమండపంలో వసంతోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 4నుండి 5 గంటల వరకు స్వర్ణ రథోత్సవము వైభవంగా సాగింది. రాత్రి 8నుండి 9 గంటల వరకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణభట్టర్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హెరిటేజ్‌మీద ఆరోపణలు దుర్మార్గం



- వైసీపీ కుట్ర రాజకీయాలను మానుకోవాలి
- కట్టుకథల ప్రచురణ సాక్షి విజ్ఞతకే వదిలేస్తున్నాం
- మీ షెల్ కంపెనీల బాగోతం ప్రపంచం మొత్తానికి తెలుసు
- స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు ఆగ్రహం
- హెరిటేజ్ అంటే.. ప్రజల నమ్మకానికి నిలువుటద్దమని వ్యాఖ్య

మంగళగిరి (చైతన్య రథం): హెరిటేజ్ ఫుడ్స్‌పై వైసీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అబద్ధాలు, కల్పిత కథలతో కూడినవేనని స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ పి కుటుంబరావు ఖండించారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఒక పత్రికలో ప్రచురించిన కథనం పూర్తిగా ఫిక్షన్ రైటింగ్ తప్ప వాస్తవాలు లేవన్నారు. ప్రజలు చదివేది నిజమా కాదా అన్న కనీస బాధ్యత లేకుండా వార్తలు వండివార్చడం బాధాకరమన్నారు. "హెరిటేజ్ సంస్థ తన చరిత్రలో ఎప్పుడూ ఏ ప్రభుత్వానికీ, ఏ దేవాలయానికీ లేదా ఏ ఇతర కంపెనీకి నెయ్యిని సరఫరా చేయలేదు. హెరిటేజ్ కేవలం తన సొంత బ్రాండ్‌తో నేరుగా మార్కెట్లో వినియోగదారులకు మాత్రమే నెయ్యిని అమ్ముతుంది. లేని సరఫరాని ఉన్నట్టుగా చూపించడం సాక్షి పత్రిక విజ్ఞతకే వదిలేస్తున్నాం.

హెరిటేజ్ వెబ్‌సైట్ నుంచి ఒక ఫోటోను తీసుకుని, అందులో ఒక కాలమ్‌ను ఉద్దేశపూర్వకంగా తొలగించి సాక్షి కుట్ర కథనాన్ని ప్రచురించింది. ఇందాపూర్ డైరీ అనేది హెరిటేజ్ సంస్థకు కేవలం ఒక 'కో-మాన్యుఫ్యాక్చరింగ్' లొకేషన్ మాత్రమే. అక్కడ కేవలం స్కిమ్డ్ మిల్క్ పౌడర్, చీజ్, పన్నీర్‌వంటివి మాత్రమే తయారవుతాయి. అక్కడ నెయ్యి తయారీ అసలు జరగదు. ఈ నిజాన్ని దాచిపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారు. హెరిటేజ్‌కు 22 యూనిట్లు ఉన్నాయని సాక్షి రాసింది. కానీ వాస్తవానికి ఉన్నవి 15 సొంత యూనిట్లు మాత్రమే. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, హర్యానా, మహారాష్ట్ర, తమిళనాడులో విస్తరించి ఉన్నాయి. వీటి వివరాలన్నీ సంస్థ వెబ్‌సైట్‌లో అత్యంత పారదర్శకంగా ఉన్నాయి. ఇందాపూర్ డైరీ (సోనాయ) అనేది దేశంలోనే అతిపెద్ద డైరీలలో ఒకటి. ఆసియాలోనే అతిపెద్ద స్ప్రే డ్రయర్ ప్లాంట్ వీరి సొంతం. బ్రిటానియా, హిందుస్థాన్ యూనిలివర్, పతంజలివంటి అంతర్జాతీయ కంపెనీలే వీరి కస్టమర్లు. ఇలాంటి దిగ్గజ సంస్థను తక్కువ చేసి చూపుతూ సిండికేట్ ఆరోపణలు చేయడం హాస్యాస్పదం" అన్నారు.

### నెయ్యి ధరల విశ్లేషణ

"ద్రవ్యోల్బణం కారణంగా దేశవ్యాప్తంగా నెయ్యి ధరలు పెరిగాయనే కనీస జ్ఞానం సాక్షి పత్రికకు లేదు. 2014-19 మధ్య మార్కెట్ ధర రూ260 - రూ.400 లోపు ఉంది. 2020-22 మధ్య ధర రూ.600 -రూ.650కి పెరిగింది. 2026 (ప్రస్తుతం) రూ.600 నుండి రూ.750 వరకూ ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గణాంకాల ప్రకారమే ధరలు పెరుగుతుంటే, అప్పట్లో తక్కువ ధరకు ఇచ్చిన పాత రేట్లను ఇప్పుడు ఎక్కువ ధరకు కోట్ చేస్తున్నారని చెప్పడం కేవలం రాజకీయ కుట్ర. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 2020-22 మధ్య కాలంలో దేశంలో నెయ్యి ధర రూ.600 నుండి రూ.650 మధ్య ఉంది. కానీ కొన్ని సంస్థలు (ఏఆర్ డైరీ వంటివి) కేవలం రూ.360కే టీటీడీకి సరఫరా చేశాయంటే, అది ఎంత నాణ్యత లేని 'సింతటిక్ నెయ్యి' అయి ఉంటుందో ప్రజలే ఆలోచించాలి. తక్కువ ధరకే ఇస్తున్నారంటే అది గొప్పతనం కాదు. భక్తుల నమ్మకంతో ఆడుకోవడమే. 10 ఏళ్ల క్రితం రూ.300 ఉన్న వస్తువు ఈరోజు కూడా అదే ధరకు ఎలా వస్తుంది? పదేళ్లలో టూత్ బ్రష్‌నుంచి వాడే సబ్బు వరకు అన్నిటి ధరలు పెరిగాయి. నెయ్యి ధర కూడా 2026 నాటికి రూ.750కి చేరింది. ఇందాపూర్ డైరీ అప్పట్లో రూ.300కి ఇచ్చి, ఇప్పుడు రూ.658 కోట్ చేసిందంటే అది పెరిగిన ఉత్పత్తి ఖర్చుల వల్లే. దీనిని దోపిడీగా చిత్రీకరించడం అజ్ఞానమే" అని వైసీపీ కుట్ర కథనాలపై కుటుంబరావు దుమ్మెత్తిపోశారు.

"సాక్షి యజమాని జగన్ మోహన్‌రెడ్డి సొంత సంస్థ భారతీ సిమెంట్ 2014లో బస్తా రూ.250కి అమ్మితే, ఈరోజు రూ.430కి ఎందుకు అమ్ముతున్నారు? మీ ఖర్చులు పెరిగినప్పుడు రేటు పెంచడం తప్పు కానప్పుడు, డైరీ రంగంలో రేట్లు పెరగడం తప్పు ఎలా అవుతుంది? హెరిటేజ్ సంస్థకు టీటీడీకి నెయ్యి సరఫరా చేసే అలవాటే లేదు. అలాంటప్పుడు సిండికేట్ ఎందుకు ఫామ్ చేస్తుంది? నిజానికి 2019-24 మధ్య సిమెంట్ ధరలను కార్టెల్‌గా మార్చి దోచుకున్నది ఎవరో అందరికీ తెలుసు. నష్టాల్లో ఉన్న సాక్షి పత్రికకు ప్రభుత్వ ప్రకటనల ద్వారా ప్రజా ధనాన్ని మళ్లించి రూ.600 కోట్లకుపైగా ఎలా దోచుకున్నారో బ్యాలెన్స్ షీట్లు చూస్తే అర్థమవుతుంది. దేశంలో సాక్షికంటే 5 రెట్లు పెద్దవైన దైనిక్ జాగరణ్, దైనిక్ భాస్కర్ వంటి పత్రికల మార్కెట్ క్యాప్ రూ.1500 కోట్లే ఉంటే, 2008లోనే సాక్షికి రూ.3500 కోట్ల వాల్యుయేషన్ ఎలా వచ్చింది? ఇది క్విడ్ ప్రో కో కాదా? మనీ లాండరింగ్, షెల్ కంపెనీల ద్వారా వ్యాపారాలు చేసేవారికి, నిజాయితీగా వ్యాపారం చేసే హెరిటేజ్ వంటి లిస్టెడ్ కంపెనీల విలువ తెలియదు. సాక్షి ఓనర్ పార్టీలోనే డైరీ వ్యాపారం చేసే నాయకులు బొల్లా బ్రహ్మనాయుడు వంటివారున్నారు. గతంలో తిరుమల డైరీని మల్టీనేషనల్ కంపెనీకి అమ్మేసి, ఇప్పుడు 'వల్లభ' పేరుతో వ్యాపారం చేస్తున్నారు. ఈరోజు మార్కెట్‌లో తిరుమల, వల్లభ నెయ్యి ధరలు లీటరుకు రూ.600 నుండి రూ.675 వరకు ఉన్నాయి. మీ నాయకుల కంపెనీలే ఈ రేట్లకు అమ్ముతుంటే, హెరిటేజ్‌పై అవాస్తవాలు ప్రచురించడం మీ ద్వంద్వ నీతికి నిదర్శనం కాదా?" అని కుటుంబరావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

"హెరిటేజ్ అంటే కేవలం ఒక వ్యాపార సంస్థ కాదు. అది నమ్మకానికి నిలువుటద్దం. ఇటీవల భువనేశ్వరికి ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ నుండి 'గోల్డెన్ పీకాక్' అవార్డు లభించింది. ఒక దక్షిణ భారత పారిశ్రామికవేత్తకు ఇలాంటి అత్యున్నత పురస్కారం రావడం గర్వకారణం. ఇది ఒక లిస్టెడ్ కంపెనీ. ప్రభుత్వానికి సకాలంలో పన్నులు కట్టడంలోనూ, బ్యాంకుల అప్పులు తీర్చడంలోనూ ఈ సంస్థకు క్లీన్ రికార్డ్ ఉంది. పాలుపోసే వేలాదిమంది రైతులకు ఒక్క రూపాయి కూడా బాకీ పడకుండా 'జీరో డ్యూస్' మెయింటైన్ చేస్తున్న ఏకైక సంస్థ హెరిటేజ్. గత 20 ఏళ్లుగా ఈ సంస్థలో పెట్టుబడి పెట్టిన వారికి ఏడాదికి సగటున 20-25శాతం లాభం అందించిన చరిత్ర దీనిది. 2008లో కేవలం రూ.500 కోట్ల విలువలేని కంపెనీకి రూ.3500 కోట్ల వాల్యుయేషన్ కట్టి క్విడ్ ప్రో కో ద్వారా నిధులు రాబట్టింది నిజం కాదా? గత ఐదేళ్లలో వందల కోట్ల ప్రభుత్వ ప్రకటనల ద్వారా సాక్షిని ఎలా పోషించారో అందరికీ తెలుసు. అధికారం పోగానే మీ బ్యాలెన్స్ షీట్లలో కోట్ల నష్టాలు ఎలా వస్తున్నాయి? మనీ లాండరింగ్, షెల్ కంపెనీల ఆరోపణలతో కోర్టుల చుట్టూ తిరుగుతున్న వారు.. నీతిగా వ్యాపారం చేసేవారిని విమర్శించడం హాస్యాస్పదం. అవాస్తవాలు రాస్తూ ఇప్పటికే పరువు నష్టం కేసుల్లో ఇరుక్కున్న సాక్షి యాజమాన్యానికి ఇదే హెచ్చరిక. మీ అలమారాలో ఉన్న అస్థిపంజరాలు ఒక్కొక్కటిగా బయటకు వచ్చే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. జైలు గడపకు మీరు ఎంతో దూరంలో లేరు" అని తీవ్ర స్వరంతో హెచ్చరించారు. అబద్ధపు రాతలు రాసే పత్రికలను నమ్మొద్దని, వాస్తవాలను ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, ఇలాంటి దిగజారుడు కథనాలను పూర్తిగా విస్మరించాలని కుటుంబరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## 'నాట్స్' ఆధ్వర్యంలో ఫిలడెల్ఫియాలో అంబరాన్నంటిన

# బాలల సంబరాలు

ఫిలడెల్ఫియా: అమెరికాలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసేలా ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ ప్రతిఏటా బాలల సంబరాలు నిర్వహిస్తోంది. ఈ క్రమంలోనే నాట్స్ ఫిలడెల్ఫియాలో బాలల సంబరాలను ఘనంగా నిర్వహించింది. ఇది కేవలం ఒక వేడుకలా కాకుండా, రాబోయే తరాలకు మన భాషను, సంప్రదాయాలను




వారసత్వంగా అందించే ఒక గొప్ప సంకల్పంగా జరిగింది. చిన్నారుల్లో దాగి ఉన్న అసాధారణ ప్రతిభ ప్రదర్శనకు ఈ వేదిక ప్రాణం పోసింది. గణితం, తెలుగు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ బాలల సంబరాలను వెనుక ఫిలడెల్ఫియా నాట్స్ నాయకత్వ బృందం అకుంఠిత దీక్ష దాగి ఉంది. ప్రతి చిన్న అంశాన్నీ క్షుణ్ణంగా పర్యవేక్షించి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. తెలుగు అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ డెలావేర్ వ్యాలీ టీఏడీడీవీ ప్రతినిధులు సైతం ఈ వేడుకలో పాలుపంచుకున్నారు. ముఖ్యంగా శ్రీధర్-సుధ అప్పసాని, హరినాథ్-రాధిక బుంగటావుల, వెంకట్-సుజనా శాఖమూరి, భువన్-కామేశ్వరీ పక్కేర్కర్ అందించిన ఆర్థిక సహకారం ఈ కార్యక్రమానికి వెన్నెముకలా నిలిచింది. ఈ సంబరాల నిర్వహణలో వాలంటీర్ల కృషి వెలకట్టలేనిది. ఆడియో, లైటింగ్ బాధ్యతలు చేపట్టిన రమణ రాకోతు, సురేంద్ర కోరిటల నుంచి మొదలుకొని, వేదిక సమన్వయంలో కీలక పాత్ర పోషించిన రవి ఇంద్రకంటి, వెంకట్ నాగరాజన్ వరకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేశారు. రామ్ రేవల్, అభినవ్ మేడి, రామకృష్ణ గొర్రెపాటి, అప్పారావు మల్లిపూడి, రామ కొమ్మనబోయిన, చైతన్య పెద్దు, శ్వేత కొమ్మోజి, అక్షయ పుల్యాపుడి, రామ్‌మోహన్ తాళ్లూరి, హరీష్ అన్నబత్తిన, సురేష్ బోందుగుల, విశ్వనాథ్ కోగంటి, న్యాయనిర్ణేతలుగా అన్నపూర్ణ చాగంటి, శ్రీనివాస్ చాగంటి, నాట్స్ బోర్డ్ డైరెక్టర్ బిందు యలమంచిలి, సెక్రటరీ (మీడియా), మురళీకృష్ణ మేడిచెర్ల వేడుక విజయవంతానికి కృషి చేశారు. ఫిలడెల్ఫియా నాట్స్ బృందాన్ని నాట్స్ చైర్మన్ కిషోర్ కంచర్ల, అధ్యక్షుడు శ్రీహరి మందడిలు అభినందించారు.











# పోటాపోటీగా...

## గ్రేటర్ అట్లాంటా తెలుగు సంఘం ఆధ్వర్యంలో పికిల్‌బాల్ టోర్నమెంట్

- క్రీడాస్ఫూర్తి చాటిన క్రీడాకారులు
- విజేతలకు ట్రోఫీలు, బహుమతుల ప్రదానం

దులూత్, జార్జియా: గ్రేటర్ అట్లాంటా తెలుగు సంఘం ఆధ్వర్యంలో దులూత్‌లోని అట్లాంటా బ్యాడ్మింటన్ క్లబ్‌లో పికిల్‌బాల్ టోర్నమెంట్ విజయవంతంగా జరిగింది. మెన్స్ సింగిల్స్, మెన్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్, ఉమెన్స్ డబుల్స్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో వంద మందికి పైగా క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రేటర్ అట్లాంటా తెలుగు సంఘం చైర్మన్ సాయి గొర్రెపాటి, చీఫ్ కో-ఆర్డినేటర్ సుబ్బారెడ్డి కలకోటి, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు ఉదయం 8:30 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు టోర్నమెంట్‌ను సమర్ధవంతంగా నిర్వహించారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో అద్భుతమైన ప్రతిభ చాటారు. ప్రతి విభాగంలోనూ విన్నర్స్‌కు, రన్నర్స్‌కు ట్రోఫీలు, బహుమతులు అందజేశారు. 2026లో గాటా నిర్వహించిన తొలి క్రీడా కార్యక్రమం కావడంతో ఈ పికిల్‌బాల్ టోర్నమెంట్ విశేష ఆదరణ పొందింది. దీనిని విజయవంతం చేసిన క్రీడాకారులకు, వాలంటీర్లకు, స్పాన్సర్లకు 'గాటా' ప్రతినిధులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, సినీ నటుడు వెంకట్ దుగ్గిరెడ్డి విజేతలకు మెడల్స్ అందజేశారు. క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అట్లాంటా బ్యాడ్మింటన్ క్లబ్ యాజమాన్యాన్ని, గాటా ప్రతినిధులను ఎమ్మెల్యే రాము అభినందించారు.














# కళా వైభవం

## సంక్రాంతిని ఘన సాంస్కృతిక మహోత్సవంగా నిర్వహించిన 'టాంటెక్స్'




డల్లాస్, టెక్సాస్: భారతీయ సంస్కృతిలో అత్యంత ముఖ్యమైన మకర సంక్రాంతి సంప్రదాయ వైభవాన్ని ప్రతిబింబిస్తూ ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) 2026 సంక్రాంతిని ఘన సాంస్కృతిక మహోత్సవంగా నిర్వహించింది. 2026 అధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి నేతృత్వంలో జరిగిన వేడుక తెలుగు సంప్రదాయాలు, భక్తి పరంపర, కళా వైవిధ్యం, నాయకత్వ మార్పులు, సమాజ ఐక్యతను చాటింది. తెలుగు కుటుంబాలు, భారతీయ సమాజ సభ్యులు భారీగా హాజరై వేడుకను విజయవంతం చేశారు. 2025 సాంస్కృతిక చైర్ శాంతి నూతి ఆత్మీయ స్వాగత ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. ఎంసీలను పరిచయం చేసిన తర్వాత 2026 సాంస్కృతిక చైర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనిత వేమిరెడ్డిని పరిచయం చేశారు.

మొత్తం కార్యక్రమాన్ని మైత్రేయి, మన్విత ఎంతో ఉత్సాహంతో నిర్వహించారు. ముఫిన్ అకాడమీ విద్యార్థులు అమెరికా జాతీయ గీతం ఆలపించగా, ధృతి ఈశ్వరాపు, నిత్య ఈశ్వరాపు ప్రార్థన గీతం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. గురువు మంజులత మందపాకల మార్గదర్శకత్వంలో ముఫిన్ అకాడమీ విద్యార్థులు "ఆలోకయే" "వందేమాతరం"లను మధురంగా ఆలపించారు.


విభిన్న పాఠశాలల విద్యార్థులు "మహాగణపతిం," "అష్టలక్ష్మి," "జతిస్వరం," "బ్రహ్మాంజలి," "గోవింద గోవింద," "బ్రహ్మమొక్కటే" వంటి శాస్త్రీయ, భక్తి నృత్య ప్రదర్శనలతో అలరించారు. గురువులను వేదికపై ఘనంగా సత్కరించారు. ధున్కి అకపెల్లా బృందం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ప్రేక్షకులను మరింత అలరించడానికి డీఎఫ్‌డబ్ల్యూ పరిధిలోని వివిధ పాఠశాలలు టాలీవుడ్ మెడ్లీస్, ఫోక్, ఆధునిక నృత్య ప్రదర్శనలు అందించాయి. "మన బడి" విద్యార్థులు "అల వైకుంఠపురంలో", "రైతు గొప్పతనం" నాటికల ద్వారా సాంస్కృతిక, సామాజిక సందేశాలను అందించారు.

2025 టాంటెక్స్ ఎగ్జిక్యూటివ్ కమిటీ, బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ సభ్యులను వారి సేవలకు ఘనంగా సత్కరించారు. ఔట్ గోయింగ్ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి పొట్టిపాటి, బోట్ చైర్ కొండ తిరుమలరెడ్డి సందేశాలను అందించారు.


2026 గవర్నింగ్ బోర్డును అధికారికంగా పరిచయం చేశారు. అధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి, బోట్ చైర్ దయాకర్ మాడా తమ దృష్టికోణం, భవిష్యత్ కార్యాచరణను షేర్ చేశారు. ఆటా, నాట్స్, టీటీఏ, నాగా, ఐయాంగ్, టీపాడ్, దారా, గ్రాడా, డి-టాబ్స్, జీటీఏ వంటి మద్దతు సంస్థలను గుర్తించి సత్కరించారు.

2026 ఆఫీస్ బేరర్ టీమ్ స్పాన్సర్లను ప్రకటించింది. రంగోలి, వంట పోటీల్లో విజేతలను సన్మానించారు. స్నిగ్ధ ఎలేశ్వరపు, శైలేష్ ఎరుకుల్ల ఫైనల్ ప్రదర్శనతో ఘనంగా ముగిసింది. ఈవెంట్ కో-ఆర్డినేటర్ కమలాకర్ కృతజ్ఞతలు తెలిపారు. చివరగా అందరూ కలిసి భారత జాతీయ గీతం ఆలపించారు. టాంటెక్స్ సంక్రాంతి- 2026 వేడుకలు విదేశీ నేలపై తెలుగు సంస్కృతి సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబిస్తూ, సమాజ ఐక్యతకు చిరస్మరణీయ నిదర్శనంగా నిలిచాయి.



## ముఖ్యమంత్రిని కలిసిన పశ్చిమ-తూర్పు ఎమ్మెల్యేలు

**•విశాఖలో ఎన్‌ఐఎస్ కేంద్రం, మెట్రో మౌలిక సదుపాయాలపై వినతి**



అమరావతి (చైతన్యరథం): అసెంబ్లీ సమావేశాలు ముగిసిన అనంతరం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్న భేటీ జరిగింది. పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు, ప్రభుత్వ విప్ గణబాబు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణ బాబులు శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర అభివృద్ధి అంశాలపై వారు ముఖ్యమంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. విశాఖలో జాతీయ క్రీడా సంస్థ కేంద్రం ఏర్పాటు చేయాలి. ఈ సందర్భంగా విశాఖపట్నంలో భారత ప్రభుత్వ సహకారంతో జాతీయ క్రీడా సంస్థ (ఎన్‌ఐఎస్) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఎన్‌ఐఎస్ కేంద్రం స్థాపనతో రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి శిక్షణ, ఆధునిక కోచింగ్ సదుపాయాలు, క్రీడా విజ్ఞానానికి సంబంధించిన సాంకేతిక మద్దతు లభిస్తాయని వివరించారు. క్రీడా రంగంలో ఆంధ్రప్రదేశ్ యువత జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు విస్తరిస్తాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి తగిన సిఫార్సు చేయాలని ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేశారు.

**విశాఖ మెట్రో ప్రాజెక్ట్‌పై చర్చ**

అదేవిధంగా విశాఖపట్నంలో ప్రతిష్టాత్మకంగా రానున్న మెట్రో రైలు ప్రాజెక్ట్ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కూడా చర్చించారు. నగర విస్తరణ, పెరుగుతున్న జనాభా, భవిష్యత్ రవాణా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో ప్రాజెక్ట్‌ను వేగవంతం చేయాల్సిన అవసరాన్ని వారు ప్రస్తావించారు. సమగ్ర ప్రణాళికతో మెట్రో వ్యవస్థను అభివృద్ధి చేస్తే విశాఖపట్నం మహానగరంగా మరింత అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు.

## సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి



భీమవరం (చైతన్యరథం): ప్రజల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, పొలిట్ బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. శుక్రవారం భీమవరంలోని టీడీపీ కార్యాలయంలో ఆమె ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అధిష్ఠానం ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం పీజీఆర్ఎస్ నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు మంతెన రామరాజు, రాష్ట్ర కోశాధికారి పార్థసారథి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## 15న టిఎస్ఆర్ ఆధ్వర్యంలో "41వ మహా కుంభాభిషేకం"

**•సాగర తీరాన పండుగ వాతావరణాన్ని తలపించేలా మహాశివరాత్రి వేడుకలు**



విశాఖపట్నం (చైతన్యరథం): కేంద్ర మాజీ మంత్రి టి.సుబ్బరామిరెడ్డి ఆధ్వర్యంలో విశాఖపట్నం ఆర్కే బీచ్ సాగర తీరాన మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 15న ఆదివారం 41వ మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు ఉత్సవ కన్వీనర్, తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి రామ్ తెలిపారు. శుక్రవారం ఉదయం టిఎస్ఆర్ బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విశాఖపట్నం ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని, ఈ ప్రాంతానికి ప్రకృతి వైపరీత్యాల వలన ఎటువంటి ఆపద కలగకూడదనే సంకల్పంతో 40 ఏళ్ళ కిందట టి.సుబ్బరామిరెడ్డి ఆర్కే బీచ్ వద్ద మహా కుంభాభిషేకానికి శ్రీకారం చుట్టారని వివరించారు. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నారని. అదే ఆనవాయితీతో ఈ ఏడాది కూడా ఆర్కే బీచ్ వద్ద మహా కుంభాభిషేకానికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. జనసేన నాయకులు బెహరా భాస్కరరావు మాట్లాడుతూ సాగర తీరాన పండుగ వాతావరణాన్ని తలపించేలా మహాశివరాత్రి వేడుకలు ప్రతిఏటా నిర్వహిస్తున్న టి.సుబ్బరామిరెడ్డి అభినందనీయులన్నారు. కాకినాడ భారత యజ్ఞపీఠం ప్రతినిధి, ఉత్సవ నిర్వాహకులు రత్నాల చంద్రశేఖర్ మాట్లాడుతూ... టి.సుబ్బరామిరెడ్డి సొంత నిధులతో ప్రతి ఏటా నిర్వహిస్తున్న మహా కుంభాభిషేకానికి తన తాతగారైన శివ భక్తులు శ్రీకారం చుట్టారని, ఆ తర్వాత తన తండ్రి చిన్నబాబు ఉత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు. భక్తులచే స్వయంగా పవిత్ర జలాలు, పళ్ళ రసాలతో శివలింగానికి అభిషేకాన్ని స్వయంగా టిఎస్సార్ చేయించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేసిన ఏర్పాట్లను వివరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ కృషి



రంపచోడవరం (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా టీడీపీ పనిచేస్తోందని ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి వ్యాఖ్యానించారు. రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి ఆదేశాల మేరకు, చింతూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నేడు తుమ్మల పంచాయితీ పరిధిలోని సరివెల మరియు నారాయణపురం గ్రామాలలో పార్టీ కార్యకర్తల సమావేశం మరియు ప్రజా సమస్యల పరిశీలన కార్యక్రమం నిర్వహించబడింది. చింతూరు మండల అధ్యక్షులు మహ్మద్ జమాల్ ఖాన్ నాయకత్వంలో జరిగిన ఈ పర్యటనలో నాయకులు ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న మౌలిక వసతుల సమస్యలను త్వరితగతిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామం మధ్యలో ఉన్న చంద్రవంక వాగును పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాగు ఉధృతి వల్ల భవిష్యత్తులో గ్రామ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అక్కడికక్కడే సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముర్రం సీతారామయ్య, ముర్రం మల్లయ్యలతో పాటు, మహిళా అధ్యక్షురాలు నాగ మంగవేణి, రంపచోడవరం మార్కెట్ కమిటీ సభ్యులు పి. సాల్మన్ రాజు, మండల యువత అధ్యక్షులు మహ్మద్ రియాజ్ చింతూరు సొసైటీ డైరెక్టర్ అణిగి చంద్రయ్య, ఎస్.టీ సెల్ ప్రధాన కార్యదర్శి కరణం లక్ష్మయ్య,గ్రామ అధ్యక్షులు వెంకటేష్ ,మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిస్సహాయ కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత భరోసా

**•పలు లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీల**



ఆమదాలవలస (చైతన్యరథం): అమదాలవలస నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు, అలాగే చికిత్స పొందుతూ మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన ఆర్థిక సాయాన్ని పంపిణీ చేశారు. ఈ చెక్కులను ఆమదాలవలస శాసనసభ్యులు కూన రవికుమార్ సతీమణి, పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు. కుటుంబ సభ్యులను పరామర్శిస్తూ వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని చెక్కులు అందించడం విశేషం. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, ఎమ్మెల్యే కూన రవికుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కూన ప్రమీల పేర్కొన్నారు. కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పెద్దకొడుకు వలె అండగా నిలుస్తోందని ఆమె అన్నారు.

లబ్ధిదారుల వివరాలు:
దొండుకోట ఆదిలక్ష్మి – రూ.53,000 (రొట్టవలస), కందుల అరుణకుమారి, రూ.91,000 (మర్రిపాడు), మెట్ట రమణమ్మ, రూ.1,10,000 (జలుమూరు), బెందు రామ జయమ్మ, రూ.39,000 (కేజీ పేట), ధవళ సురేష్– రూ.30,000 (సరుబుజ్జి), భాగాది రూపవతి –రూ.29,000 (కనుగుల వలస) ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లపై అవగాహన... వాడకంపై యాప్ ద్వారా హెచ్చరికలు

**• ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో ఈనెల 23 వరకు ప్రత్యేక అవగాహన వారోత్సవాలు**



అమరావతి (చైతన్యరథం): ఒకప్పుడు కరెంటు బిల్లు ఎంత వస్తుందో తెలియక, రీడింగ్ తీసే వ్యక్తి ఎప్పుడు వస్తాడో అని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉండేది. కానీ ఇప్పుడు కాలం మారింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థ స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రతి కరెంటు వినియోగదారుడు ఇకపై తన విద్యుత్ ఖర్చును తానే నియంత్రించుకోవచ్చు. ఈ విషయంపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు ఈ నెల 23 వరకు ప్రత్యేక అవగాహన వారోత్సవాలను ఏపీసీపీడీసీఎల్ ఆధ్వర్యంలో జరపాలని నిర్ణయించారు. ప్రచార రథాలు, కరపత్రాల ద్వారా క్షేత్రస్థాయిలో వినియోగదారులకు స్మార్ట్ మీటరు టెక్నాలజీని వివరిస్తున్నారు.



**వాడకం పెరిగితే యాప్ ద్వారా హెచ్చరికలు:** స్మార్ట్ మీటర్ అంటే కేవలం మీటర్ మార్చడం కాదు, అది మీ స్మార్ట్‌ఫోన్‌కు అనుసంధానం అవుతుందని తెలియజేస్తున్నారు. ఏపీసీపీడీసీఎల్ స్మార్ట్‌మీటర్ యాప్‌తో ద్వారా రోజుకు ఎంత కరెంటు ఖర్చవుతుందో ఎప్పటికప్పుడు చూసుకోవచ్చంటున్నారు. వాడకం పెరిగితే యాప్ ద్వారా హెచ్చరికలు అందుతాయన్నారు. తద్వారా అనవసరంగా వెలిగే ఫ్యాన్లు, లైట్లను ఆపి బిల్లు తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. ఫోన్ ప్రీపెయిడ్ రీఛార్జ్ మాదిరిగానే ముందుగా కొంత నగదు రీఛార్జ్ చేసుకుంటే, ఆ మేరకు విద్యుత్ అందుతుందంటున్నారు. దాంతో నెల నెలా భారీ బిల్లులు చూసి షాక్ అయ్యే పని ఉండదని చెబుతున్నారు.

**మనుషుల ప్రమేయం లేకుండానే రీడింగ్:** గతంలో రీడింగ్ తీయడంలో పొరపాట్లు జరగడం వల్ల వినియోగదారులు ఇబ్బంది పడేవారు. స్మార్ట్ మీటర్లలో మనుషుల ప్రమేయం లేకుండానే రీడింగ్ నేరుగా సర్వర్‌కు చేరుతుందని దీనివల్ల నూరు శాతం ఖచ్చితమైన బిల్లింగ్ సాధ్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ "ఆర్‌డీఎస్ఎస్ స్కీమ్" ద్వారా ఈ మీటర్ల ఏర్పాటును వేగవంతం చేసిందని పాత మీటర్లను తొలగించి కొత్తవి అమర్చేందుకు వినియోగదారుల నుంచి ఎలాంటి రుసుము తీసుకోరని వివరిస్తున్నారు. స్మార్ట్ మీటర్ అంటే విద్యుత్ భారం కాదు, అది వినియోగదారుడికి లభించే అధికారం అని విద్యుత్తుశాఖ అధికారులు చెబుతున్నారు. విద్యుత్ పొదుపు చేయడమే కాకుండా, పారదర్శకమైన సేవలను పొందడానికి ఈ స్మార్ట్ మీటర్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్బార్‌ను

## చక్కని వేదికగా సద్వినియోగం చేసుకోవాలి

ఏలూరు జిల్లా (చైతన్యరథం): నూజివీడు నియోజక వర్గం ముసునూరు మండలంలోని బలివే శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ప్రక్కన శుక్రవారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో నియోజకవర్గ స్థాయి ప్రజాధర్బార్‌ను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంబంధిత అధికారులతో కలిసి నిర్వహించారు. ప్రజలు నుండి అర్జీలను స్వీకరించి, సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ ప్రజాధర్బార్‌లో వచ్చిన అర్జీలు సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి, శాశ్వత పరిష్కారం చూపాలని, ప్రజా సమస్యలు పరిష్కారానికి కూటమి



ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

# డ్రగ్స్ రహిత రాష్ట్రమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ●డ్రగ్స్‌పై దండయాత్ర అవగాహన సదస్సులో ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి

విజయవాడ (చైతన్యరథం): డ్రగ్స్ బారిన పడకుండా యువతను కాపాడమే లక్ష్యంగా సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో "డ్రగ్స్‌పై దండయాత్ర" పేరుతో నిర్వహించిన అవగాహన సదస్సు అభినందనీయమని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. అలాగే యన్టీఆర్ జిల్లా పోలీసులు సామాజిక బాధ్యతతో చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు యువతకు ఎంతో స్ఫూర్తిని అందిస్తున్నాయని కొనియాడారు. సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై దండయాత్ర పేరుతో శుక్రవారం గాంధీమున్సిపల్ హైస్కూల్ మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా జరిపే పోరాటంపై అవగాహన సదస్సు జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి, పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖర్ బాబు, దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా లతో పాటు తదితరులు పాల్గొన్నారు. డ్రగ్స్‌పై దండయాత్ర కి సంఘీభావం తెలుపుతూ ముఖ్యఅతిథులు సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆధ్వర్యంలో సుజనా ఫౌండేషన్ రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు మేలు చేస్తోందని ప్రశంసించారు. అమరావతి రాజధాని నిలదొక్కుకోవడంలో అప్పట్లో సుప్రీంకోర్టులో సుజనా చౌదరి చేసిన



న్యాయపరమైన కృషి కీలకమైందని గుర్తు చేశారు. డ్రగ్స్ వల్ల యువత భవిష్యత్తు నాశనం కాకుండా కాపాడాలనే ఉద్దేశంతో పోలీసులు కూడా అవగాహన కార్యక్రమాలను చేపట్టారని తెలిపారు. డ్రగ్స్‌కి వ్యతిరేకంగా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఐదుగురు మహిళా పోలీసులు సైకిల్ యాత్ర నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించడం అభినందనీయమని, వారు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. యన్టీఆర్ జిల్లా పోలీసులు సామాజిక బాధ్యతతో ప్రజల్లో మార్పు తీసుకొచ్చే కార్యక్రమాల్లో ముందుంటారని, ముఖ్యంగా డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం యువతకి ఎలాంటి ఉపాధి చూపించకుండా ఖాళీగా వుంచడటంతో మత్తు పదార్థాలకు బానిసలయ్యారని, అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని సీఎం చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో ఈగల్ టీంలను ఏర్పాటు చేసి డ్రగ్స్ రవాణాను కట్టడి చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రజల్లో మార్పు తీసుకువచ్చేలా పోలీసులు కృషి చేస్తున్నారని అన్నారు.

# మంగళగిరి మెగా జాబ్ మేళాకు విశేష స్పందన

●15 కంపెనీల ప్రతినిధులు హాజరు... 344 మంది ఉద్యోగాలకు ఎంపిక

●రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకూ జీతం... ఎంపిక అయిన వారికి నియామక పత్రాలు అందజేసిన టీడీపీ నేతలు

●నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపిన యువతీయువకులు



మంగళగిరి (చైతన్యరథం): మంగళగిరి పట్టణంలోని ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలు నిరుద్యోగులకు వరంలా మారిందని కూటమి నాయకులు పేర్కొన్నారు. వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల కల్పనకై మెగా జాబ్ మేళాను వీటీజేఎం ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించారు. పదో తరగతి నుంచి ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యు నర్సింగ్, హోటల్ మేనేజ్‌మెంట్, బీటెక్, బిటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. 15 కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటి ఆధారంగా కంపెనీల్లో రూ.10 వేల మొదలుకొని రూ.50 వేల వరకూ జీతం లభించే ఉద్యోగాలకు 344 మందిని ఎంపిక చేసి నియామాక ఉత్తర్వులను కూటమి నాయకులు చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు పొందిన ఉద్యోగస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి కె.సంజీవరావు మాట్లాడుతూ... 15 కంపెనీల ద్వారా సుమారు 344 ఉద్యోగావకాశాలు కల్పించడమైనదని, యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మంచి భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, వంగర హనుమాన్, నరేంద్ర పాల్గొన్నారు.

# రహదారి నిర్మాణంలో రాజీ లేదు

## ●టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేషు

జంగారెడ్డిగూడెం (చైతన్యరథం): దశాబ్దాలుగా ఎప్పుడా ఎప్పుడా అని ఎదురుచూస్తున్న జంగారెడ్డిగూడెం ములగలంపల్లి వయా శ్రీనివాసపురం రోడ్డు నిర్మాణం కూటమి ప్రభుత్వంలో నిర్మాణం జరుగుతుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి



శ్యామ్ చంద్ర శేషు, జెస్పీటిసి సభ్యులు పొల్నాటి బాబ్జి, మండల టీడీపీ, జనసేన అధ్యక్షులు కుక్కల మాధవరావు, ఆకుల రాకేష్ స్థానిక కూటమి నాయకులతో కలిసి రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా దాసరి శ్యామ్ చంద్రశేషు మాట్లాడుతూ... గత ప్రభుత్వంలో ఈరోడ్డు నిర్మాణం కోసం అనేక ఉద్యమాలు చేసి అరెస్టులు కూడా అయ్యామని, అలాంటి రోడ్డు నిర్మాణం కూటమి ప్రభుత్వంలో అన్ని అడ్డంకులు తొలగి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో స్థానిక ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పర్యవేక్షణలో జెడ్పీ చైర్ పర్సన్ గంటా పద్మశ్రీ సహకారంతో ఎంపీ పుట్టా మహేష్ సహకారంతో రోడ్డు నిర్మాణం శ్రీనివాసపురం బైపాస్ నుండి వయా మైసన్నగూడెం మీదుగా ములగలంపల్లి వరకు తారు రోడ్డు నిర్మాణం జరిగిందని అన్నారు. ఈ రోడ్డు ఈ ప్రాంత వాసుల దశాబ్దాల కలని దీనికోసం అనేక ఉద్యమాలు నేర్పామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా దీనికి సహకరించిన ప్రభుత్వ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. మీడియా వారు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ నాణ్యత విషయంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీ పడదని నాణ్యత ప్రమాణాలు పాటించకుండా రోడ్డు నిర్మాణం జరిగితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కాంట్రాక్టర్‌పై తగు చర్యలు తీసుకునే విధంగా మాట్లాడతామని శేషు అన్నారు. కొంతమంది ప్రతిపక్షంలో ఉన్న సోషల్ మీడియా వీరులు అవాకులు చివాకులు పేలుతున్నారని మీరు ఇదే విధమైనటువంటి ధోరణిని కొనసాగిస్తే రానున్న రోజుల్లో ఆ 11 కూడా లేకుండా ప్రజలే బుద్ధి చెబుతారని శేషు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బుసా సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఎలికే వరప్రసాద్, నాయకులు రాగాని శ్రీనివాసరావు తాళ్లూరి వెంకటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ గంధం గోపాలకృష్ణ, తారిపిరెడ్డి రామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ శీలం రామచంద్రరావు, శీలం రాజు, ఎలికె తాతారావు, తన్నీరు రామకృష్ణ, పాలోతు ఆంజనేయులు, పులపాకుల ప్రసాద్, తడికల దావీదు, సువర్ణ రాజు, పిప్పరా లక్ష్మణరావు, కొంచదా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాపీ సండే కార్యక్రమం పునరుద్ధరణ

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హ్యాపీ సండే కార్యక్రమం మళ్లీ ప్రారంభం కానుంది. దీని ప్రకారం ప్రతి నెలా రెండు, నాలుగో ఆదివారాల్లో అన్ని నగరాలు, పట్టణాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు అనుగుణంగా దీనికి సంబంధించిన మార్గదర్శకాలను రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ విడుదల చేశారు.

**ఏపీలో హ్యాపీ సండే కార్యక్రమం:** గత 2014-19లో టీడీపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన వచ్చింది. ఆ తర్వాత 2019 వ సంవత్సరంలో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం దీన్ని రద్దు చేసింది. కానీ ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం హ్యాపీ సండే కార్యక్రమాన్ని మరలా పునరుద్ధరించాలని నిర్ణయించింది.

**ఫీజు నిల్ - ఆనందం ఫుల్:** ప్రతి నెలా రెండు, నాలుగో ఆదివారాల్లో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య సమయంలో పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. స్థానికంగా ఉన్న పరిస్థితుల రీత్యా కార్యక్రమాల సమయాలను అధికారులు మార్పులు చేసే అవకాశాలు లేకపోలేదు. అందరూ గమనించాల్సిన విషయం ఏమిటంటే ఈ కార్యక్రమం పూర్తిగా ఉచితం. రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 22వ తేదీన అన్ని నగరాలు, పట్టణాల్లో హ్యాపీ సండే కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించనున్నారు.

# పెరుగుతున్న ఎండలు.. కోస్తా తీరంలో ఉక్కపోత

విజయవాడ (చైతన్యరథం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణం వేగంగా మారుతోంది. శీతాకాలం ప్రభావం తగ్గి, ఫిబ్రవరి రెండో వారంలోనే వేసవి తాపం మొదలైంది. నేడు (ఫిబ్రవరి 13, శుక్రవారం) రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ముఖ్యంగా విజయవాడ వంటి నగరాల్లో పగటిపూట ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో ప్రజలు ఉక్కపోతకు గురయ్యే అవకాశం ఉంది.

**విజయవాడలో వాతావరణ పరిస్థితి**

బెజవాడలో నేడు గరిష్ట ఉష్ణోగ్రత 31డిగ్రీజ నుండి 33డిగ్రీజ వరకు చేరే అవకాశం ఉంది. కనిష్ట ఉష్ణోగ్రత 21డిగ్రీజ గా నమోదవ్వచ్చు. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉన్నప్పటికీ, ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. కృష్ణా నదీ పరివాహక ప్రాంతం కావడంతో గాలిలో తేమ సుమారు 55% నుండి 60% వరకు ఉండవచ్చు. దీనివల్ల సాధారణం కంటే ఎక్కువ ఉక్కపోతగా అనిపిస్తుంది. గాలి వేగం గంటకు 10 నుండి 15 కిలోమీటర్ల మధ్య ఉంటుంది.

## విద్యార్థులకు అండగా నిలిచిన మంత్రి లోకేష్

**● రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయడం హర్షణీయం గద్దె క్రాంతి కుమార్**



విజయవాడ (చైతన్యరథం): విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రూ.1,200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల పక్షాన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నిలిచారని టీడీపీ యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం అశోక్ నగర్‌లోని తూర్పు తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆదేశాల మేరకు 18వ డివిజన్ తారకరామానగర్ కు చెందిన బండారు అనుమయ్య-సింహాచలం దంపతుల కుమార్తెలు లోకేశ్వరి, సాయిలీల కాలేజీ ఫీజు నిమిత్తం రూ.20 వేలు ఆర్థిక సహాయాన్ని గద్దె క్రాంతి కుమార్ సొంత నిధుల నుంచి అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను నారా లోకేష్ గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కలిగించారని పేర్కొన్నారు. పెండింగ్ బకాయిలను మంజూరు చేయడం ద్వారా విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా కాపాడిన ఈ నిర్ణయం కూటమి ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని అన్నారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న నాయకుడిగా మంత్రి లోకేష్ నిలిచారని కొనియాడారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో విద్యా రంగానికి అత్యున్నత ప్రాధాన్యం లభిస్తోందని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యార్థుల చదువులు ఆపకూడదనే సంకల్పంతో తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ ఎల్లప్పుడూ విద్యార్థుల పక్షాన నిలిచి, యువత అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల ఆశయాలకు అండగా నిలిచి, రాష్ట్రాన్ని జ్ఞాన రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తోందని తెలిపారు. విద్య గొప్పతనం తెలిసిన గద్దె రామమోహన్ ఎంతోమంది పేద విద్యార్థులకు సొంత నిధులతో ఆర్థిక సాయం చేసి ఉన్నత చదువులు చదివిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, కర్ణా రమేష్, పఠాన్ హయ్యత్ ఖాన్, కోమిరి శ్రీను, రేపాకుల శ్రీను, దుర్గారావు తదితరులు ఉన్నారు.

## గవర్నర్ ప్రసంగం ప్రభుత్వ బాధ్యతకు ప్రతిరూపం

**●గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



అమరావతి (చైతన్యరథం): గవర్నర్ ప్రసంగం కేవలం ఒక సాంప్రదాయం మాత్రమే కాకుండా ప్రభుత్వ బాధ్యతకు ప్రతిరూపమని, కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.... గవర్నర్ ప్రసంగంలో గత అనుభవాలు, నేటి విజయాలు, భవిష్యత్తు ప్రణాళికలను సమగ్రంగా ప్రతిబింబించారని, గత పాలకుల విధానాల వల్ల ఏర్పడిన దుష్పరిణామాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, ఒక యుద్ధం ఒక రాజ్యాన్ని ఎంతకాలం ప్రభావితం చేస్తుందో, అలానే గత విధ్వంసం కూడా రాష్ట్రాన్ని ప్రభావితం చేసిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అయితే నేడు ఆ విధ్వంసాన్ని అధిగమిస్తూ కుప్పకూలిపోయిన వ్యవస్థలను పునర్నిర్మాణం చేస్తూ రాష్ట్రం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయంగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం శాఖల వారీగా సంస్కరణలు చేపడుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వివరించారు. ఆర్థిక, విద్య, ఐటి, వైద్య, వ్యవసాయం, విద్యుత్, నీటిపారుదల, పంచాయితీరాజ్, హోం శాఖలలో అమలు చేస్తున్న కార్యక్రమాలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. ఈ పాలన శైలి మహా సామ్రాట్ శ్రీకృష్ణదేవరాయల పాలనను స్మరింపజేస్తోందని, రాష్ట్ర భవిష్యత్తును రూపకల్పన చేసే దిశగా డేటా సెంటర్, ఏఐ సిటీ, డ్రోన్ సిటీ, స్టార్టప్ వ్యాలీ వంటి ప్రణాళికలు అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## అమరావతిలో హజ్ హౌస్ నిర్మించండి : సీఎంకు ఎమ్మెల్యే నసీర్ వినతి



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణంతోపాటు ఇస్లామిక్ అకడమిక్ సెంటర్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ విన్నవించారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల అనంతరం సీఎం నారా చంద్రబాబునాయుడును ఎమ్మెల్యే నసీర్ కలిసి వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ మరింత ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. అనంతరం రాష్ట్రంలో ముస్లింల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని వీటి పట్ల ముస్లిం మైనారిటీలు సంతోషంగా ఉన్నారని వివరించారు. అమరావతి రాజధాని ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం కేటాయిస్తూ నిధులు విడుదల చేస్తే ముస్లిం సమాజానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. గన్నవరం నుంచి హజ్ యాత్రికులు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సౌదీలో పరిస్థితులపై హజ్ యాత్రికులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని విన్నవించారు.

## వినుకొండలో నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం

**●ఘనంగా కృతజ్ఞత ర్యాలీ చేపట్టిన తెలుగుయువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు**




వినుకొండ (చైతన్యరథం): గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన 1200 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తూ మంత్రి నారా లోకేష్ తీసుకున్న నిర్ణయంపై వినుకొండలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశాల మేరకు, వినుకొండ నియోజకవర్గ తెలుగుయువత మరియు టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుండి స్థూపం వరకు కొనసాగిన ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం నారా లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ కృతజ్ఞతలు చాటుకున్నారు. విద్యా వ్యవస్థను గాడిలో పెడుతూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం బకాయిలు విడుదల చేసిన లోకేష్‌కి ఈ సందర్భంగా నాయకులు ధన్యవాదాలు తెలిపారు. తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బొల్లా మెప్పుకై వైసీపీ నాయకుల విమర్శలు మానాలి

వినుకొండ (చైతన్యరథం): వైసీపీలో కొందరు నాయకులు బొల్లా మెప్పుకోసం కూటమి ప్రభుత్వంపై, చీఫ్ విప్ జీవి ఆంజనేయులు, జీడీసీసీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావులపై నిరాధారణమైన ఆరోపణలు, నోటికొచ్చినట్లుగా విమర్శలు చేయడం తగదని టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, పత్తి పూర్ణ, పల్లె మీసాల దాసయ్యలు హెచ్చరించారు. శుక్రవారం చీఫ్ విప్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుమల లడ్డు ప్రసాదం ఇన్ని శతాబ్దాల కాలంలో ఎన్నడూ కల్తీ జరగలేదని, వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి లడ్డు నెయ్యి కల్తీ చేసి కోట్లాదిమంది భక్తుల విశ్వాసాన్ని తాకట్టు పెట్టిన దుర్మార్గులన్నారు. తిరుపతి లడ్డు నెయ్యిలో కల్తీ జరిగిందని సిట్ సుప్రీంకోర్టుకు నివేదిక ఇస్తే వినుకొండలో అవగాహన లేని వైసిపి నాయకులు సమర్థిస్తూ మాట్లాడడం సరికాదన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధి జరిగిందని వైసీపీ నాయకుల మాటలు హాస్యాస్పదంగా ఉందని స్పష్టం చేశారు. వినుకొండ పట్టణంలో త్రాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు 210 కోట్లు తాగునీటి పథకాన్ని తీసుకువస్తే ఐదేళ్ల వైసిపి పాలనలో బ్రహ్మనాయుడు శాశ్వత త్రాగునీటి పథకాన్ని అటకెక్కించారన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో మొదటి స్థానం సాధించాలి

**●విజయవాడ తూర్పు ప్రజాదర్బార్‌లో గద్దె అనురాధ ఆకాంక్ష**




విజయవాడ (చైతన్యరథం): ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యమిచ్చి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపడంలో విజయవాడ తూర్పు నియోజకవర్గానికి నాల్గవ స్థానం రావడం సంతోషకరమని, రానున్న కాలంలో మొదటి స్థానం రావాలని ఎన్.టి.ఆర్. టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ ఆకాంక్షించారు. తూర్పు నియోజకవర్గానికి నాల్గవ స్థానం రావడానికి కృషి చేసిన నియోజకవర్గ స్వర్ణాంధ్ర కార్యాలయ సిబ్బందిని, అధికారులను ఆమె అభినందించారు. అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ఆవరణలో ప్రజాదర్బార్ కార్యక్రమం శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగింది. ఈ కార్యక్రమానికి ఎన్.టి.ఆర్. టిడిపి అధ్యక్షురాలు గద్దె అనూరాధ హాజరై హాజరై ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లకు చెందిన ప్రజలు హాజరై వారి సమస్యలను తెలియజేశారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రజాదర్బారును నిర్వహించి ప్రజలు ఇచ్చిన ప్రతి సమస్యను ఆన్‌లైన్ చేసి వారి ఫిర్యాదును ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతోందని తెలిపారు. నియోజకవర్గం స్థాయిలో పరిష్కారమయ్యే వాటికి స్థానిక అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపుతున్నామని తెలిపారు. ఇళ్లు, స్థలాలు, పెన్షన్లు లాంటివాటికి ప్రభుత్వ పథకాలను అనుసరించి త్వరలో ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని వివరించారు. ప్రతి శుక్రవారం జరిగే ప్రజాదర్బారు గురించి ప్రజలకు వివరించి వారి సమస్యలను ప్రజాదర్బారులో నివేదించుకోవాలని ప్రోత్సహించాలని గద్దె అనురాధ కోరారు.

## విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట : పోతుల బాలకోటయ్య



గంపలగూడెం (చైతన్యరథం): విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ఏపీ సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతుల బాలకోటయ్య అన్నారు. శుక్రవారం ఆయన ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరులోని కస్తూర్బా విద్యాలయాన్ని పరిశీలించారు. ఎలుకలు కొరికిన 12 మంది విద్యార్థినులందరితో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని, పలు వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. బాలికల సంఘటన తెలియగానే బాధేసిందని. వెంటనే విద్యార్థులను చూడటానికి వచ్చానని తెలిపారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, సంక్షేమ బోర్డు నిర్మాణమే అందుకు ఉదాహరణ అని అన్నారు. ఈ సంఘటన జరగటం దురదృష్టకరమన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. కస్తూర్బా పాఠశాలల్లో అన్ని చర్యలు తీసుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు, జిల్లా కలెక్టర్‌కు నివేదిక ఇవ్వనున్నట్లు ఆయన తెలియజేశారు. ఆయన వెంట పాఠశాల ఆర్డీవో, ఎమ్మార్వో, ఎంపీడీవో తదితరులున్నారు.

# తిరువీధుల్లో త్రినేత్రుడి విహారం



శ్రీకాళహస్తి (చైతన్యరథం): పంచభూతాత్మకునిగా పూజలందుకునే శ్రీకాళహస్తీశ్వరుడు వెలుగుల రేడుగా తిరువీధుల్లో భక్తకోటికి దర్శనమిచ్చారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సూర్యప్రభ వాహనాన్ని అధిరోహించిన శివయ్య.. రాత్రి పుష్పాలతో సిద్ధం చేసిన చంద్రప్రభతో భూతవాహనంపై కొలువుదీరారు. ఆయన దేవేరి జ్ఞానాంబిక భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా చిలుక వాహనాన్ని అధిరోహించారు. శివపరివారమైన వినాయకస్వామి మూషికునిపై, శ్రీవల్లీ, దేవసేన సమేతుడైన సుబ్రహ్మణ్యస్వామి, భక్తకన్నప్ప, చండికేశ్వరులు ఆదిదంపతులైనస్వామి, అమ్మవార్ల వెంట సాగారు. డ్రమ్స్ కళాకారుడు శివమణి ప్రదర్శన ఉర్రూతలూగించింది.

బ్రహ్మోత్సవాల్లో ఈనాడు: బ్రహ్మోత్సవాల్లో భాగంగా గాంధర్వరాత్రిని పురస్కరించుకుని శుక్రవారం సర్వాంతర్యామి అయిన సోమస్కందమూర్తి లంకాధిపతి రావణుడిపై, అమ్మవారు మయూర వాహనంపై భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు. ఉదయం స్వామి, అమ్మవార్లు హంస, యాళీ వాహనాలపై ఊరేగనున్నారు.



# ఘనంగా శివోహం

నెల్లూరు (చైతన్యరథం): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని టోల్ గేట్ సమీపంలోని ప్రాంగణంలో ఘనంగా నిర్వహించిన 'శివోహం' ఆధ్యాత్మిక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పాల్గొన్నారు. శివభక్తులతో కలిసి ప్రత్యేక పూజల్లో భాగమయ్యారు. ఈ సందర్భంగా వెంకటగిరి శాసనసభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ, సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ తదితర ప్రజాప్రతినిధులు నిర్వాహకులను అభినందించారు. మహాశివరాత్రి పర్వదినం సాంస్కృతిక చైతన్యానికి, ఆధ్యాత్మిక పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి

## టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



నెల్లూరు రూరల్ చైతన్యరథం): నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 27 కోట్ల రూపాయలతో 240 అభివృద్ధి పనులలో భాగంగా 32వ డివిజన్ ఎన్‌సీసీ కాలనీలో జరుగుతున్న ఖబరస్థాన్ అభివృద్ధి పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ తాళ్ళూరు అవినాష్ నగర కార్పొరేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ముస్లిం మైనారిటీ సోదరులకు ఎంతో అవసరమైన ఖబరస్థాన్ ను స్థానిక ప్రజలు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా, వెంటనే అధికారులతో కలిసి సందర్శించి మొదటి దశలో 40లక్షల రూపాయలు మౌలిక సదుపాయాలు కల్పన కోసం కేటాయించడానికి కృషి చేశారు. గత నెల 24వ తేదీన 27 కోట్లతో 240 అభివృద్ధి పనులకు స్థానిక ప్రజల చేత శంకుస్థాపనలు చేయించారు. ఇచ్చిన మాట ప్రకారం 60 రోజుల్లో అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చెప్పారు. 240 అభివృద్ధి పనులలో 121 అభివృద్ధి పనులు కాంక్రీట్ పనులు పూర్తయ్యాయి, క్యూరింగ్ దశలో ఉన్నాయి. ఇంత మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కి కూటమి ప్రభుత్వానికి మీ అందరి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామ నారాయణ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షుడు శాసన మండలి సభ్యులు బీద రవిచంద్ర నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ , కో క్లస్టర్ ఇంచార్జ్, డివిజన్ అధ్యక్షులు, ముస్లిం మత పెద్దలు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్విరామంగా ప్రజాదర్బార్ నిర్వహణ

## టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి

నెల్లూరు రూరల్ (చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి రోజు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో నెల్లూరు రూరల్ ప్రజలకు ఉదయం 7గంటల నుండి రాత్రి 8 గంటల వరకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు, యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో నిర్విరామంగా ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రజలు తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చేపట్టవలసిన చర్యలు అధికారులతో కలసి ఎప్పటికపుడు సమన్వయం చేస్తున్నామని, పరిష్కారం అయ్యే ప్రతీ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో 33 వ డివిజన్ కార్పొరేటర్ కరణం మంజుల,17వ డివిజన్ కార్పొరేటర్ పెనాటి సుధాకర్, క్లస్టర్ ఇంచార్జ్‌లు కనపర్తి గంగాధర్, 35వ డివిజన్ టిడిపి అధ్యక్షుడు బెర్నాబాస్, 33వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కరణం హజరత్ నాయుడు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి వడ్లమూడి రమేష్ చౌదరి, టిడిపి నాయకులు పులి హరికృష్ణ యాదవ్, దిలీప్ రెడ్డి, భీమాతాటి సుధాకర్, అజయ్, రియాజ్, ఓబుల్ రాజు, అంకోష్ నాయుడు, రూపక్, సనత్ కుమార్ రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# రంజాన్ మాసాచరణకు ప్రత్యేక ఏర్పాట్లు

## సమీక్షా సమావేశంలో కూటమి నేతల వెల్లడి

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, ఇంచార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నందన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో చర్చించి వారు చెప్పిన పలు సమస్యల ను తీర్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియా తో మాట్లాడుతూ మసీదుల వద్ద శానిటేషన్, తాగునీటి సదుపాయాలు కల్పించాలని, మసీదులు వద్ద డార్క్ స్పాట్స్ ను గుర్తించి లైటింగ్ ఏర్పాటు చేయాలని, వీధి కుక్కల బెడద లేకుండా చేయాలని, రంజాన్ మాసంలో షాపులకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని అధికారులను అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రతి మసీదు వద్ద అదనంగా డస్ట్ బిన్లు ఏర్పాటు చేస్తామని, ప్రతిరోజు క్రమం తప్పకుండా ఫాగింగ్ చేస్తామని తెలిపారు. నెల్లూరు లో ఏ పండుగ వచ్చినా కులమతాలకతీతంగా అందరూ కలిసి చేసుకునే సంప్రదాయం ఉందని కొనియాడారు. వాలంటీరుగా సెహరీ ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసే వారికి పర్మిషన్లు ఇస్తామని ప్రతి ఒక్కరూ పరిమిషన్ కి అప్లై చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కరిముల్లా, మైనుద్దీన్, సమీ హుస్సేనీ, సాబీర్ ఖాన్, ఇంతియాజ్, మైనుద్దీన్, శంషుద్దీన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# నిరుపేద కుటుంబానికి చేయూత

## సాయమందించిన డాక్టర్ గణేశ్ కుమార్




నెల్లూరు(చైతన్యరథం): 47వ డివిజన్‌లో నిరుపేద కుటుంబానికి వ్యాపారానికి అండ రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు, టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షులు ధర్మవరం సుబ్బారావు సూచనలతో నెల్లూరు నగరంలోని 47వ డివిజన్‌లో టీడీపీ ఇన్‌చార్జ్ డాక్టర్ గణేష్ కుమార్ ఆర్థిక సహాయంతో ఒక నిరుపేద కుటుంబానికి ఉపశమనం లభించింది. కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగించలేక కష్టాల్లో ఉన్న కుటుంబాన్ని ఆయన పరామర్శించి తక్షణ సహాయం అందించారు. జీవనోపాధి కోసం అరటిపండ్ల విక్రయ వ్యాపారం ప్రారంభించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఈ సహాయంతో వారు చిన్న వ్యాపారాన్ని ప్రారంభించి స్వయం ఉపాధి దిశగా ముందడుగు వేశారు. అవసరమైన వర్గాలకు చేయూతనిస్తూ స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు డాక్టర్ గణేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలిటికల్ టీం, మహిళా విభాగాల సభ్యులు పాల్గొని వారి వద్ద నుంచే అరటిపండ్లు కొనుగోలు చేసి ప్రోత్సాహం అందించారు. డివిజన్ మదనంబేటి మునిశేఖర్, ప్రధాన కార్యదర్శి కలవకుంట భాస్కర్, సిద్ధ కళాచారి, మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ ఫిరోజ్, చీఖజ నగర ఉపాధ్యక్షులు సురేందర్ సింగ్, చిలక పాటి మధు, మహిళా శక్తి టీం అలేఖ్య, బెల్లంకొండ తులసి, గుంజి రత్నమ్మ, జిల్లెల లక్ష్మీదేవి, సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.



## భక్తులతో పోటెత్తిన శ్రీశైలం

కర్నూలు (చైతన్యరథం): శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. శుక్రవారం శ్రీశైలంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి, అమ్మవార్లను దర్శించుకోవడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఉచిత క్యూ లైన్లో సాధారణ భక్తులతో కలిసి దర్శనం చేసుకున్నారు. ఈ దర్శనానికి 20 నిమిషాల సమయం పట్టింది.అనంతరం భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లు, ఉచిత దర్శన క్యూ లైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, తాగునీరు, శానిటేషన్, వైద్య సదుపాయాలను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని భక్తులను అడిగి తెలుసుకున్నారు కలెక్టర్ రాజకుమారి. ఇదిలా ఉంటే.. ప్రత్యేక దర్శనాల కంటే సాధారణ భక్తులకు ప్రాధాన్యత ఇస్తూ ఉచిత క్యూ లైన్ ద్వారా తక్షణ దర్శనం కల్పించారు దేవస్థాన అధికారులు. భక్తులు నియమ నిబంధనలు పాటిస్తూ స్వామీ అమ్మవార్ల దర్శనం చేసుకోవాలని రాజకుమారి సూచించారు.



### రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదలతో

## పేద విద్యార్థులను ఆదుకున్న మంత్రి లోకేష్

### కృతజ్ఞతగా ఎమ్మెల్యే బీవీ ఆధ్వర్యంలో ర్యాలీ, పాలాభిషేకం

ఎమ్మిగనూరు, (చైతన్యరథం): ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నీ ఫంక్షన్ హాల్ నుండి పద్మశ్రీ మాచాని సోమప్ప సర్కిల్ వరకు విద్యార్థులతో కలిసి భారీ కృతజ్ఞత ర్యాలీ జరిగింది. రూ.1200 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేసి పేద విద్యార్థులకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వానికి, ముఖ్యంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు విద్యార్థులు, నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆనందం వ్యక్తం చేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, మండల మరియు పట్టణ కమిటీ అధ్యక్షులు, గ్రామ వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్యకు పరిష్కారం కావాలి

### అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): నియోజకవర్గంలో తాగునీటి సమస్యపై ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో తన వాణి వినిపించారు. ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో జీరో అవర్ లో ఎమ్మెల్యే సునీత అనంతపురం రూరల్, ఆత్మకూరు మండలాల్లో నెలకొన్న తాగునీటి సమస్య గురించి ప్రస్తావించారు. 2మండలాల్లో సుమారు 50గ్రామాల్లో త్రాగునీటి సమస్య ఉందన్నారు. అనంతపురం రూరల్ మండలం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో జనాభాకు ఇప్పుడు వస్తున్న నీరు సరిపోవడం లేదన్నారు. అందుకే ప్రభుత్వం 90కోట్ల జల జీవన్ మిషన్ నిధులతో పీఏబిఆర్ నుంచి తాగునీటి పైప్ లైన్, ట్యాంకుల నిర్మాణాలు చేపట్టారన్నారు. మెయిన్ పైప్ లైన్ అనంతపురం వరకు పూర్తి అయిందని.. ఇంకా కొంతవరకు పనులు చేయాల్సి ఉందన్నారు. పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయకపోవడం వల్ల పనులు ఆగిపోయాయన్నారు. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు ఉంటే.. వేసవిలో తాగునీటి సమస్య ఎక్కువయ్యే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే 70శాతం వరకు పనులు పూర్తయ్యాయని.. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి వరకు పెండింగ్ లో ఉన్న బిల్స్ మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ పనులు కూడా పూర్తి చేసి పై రెండు మండలాలతో పాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో త్రాగునీటి సమస్య ఏర్పడే గ్రామాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. హంద్రీనీవా నీరు రాని ప్రాంతంలో వెయ్యి అడుగులు బోరు వేసినా నీరు పడటం లేదన్నారు. ఈ పరిస్థితి గమనించి.. నీటి సమస్యపై సత్వరమే స్పందించాలని ఎమ్మెల్యే సునీత కోరారు.



### పట్టాదారు పాసుపుస్తకాలపై రాజముద్రను చూసి

## వణుకుతున్న వైసీపీ మూకలు

### జగన్ ముఠాపై విరుచుకుపడిన కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి

కడప (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై కడప టీడీపీ ఎమ్మెల్యే మాధవీరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు పంపిణీ చేస్తున్న పట్టాదారు పాసుపుస్తకాలపై ఉన్న రాజముద్రను చూసి వైసీపీ నాయకులు భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. భూమి రీసర్వే పేరుతో జగన్ రెడ్డి చేసిన దోపిడీలు, దుర్మార్గాలు, అక్రమాలు ప్రజలు మర్చిపోలేదని అన్నారు. బుధవారం కడపలో మాధవీరెడ్డి పర్యటించి, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు.

#### వేల ఎకరాలు దోచుకున్నారు..

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో ప్రజల భూములను జగన్ రెడ్డి వేల ఎకరాలు దోచుకున్నారని మాధవీరెడ్డి ఆరోపణలు చేశారు. భూ సర్వే రాళ్లపై జగన్ రెడ్డి బొమ్మ వేయడానికి రూ.650 కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. పట్టాదారు పాసుపుస్తకాల్లో జగన్ బొమ్మ వేసుకోవడానికి రూ.20 కోట్లు దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రద్దు చేసి ప్రజలకు మేలు చేశామని చెప్పుకొచ్చారు.

#### జగన్ అరాచకాలకు భయపడ్డారు..

జగన్ అరాచకాలకు భరించలేకనే ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ఎమ్మెల్యే మాధవీరెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత రెవెన్యూ సదస్సులు నిర్వహించి.. 5 లక్షల ఫిర్యాదులు స్వీకరించిందని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు ప్రారంభించిందన్నారు. కేవలం సంవత్సరం వ్యవధిలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కరించి ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేసిందని ఎమ్మెల్యే వెల్లడించారు.

## రేపటి నుంచి శ్రీ కాట కోటేశ్వరుని బ్రహ్మోత్సవాలు

### చిల్లావారిపల్లిలో ఏర్పాట్లను పరిశీలించిన ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్

ధర్మవరం (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రసిద్ధి చెందిన చిల్లవారిపల్లి శ్రీ కాటకోటేశ్వరస్వామి బ్రహోత్మవాలు సామరస్య పూర్వక వాతావరణంలో జరుగుతాయని ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి సమీపంలోని క్షేత్రాన్ని ఆయన సందర్శించారు. ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా కాటకోటేశ్వరస్వామి క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇక్కడ పూజల విషయంలో గత కొన్నేళ్లుగా వివాదం నెలకొంది. ఈ సారి అలాంటి వివాదాలు లేకుండా ముందస్తుగా అన్ని వర్గాల వారితో పరిటాల శ్రీరామ్ చొరవ తీసుకుని చర్చించారు. పోలీసుల సమక్షంలో ఒక సామరస్య పూర్వక వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించేందుకు అందరూ సమ్మతించారు. ఈ నేపథ్యంలో ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను శ్రీరామ్ పరిశీలించారు. నిర్వాహకులతో మాట్లాడి ఎక్కడా భక్తులకు అసౌకర్యం లేకుండా చూడాలని సూచించారు. ఉత్సవాలు సాంప్రదాయం ప్రకారం జరుగుతాయని.. భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకోవాలని శ్రీరామ్ కోరారు. ఈనెల 16న జరిగే గుర్రములతో స్వామి వారి భక్తులు అగ్నిగుండ ప్రవేశం విశేషంగా ఉంటుందన్నారు.





# రోడ్డు ప్రమాద బాధితులను ఆదుకునే 'పీఎం రాహత్'

## ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ



ప్రధానమంత్రి నూతన కార్యాలయ భవనం సేవా తీర్థ్‌ను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ప్రారంభించారు. నూతన కార్యాలయంలో తొలి రోజున ఆయన ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు 'పీఎం-రాహత్' పేరిట ఈ పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు బాధితులకు తొలి గంటలో వైద్య సాయం అందడం అత్యవసరం. ఈ సమయాన్ని గోల్డెన్ అవర్‌గా పిలుస్తారు. ఈ సమయంలో వైద్యం అందితే ప్రాణాపాయం చాలా వరకూ తగ్గిపోతుంది. ఇంతటి కీలక సమయంలో నిధుల కొరత కారణంగా వైద్య సేవల్లో జాప్యం జరగకూడదన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఇక గ్రామీణ మహిళల స్వావలంబన కోసం గతంలో ప్రారంభించిన 'లఖ్‌పతి దీదీ' పథకాన్ని కేంద్రం మరింత ముందుకు తీసుకెళ్లేందుకు నిశ్చయించింది. గ్రామీణ మహిళలు ఏటా సగటున రూ.లక్ష ఆదాయం సంపాదించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ దిశగా మహిళలకు పలు రంగాల్లో కేంద్రం శిక్షణ ఇస్తోంది. ఈ పథకం కింద ఇప్పటికే సుమారు మూడు కోట్ల మంది మహిళలు తమ కుటుంబ సగటు ఆదాయాన్ని రూ.లక్షకు పెంచుకోగలిగారు. నిర్దేశిత సమయానికంటే ముందే ప్రభుత్వం ఈ లక్ష్యాన్ని చేరుకుంది. ఈ నేపథ్యంలో లఖ్‌పతి దీదీల సంఖ్యను 2029 మార్చి నాటికి తొమ్మిది కోట్లకు చేర్చేలా కొత్త లక్ష్యాన్ని ప్రధాని నిర్దేశించారు. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

# అందుకే అలా చేశాను!

## ఎన్నికల వేళ మహిళలకు సంక్షేమ పందేరంపై సీఎం స్టాలిన్ సూటి సమాధానం



తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ రాష్ట్రంలోని మహిళలకు శుభవార్త చెప్పారు. కలైంగర్ పథకం కింద రాష్ట్రంలోని 1.31 కోట్ల మంది మహిళలకు ఒక్కొక్కరికీ రూ.5,000 చొప్పున వారి ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు. ప్రభుత్వం నెలవారీ సాయంగా మహిళలకు రూ.1,000 అందిస్తుండగా, ఈసారి ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల మొత్తం కలిపి రూ.3,000, సమ్మర్ స్పెషల్‌గా మరో రూ.2,000 కలిపి ఈ మొత్తాన్ని మహిళా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్టు చెప్పారు. ఏప్రిల్, మే అసెంబ్లీ ఎన్నికల్లో తమ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి వస్తే మహిళా లబ్ధిదారులకు ఇస్తున్న నెలవారీ సాయం రూ.2,000కు పెంచుతామని ఒక వీడియో సందేశంలో స్టాలిన్ ప్రకటించారు. ప్రభుత్వం నెలవారీ అందిస్తున్న రూ.1000 సాయాన్ని అసెంబ్లీ ఎన్నికలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి సాకుతో నిలిపివేసేందుకు బీజేపీ, అన్నాడీఎంకే కుట్ర పన్నుతున్నాయని స్టాలిన్ ఆరోపించారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల సాయాన్ని ఒకేసారి కలిపి మహిళల ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సమ్మర్ స్పెషల్ ఖర్చుల కింద రూ.2,000 అదనంగా ఖాతాలో జమచేసినట్టు చెప్పారు. 'మూడు నెలలపాటు సాయం అందకుంటే మీరు ఎదుర్కొనే సమస్యలు నేను ఊహించగలను. మందులు, పరీక్షల సమయంలో పిల్లలకు ఖర్చులు ఎక్కడి నుంచి తెస్తారు?. ఆ కారణంగానే మీ అకౌంట్లలో రూ.5,000 జమ చేయాలని ఆదేశించాను. ఎన్నికల సాకుతో కలైంగర్ పథకం ఆపేందుకు వాళ్లు (బీజేపీ) చేస్తున్న ప్రయత్నాన్ని ద్రవిడియన్ మోడల్ గవర్నమెంట్ తిప్పికొట్టింది' అని స్టాలిన్ పేర్కొన్నారు. కాగా, తమిళనాడు రుణభారం ఇప్పటికే రూ.9 లక్షల కోట్లు దాటిందని, సమ్మర్‌కు రూ.2,000 చొప్పున సాయం, నెలవారీ సాయం పెంచుతామని ప్రకటించడం వల్ల ఖజానాపై మరింత భారం పడే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

# కన్న కూతురే కసాయిగా మారింది!



కర్ణాటక రాష్ట్రంలో దారుణం చోటుచేసుకుంది. జ్యోతిష్యుడు చెప్పాడని ఓ కూతురు ఘాతుకానికి ఒడిగట్టింది. కన్న తల్లిని అతి కిరాతకంగా హత్య చేసింది. జ్యోతిష్యుడు చెప్పాడని ఓ కూతురు దారుణానికి పాల్పడింది. కన్న తల్లిని అతి కిరాతకంగా హత్య చేసింది. ఈ సంఘటన కర్ణాటకలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన పూర్తి వివరాలిలా ఉన్నాయి. తుముకూరు జిల్లాకు చెందిన 55 ఏళ్ల పుష్పవతి అకస్మాత్తుగా చనిపోయింది. ఆమె కూతురు సుచిత్ర ఏమాత్రం ఆలస్యం చేయకుండా అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసింది. పుష్పవతి మరణంపై గ్రామస్థులకు అనుమానం వచ్చింది. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అంత్యక్రియలు పూర్తికాకముందే గ్రామానికి చేరుకున్నారు.

## రక్షణ రంగ పటిష్టత దిశగా

# భారత్ మరో ముందడుగు

భారత రక్షణ రంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 (గ్రా-400) క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ.10,000 కోట్ల ఒప్పందానికి (ూశీచీ) గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణులు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణులు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్థవంతంగా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్తాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్థవంతంగా ఇట్టే తిప్పికొట్టేస్తాయి.




# అవినీతికీ, అధికార దుర్వినియోగానికి చిరునామా డీఎంకే జమానా

## నిప్పులు చెరిగిన తమిళగ వెట్రి కళగం నేత, నటుడు విజయ్

తమిళనాడులోని అధికార ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే)పై తమిళగ వెట్రి కళగం నేత, నటుడు విజయ్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. అధికార దుర్వినియోగం, అవినీతికి డీఎంకే పాల్పడుతోందని అన్నారు. 'వాళ్లు ఇస్తున్న డబ్బులు తీసుకోండి... కానీ విజిల్‌కు అండగా నిలవండి' అని ఓటర్లకు పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు కలైంగర్ పథకం కింద లబ్ధిదారులైన 1.31 కోట్ల మంది మహిళలకు ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాలకు కలిపి రూ.3,000, సమ్మర్ స్పెషల్‌గా రూ.2,000 వారి ఖాతాల్లో స్టాలిన్ ప్రభుత్వం జమచేసింది. దీనిపై సేలంలో శుక్రవారంనాడు జరిగిన టీవీకే ప్రచార ర్యాలీలో విజయ్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. డీఎంకే ఒక దుష్టశక్తి అని, టీవీకే మంచిచేసే పార్టీ అని అన్నారు. 'మంచికి ఓటు వేస్తారా? దుష్టశక్తికి ఓటు వస్తారా' అని ప్రశ్నించారు. 'డబ్బులు తీసుకోండి. కానీ విజిల్ (టీవీకే గుర్తు) ఊదండి' అని కోరారు.

### సమ్మర్ ఈ ఏడాది మాత్రమే వస్తుందా?

ప్రత్యేక సమ్మర్ అలవెన్స్‌గా డీఎంకే ప్రభుత్వం రూ.2,000 ప్రకటించడాన్ని విజయ్ ప్రశ్నించారు. 'సమ్మర్ అనేది ఈ ఏడాది మాత్రమే ప్రత్యేకంగా వస్తుందా?. అసలు కారణం అది కాదు. ప్రతి ఇంట్లో, వీధిలో విజిల్ సౌండ్ వినిపిస్తోంది. టీవీకేకు, విజిల్‌కు పెరుగుతున్న మద్దతు, ముఖ్యంగా మహిళల్లో కనబడుతున్న ఆదరణ చూసి స్టాలిన్ బెదిరిపోతున్నారు' అని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పాలించే అనుభవం లేదంటూ డీఎంకే చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. అవినీతి చేయడంలో డీఎంకేకు ఉన్న అనుభవం తమకు లేదన్నారు. ప్రజలను ఫూల్స్ చేస్తున్న వారు, అధికారంలో ఉన్నవారినే తాను వ్యతిరేకిస్తున్నానని అన్నారు. తాను సుపరిపాలన అందిస్తానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని, బూటకపు హామీలు ఇవ్వనని చెప్పారు.

. టీవీకే ఈవెంట్లకు వచ్చే వాళ్ల సంఖ్యను 4,998 మందికే పరిమితం చేయడం, ఐడెంటిటీ కార్డులను వెరిఫై చేయడం వంటి ఆంక్షలు విధిస్తుండటాన్ని విజయ్ తప్పుపట్టారు. ఎప్పటికప్పుడు ఎస్ఓపీలను మారుస్తున్నారని, అయితే స్టాలిన్ ఆపరేటింగ్ ప్రొసీజర్ తనకు బాగా తెలుసునని అన్నారు. కరూర్ బాధితులకు న్యాయం జరిగేంత వరకూ తాను పోరాటం సాగిస్తానని హామీ ఇచ్చారు.



# బంగ్లా పీఠంపై డార్క్ ప్రిన్స్

**మూడొంతుల మెజారిటీతో గద్దెనెక్కనున్న రహ్మాన్**

**ప్రజా విశ్వాసానికి చిహ్నమంటూ మోదీ శుభాకాంక్షలు**

**బంగ్లాదేశ్‌కు భారత్ స్నేహ వీచిక...**





బంగ్లాదేశ్‌లో దాదాపు రెండున్నర దశాబ్దాల తర్వాత బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ అధికారం చేజిక్కించుకుంది. తాజాగా జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మూడొంతుల మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోంది. 60ఏళ్ల తారిఖ్ రహ్మాన్ తదుపరి ప్రధానిగా దేశపగ్గాలు అందుకోనున్నారు. ఒకప్పుడు విమర్శకుల చేత 'డార్క్ ప్రిన్స్'గా మాటలు పడిన రహ్మాన్‌కు ఈ విజయం ఓ కొత్త ఆరంభమే. మరి ఆయన గెలుపు భారత్‌కు లాభమేనా? రహ్మాన్ రణన్నినాదం చేస్తారా? అన్నది ఆసక్తికరం.

**17 ఏళ్ల ప్రవాసం వీడి..**

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రహ్మాన్, మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడే తారిఖ్ రహ్మాన్. 2002-2006 మధ్య ఖాలిదా జియా అధికారంలో ఉన్న సమయంలో రహ్మాన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలోనే ఆయనపై పలు అవినీతి కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వానికి సమాంతరంగా పాలన సాగిస్తున్నారనే ఆరోపణలూ వచ్చాయి. దీంతో అమెరికా సహా బంగ్లా విపక్షాలు ఆయనను 'డార్క్ ప్రిన్స్'గా అభివర్ణించాయి. హసీనా అధికారంలోకి వచ్చిన తర్వాత రహ్మాన్ ఓ కేసులో అరెస్టై బెయిల్‌పై విడుదలయ్యారు. తర్వాత అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం 2008లో లండన్ వెళ్లిపోయారు. అప్పటినుంచి అక్కడే నివసిస్తూ అక్కడినుంచే బీఎన్‌పీ కార్యకలాపాలను పర్యవేక్షించారు. గతేడాది డిసెంబరులో తల్లి ఖాలిదా జియా అనారోగ్యానికి గురవడంతో.. 17ఏళ్ల తర్వాత మళ్లీ సొంతగడ్డపై అడుగుపెట్టారు. తల్లి మరణానంతరం పార్టీ పగ్గాలు అందుకున్నారు. నిరసనలు, హింసాత్మక ఘటనలతో అస్థిరంగా మారిన దేశంలో మళ్లీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తీసుకొచ్చే దిశగా విస్తృత ప్రచారం చేపట్టారు. 'బంగ్లా ఫస్ట్' నినాదంతో యువతను ఆకర్షించారు. అవి ఫలించి తాజా ఎన్నికల్లో ఘన విజయాన్ని దక్కించుకున్నారు.

**భారత్ స్నేహ వీచిక..**

ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. షేక్ హసీనా గద్దె దిగడం, మైనార్టీలైన హిందువులపై బంగ్లాదేశ్‌లో దాడులు ఇరుదేశాల బంధాన్ని ఊగిసలాటలో పడేశాయి. రెండు దేశాల మధ్య గత 18 నెలలుగా ద్వైపాక్షిక సమావేశాలు జరగలేదు. ఈ పరిణామాలవేళ ఎన్నికల్లో రహ్మాన్ విజయం కీలకంగా మారింది. ఈ క్రమంలోనే ప్రధాని మోదీ పోస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది. చైనా, పాకిస్థాన్ కంటే ముందుగానే బంగ్లాదేశ్‌లో నూతన నాయకత్వాన్ని స్వాగతిస్తూ భారత ప్రధాని పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్య, ప్రగతిశీల బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మోదీ పోస్టుకు బీఎన్‌పీ ధన్యవాదాలు తెలిపింది.

**ప్రజా విశ్వాసానికి చిహ్నం: మోదీ పోస్ట్**

బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్‌పీ) విజయం సాధించడంపై భారత ప్రధాని నరేంద్రమోదీ శుభాకాంక్షలు తెలిపారు. బంగ్లాలో ప్రజాస్వామ్యయుత ప్రభుత్వానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. "బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీని ఘన విజయం దిశగా నడిపించిన తారిఖ్ రహ్మాన్‌కు అభినందనలు. మీ నాయకత్వంపై బంగ్లా ప్రజల విశ్వాసానికి ఈ గెలుపు నిదర్శనం. ప్రజాస్వామ్య, ప్రగతిశీల సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుంది. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతం, ఉమ్మడి లక్ష్యాలపై ముందుకువెళ్లేందుకు మీతో (తారిఖ్ నేతృత్వంలోని ప్రభుత్వం) కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నా" అని ప్రధాని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు.

**కరేబియన్ నుంచి ఇరాన్ దిశగా...**

# కదిలిన యుద్ధనౌకలు



అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న నేపథ్యంలో ఆ దేశంపై చర్యలకు అమెరికా సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే భారీస్థాయిలో అమెరికా సైన్యం ఇరాన్‌ను చుట్టుముట్టింది. తాజాగా అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ కరేబియన్ సముద్రం నుంచి ఇరాన్‌వైపు కదిలినట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. మే ప్రారంభం వరకూ ఈ నౌక అక్కడే ఉండనున్నట్టు న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. ఇరాన్ పాలకులపై ఒత్తిడి పెంచేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే అగ్రరాజ్యానికి చెందిన యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ అబ్రహం లింకన్‌ను పశ్చిమాసియాకు తరలించారు. తాజాగా జెరాల్డ్ ఆర్ ఫోర్డ్‌తోపాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ బ్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీలను ఇరాన్‌వైపు తరలిస్తుండడంతో అమెరికా ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి.

ఇటీవల అమెరికా వెనెజువెలాపై దాడి చేసి, మదురోను బంధించిన సమయంలోనూ యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్ ఫోర్డ్ విమాన వాహక నౌక నుంచే యుద్ధ విమానాలు దాడిలో పాల్గొన్నట్టు పలు నివేదికలు వెల్లడించాయి. ఒమన్ వేదికగా ఇరాన్, అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ ఈ చర్చలు విఫలమైతే దాడులకు దిగుతామని అగ్రరాజ్యం సంకేతాలిచ్చింది. ఈ నేపథ్యంలో యూఎస్ విమాన వాహక నౌక ఇరాన్ దిశగా కదులుతుండడం పశ్చిమాసియాలో ఆందోళనలు లేవనెత్తుతోంది.


# హసీనా అప్పగింతను కోరతాం



భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని కోరతామని బీఎన్పీ వెల్లడించింది. "ఇది రెండు దేశాల విదేశాంగ శాఖలు నిర్ణయించాల్సిన అంశం. విచారణ ఎదుర్కొనేందుకు ఆమెను స్వదేశానికి పంపించాలని భారత ప్రభుత్వాన్ని కోరతాం" అని ఆ పార్టీ ప్రతినిధి సలాహుద్దీన్ అహ్మద్ అన్నారు. విద్యార్థుల ఆందోళనలతో ప్రధాని పదవి వీడిన షేక్ హసీనా.. 2024 ఆగస్టు నుంచి భారత్‌లోనే ఉంటున్నారు. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే కేసుల్లో స్వదేశంలోని 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ ఆమెకు మరణ శిక్ష విధించింది. వేరే ఇతర కేసుల్లోనూ ఆమెకు శిక్షలు పడ్డాయి. గతంలోనూ ఆమె అప్పగింతకు సంబంధించి అభ్యర్థనలు వచ్చాయి. హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ చేసిన అభ్యర్థనను పరిశీలిస్తున్నామని భారత్ ఇప్పటికే చెప్పిన సంగతి తెలిసిందే. గురువారం జరిగిన బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్‌పీ విజయం సాధించింది. మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడు తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఈ నేపథ్యంలోనే హసీనా గురించి ఆ పార్టీ స్పందించింది.

# అమెరికా మ్యాప్‌పై పాక్ గగ్గోలు


**కాళ్లావేళాపడి వెనక్కి తీయించిన దాయాది**



భారత్‌తో ట్రేడ్ డీల్ అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగించేలా చేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కాశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదన్నారు.

# చైనాలో అనూహ్య ఘటన

**అకస్మాత్తుగా భూమిలోకి కుంగిన రోడ్డు**



చైనాలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. షాంఘైలో అందరూ చూస్తుండగానే రోడ్డులోని కొంతభాగం భూమిలోకి కుంగిపోయింది. దీంతో ఆ ప్రాంతంలో పెద్ద సింక్ హోల్ ఏర్పడింది. దీనికి సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఫిబ్రవరి 12న కొత్త మెట్రో రైలు కోసం టన్నెల్ నిర్మాణపనులు చేస్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. ఒక్కసారిగా నేల కుంగిపోతుండటంతో అక్కడ ఉన్న ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. ప్రాణభయంతో పరుగులు తీశారు. ఘటనలో ఎవరూ ప్రాణాలు కోల్పోలేదని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు ధ్రువీకరించారు. సంఘటన జరిగిన వెంటనే సంబంధిత సిబ్బంది ఆ ప్రాంతానికి చేరుకొని.. శిథిలాలను అక్కడినుంచి తొలగించినట్టు అధికారులు పేర్కొన్నారు. ఆ రోడ్డును పూడ్చే పనులు చేపట్టినట్టు వెల్లడించారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా సమీపంలోని కార్యాలయాలు, అపార్ట్మెంట్లను తాత్కాలికంగా ఖాళీ చేయించినట్టు తెలిపారు. ఈ వీడియో కాస్తా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుండగా.. అధికారుల నిర్లక్ష్యాన్ని విమర్శిస్తూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక, ఈ ప్రాంతంలో ఇలాంటి సంఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదు. 2024లో ముడుగువీటి పైపులైను పగిలిపోవడంతో మిన్హాంగ్ జిల్లాలోని ఓ రోడ్డులో కొంతభాగం కుంగిపోయింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

చైతన్య రథం

# సినిమా

శనివారం 14 ఫిబ్రవరి 2026 IX





## జైలర్-2 రిలీజ్‌పై సందిగ్ధం

తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ హీరోగా వచ్చిన పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జైలర్ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ రూపొందించిన చిత్రం దాదాపు రూ.600 కోట్లకుపైగా వసూళ్లు సాధించి తలైవా కెరీర్‌లోనే బెస్ట్ హిట్స్‌లో ఒకటిగా నిలిచింది. దీంతో ఇప్పుడు సీక్వెల్ 'జైలర్-2' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదట ఈ సినిమాను జూన్ 12న విడుదల చేస్తామని ప్రకటించినప్పటికీ, తాజా సమాచారం ప్రకారం రిలీజ్ వాయిదా పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. షూటింగ్ చివరి దశలో ఉండగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు, ప్రమోషన్స్‌వంటి కారణాలతో విడుదల తేదీ మారవచ్చని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారన్న టాక్ వినిపిస్తున్నప్పటికీ, అధికారిక ప్రకటన మాత్రం వెలువడలేదు. ఆరోజు సినిమా విడుదలైతే.. బాక్సాఫీస్ వద్ద గట్టి పోటీ నెలకొనే అవకాశాలు లేకపోలేదు. అదే రోజున నాని నటిస్తున్న గ్యాంగ్‌స్టర్ డ్రామా ది ప్యారడైజ్ విడుదలకు సిద్ధమవుతోంది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న చిత్రం పాన్ ఇండియా స్థాయిలో పలు భాషల్లో రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారు. ఒకవేళ రెండు సినిమాలు ఒకే రోజున విడుదలైతే బాక్సాఫీస్ వద్ద హీట్ ఖాయం.




## ఓటీటీకి శ్రీ చిదంబరంగారు..

చిన్న సినిమాగా వచ్చి ప్రశంసలందుకున్న 'శ్రీ చిదంబరం గారు' చిత్రం విడుదలైన వారంలోపే ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను ప్రకటించింది. ఫిబ్రవరి 6న చిత్రం ప్రేక్షకుల ముందుకురాగా.. అతి తక్కువ కాలంలోనే డిజిటల్ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. వినయ్ రత్నం దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్-గుడ్ డ్రామా ఓటీటీ హక్కులను ప్రముఖ సంస్థ ఈటీవీ విన్ కైవసం చేసుకుంది. దీంతో ఈ సినిమాను ఫిబ్రవరి 19నుంచి స్ట్రీమింగ్ చేయబోతున్నట్టు ఈటీవీ విన్ ప్రకటించింది. యువ నటులు వంశీ తుమ్మల, సంధ్య వశిష్ఠ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ చిత్రాన్ని చింతా వినీషారెడ్డి, చింతా గోపాలకృష్ణ రెడ్డి నిర్మించారు. రాజమండ్రిలోని ఒక పల్లెటూరి బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కించిన చిత్రంలో హీరో సోలమన్ (వంశీ తుమ్మల)కు మెల్లకన్ను ప్రాబ్లెం. దీంతో ఊరోళ్లంతా 'చిదంబరం' అని ఎగతాళి చేస్తుంటారు. పైగా చిన్న అపార్థం హీరోయిన్‌తో దూరాన్ని ఎలా పెంచుతుంది. చివరకు తన ఆత్మన్యూనతా భావాన్ని వదిలి సోలమన్ ప్రపంచాన్ని ధైర్యంగా ఎలా ఎదుర్కొన్నాడు? అనేదే సినిమా కథ.

## బ్రేకప్‌పై సాయితేజ్ ఫన్




మెగా హీరో సాయి ధరమ్ తేజ్ తాజాగా చేసిన బ్రేకప్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. యంగ్ హీరో సుహాస్ నటిస్తున్న 'హే భగవాన్' ట్రైలర్ లాంచ్‌లో పాల్గొన్న తేజు, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ఒక సరదా వ్యాఖ్యతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈవెంట్‌లో దర్శకుడు రామ్ అబ్బరాజు కూడా హాజరుకావడంతో స్టేజ్‌పై జరిగిన సంభాషణ మరింత వినోదంగా మారింది. తేజు మాట్లాడుతూ తన లవ్ స్టోరీ బ్రేకప్ కావడానికి కారణం రామ్ అబ్బరాజేనని నవ్వుతూ చెప్పడంతో ఆడిటోరియంలో నవ్వులు పూశాయి. రామ్ అబ్బరాజు కూడా అదే సరదా టోన్‌లో స్పందిస్తూ "ఆవిడ ఒక హీరోయిన్... ఆమె భాష కూడా మాకు రాదు" అంటూ హింట్ ఇవ్వడంతో అక్కడ ఉన్నవాళ్లు కాసేపు షాకై వెంటనే నవ్వుల్లో మునిగిపోయారు. వీరిద్దరి మధ్య ఉన్న స్నేహం, చనువు ఈ సంభాషణలో స్పష్టంగా కనిపించింది. రామ్ అబ్బరాజు అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్నప్పటినుంచే సాయి ధరమ్ తేజ్‌తో పరిచయం ఉండటంతో, ఈ జోకులు పూర్తిగా ఫ్రెండ్లీ వాతావరణంలోనే జరిగినట్టు తెలుస్తోంది. అయినప్పటికీ తేజు చెప్పిన ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో పెద్దఎత్తున వైరల్ అవుతున్నాయి. "అసలు ఆ హీరోయిన్ ఎవరు?" అనే ప్రశ్న ఇప్పుడు నెటిజన్లలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం నలభై ఏళ్లకు చేరుకున్న సాయి ధరమ్‌తేజ్ ఇంకా వివాహం చేసుకోకపోవడం కూడా చర్చకు మరింత ఊతమిచ్చింది. గతంలో ఆయనపై వచ్చిన కొన్ని రూమర్లు మళ్లీ నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ వ్యాఖ్యలు పూర్తిగా సరదా కోణంలో చెప్పినవేనని ఆయన అభిమానులు అంటున్నారు.

## ప్రెసిడెంట్ పాత్రే ప్రత్యేకం

టాలీవుడ్ సినిమా దగ్గర కొన్ని ట్రెండ్ సెట్టింగ్ సినిమాల జాబితాలో ఖచ్చితంగా ఉండే అతి కొద్ది సినిమాల్లో మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్ హీరోగా సమంత హీరోయిన్‌గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన విలేజ్ రివెంజ్ డ్రామా రంగస్థలం తప్పకుండా వుంటుంది. అయితే ఈ సినిమాలో ప్రతీ ఒక్క నటుడు పోషించిన పాత్రలు తమ కెరీర్‌నే ఓ రేంజ్‌లో మలుపు తిప్పాయి. అలా గుర్తుండిపోయే పాత్రల్లో వెర్సటైల్ నటుడు జగపతిబాబు పోషించిన ప్రెసిడెంట్ గారు పాత్ర కూడా ఒకటి. దీనిపై జగపతి బాబు లేటెస్ట్ కామెంట్స్ వైరల్‌గా మారాయి. తన కెరీర్లో చాలా తక్కువ పాత్రలు మాత్రమే తను గుర్తు పెట్టుకునే విధంగా ఉంటాయన్నట్టు తెలిపారు. గత 70, 80 సినిమాల్లో చూసుకుంటే ఐదారు సినిమాల్లో పాత్రలు మాత్రమే గుర్తుంటాయని.. ఆ తక్కువలో కూడా రంగస్థలంలో చేసిన పాత్ర కూడా ఒకటని తను తెలిపారు. అదే ఏడాదిలో వచ్చిన అరవింద సమేతలో రోల్ కంటే దీనినే పిక్ చేసుకుంటానని రీసెంట్ ఇంటర్వ్యూలో జగ్గూభాయ్ తెలిపారు. సో రంగస్థలం క్రియేట్ చేసిన ఇంపాక్ట్ ఆ లెవెల్ అని చెప్పవచ్చు.





## నేను ముందే చెప్పానుగా..

'ఫంకీ' సినిమాపై వచ్చిన కామెంట్లపై నిర్మాత నాగవంశీ స్పందించారు. "నేను 'సాగర సంగమం'లాంటి సినిమా రూపొందించానని చెప్పలేదుగా" అన్నారు. ఫిబ్రవరి 13న సినిమా విడుదల సందర్భంగా ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. "ఈ సినిమా ఎలాంటిదో నేను ముందునుంచీ చెబుతున్నాను. అయినా 'కథలో ఫ్లో లేదు', 'సీన్లకోసం కథ రాసినట్టుంది' అంటూ కొందరు కామెంట్లు పెట్టారు. ఆ విషయం నేనే చెప్పాను కదా. సైంటిస్టులుగా మీరేదే కనుక్కున్నట్టు చెబుతారేంటి?" అని ప్రశ్నించారు. మీరు అనుకున్న ఫలితమే వచ్చిందా? అని నాగవంశీని ఓ విలేకరి అడగ్గా.. "మిశ్రమ స్పందన వస్తుందని అనుకున్నా. సినిమాకి కావాల్సిన గ్రామర్ లేదనే విషయం తెలిసే తీశాం. టెక్నికల్‌గా చాలామంది సినిమాని లోతుగా చూశారు. సన్నివేశాలు అతికించినట్టు ఉన్నాయని అంటున్నారు. కానీ, అనుదీప్ మార్క్ కామెడీ ఎంత వరకూ పండిందనేది కీలకం. మీరు కొన్న టికెట్టుకు న్యాయం జరుగుతుందని అనుకుంటున్నాం. తక్కువ బడ్జెట్‌లో అనుదీప్ ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు. ఈ విషయంలో నేను హ్యాపీ" అని పేర్కొన్నారు. అనుదీప్ కేవీ తెరకెక్కించిన ఈ కామెడీ ఎంటర్టైనర్‌లో విశ్వక్సేన్ హీరో.

## డాన్-3లో నేను కాదు

బాలీవుడ్ యాక్షన్ ఫ్రాంచైజీ 'డాన్-3' చుట్టూ గత కొద్దిరోజులుగా సాగుతున్న ఉత్కంఠకు స్టార్ హీరో హృతిక్ రోషన్ తెరదించారు. క్రేజీ ప్రాజెక్ట్ నుంచి రణ్‌వీర్‌సింగ్ తప్పుకున్న అనంతరం ఆయన స్థానంలో హృతిక్ నటించబోతున్నారంటూ సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం సాగిన విషయం తెలిసిందే. ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని హృతిక్ స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం చిత్ర బృందం తనను ఎప్పుడూ సంప్రదించలేదని, కేవలం పుకార్ల ఆధారంగానే ఇలాంటి వార్తలు పుట్టుకొస్తున్నాయని పేర్కొన్నారు. అధికారిక ప్రకటన వెలువడే వరకు ఇటువంటి నిర్ధారణ లేని వార్తలను ప్రసారం చేయవద్దని ఆయన మీడియాకు విజ్ఞప్తి చేస్తూ, అనవసరపు చర్చలకు ముగింపు పలికారు. అసలు ఈ వివాదం రణ్‌వీర్‌సింగ్ ఈ ప్రాజెక్ట్ నుంచి వైదొలిగారనే వార్తలతో మొదలైంది. రణ్‌వీర్ తప్పుకోవడం వల్ల తమకు సుమారు రూ. 40కోట్ల వరకు నష్టం వాటిల్లిందని నిర్మాతలు ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రొడ్యూసర్స్ గిల్డ్‌ను ఆశ్రయించినట్టు సమాచారం. అయితే, సరైన స్క్రిప్ట్ సిద్ధంగా లేకపోవడంవల్లే రణ్‌వీర్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆయన సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి.

